**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణ, పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకమైన తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి తొలిసమావేశం ఈనెల 18వతేదీ తిరుమలలో జరగనుంది. తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పలు అభివృద్ధికి సంబంధించి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన టిటిడి బోర్డు ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇదేగాక తిరుమల తిరుపతిదేవస్థానం ఉద్యోగుల సంక్షేమం, ఇళ్లస్థలాల అంశం , డిసెంబర్ 31వతేదీ అర్ధరాత్రి 2025 నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభం దర్శనాలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ప్రధానంగా సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యం చేసే అంశం, శాశ్వతతాగునీటి సమస్య పరిష్కారం, స్వతహాగా నెయ్యి తయారీ వంటి అంశాలపై చర్చించ నున్నారు. గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తల మండలిలో కల్తీ నెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారి పట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది. మరీ ఛైర్మన్ బిఆర్‌నాయుడు నేతృత్వంలో జరగనున్న తొలిసమావేశంలో ఎలాంటి నిర్ణయాలకు ప్రాధాన్యత ఉంటుందనేది చూడాల్సిందే. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాయుడు తన తొలి ప్రసంగంలోనే తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే కొలువుదీరిన నూతన బోర్డులో సభ్యులకు దర్శనాలకు సంబంధించి కోటా కూడా వెల్లడైంది.

ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయించేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగు నెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

### రేపు దత్తక్షేత్రంలో శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం

**తిరుమల,నవంబరు10ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో వెలసిన అవధూత శ్రీదిగంబర దత్తాక్షేత్రస్వామి మందిరంలో 12వతేదీ రేపు ఉదయం శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం నిర్వహిస్తున్నారు. ఆలయం ప్రాంగణంలో ఉదయం 9గంటల నుండి దత్తాత్రేయ స్వామి బృందావనాన్ని భక్తుల చేతులమీదుగా 108 ఘటాలతో క్షీరాభిషేకం చేసే అవకాశం ఉందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



### 15న కొండపై కార్తీకదీపం

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారు వాకిలిలోపల కులశేఖరపడి, రాముల వారిమేడ, ద్వారపాలకులు,



బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహ స్వామి ఆలయం, వరదరాజ స్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్క రిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు.

## అసెంబ్లీ సమావేశాలకు జగన్‌తప్పనిసరిగా హాజరుకావాలి: సిపిఐ కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రభుత్వం తొలిరోజే పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో వైకాపా అధినేత జగన్ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుల తరపున ప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో అధికార పార్టీని ప్రశ్నించే వారే లేరని తెలిపారు. తెదేపా, భాజపా, జనసేన కూటమిగా అధికార పక్షంలో ఉన్నారని చెప్పారు. వైకాపా ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రజల



తరపున సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. దురదృష్టవశాత్తు రాష్ట్ర రాజకీయాల్లో వ్యక్తిగత మహిళలపై విమర్శలు ఎక్కువైపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత విమర్శలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలంటే జగన్ తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలన్నారు.

వార్త

కొంత మందిని అదృష్టం వరిస్తుంది, చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.

-ఎమర్సన్

# ట్రంప్‌రాకతో చైనాకు తప్పని చిక్కులు!

అగ్రరాజ్యం అమెరికాలో పాలన మార్పిడి జరగడంతోనే ఇప్పుడు ఆసియా అగ్రరాజ్యానికి ముచ్చెమటలు పడుతున్నాయి. అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన ఆసియాదేశంలో ఇప్పుడు కొత్త అధ్యక్షుడి పాలనలో అమెరికాతో ఉన్న సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలన్న లక్ష్యంపైనే అంతర్మథనం జరుగుతోంది. ఆసియా అగ్రరాజ్యం అయిన చైనాకు ట్రంప్ హయాంలో సంబంధాలు బెడిసికొట్టిన సంగతి తెలిసిందే. చైనా ఉత్పత్తులపై 200శాతం వరకూ సుంకాలు విధించడం ఆపై చైనా కూడా అమెరికా దిగుమతులపై తన సుంకాలను పెంచుకుంటూపోవడంతో రెండు దేశాల మధ్య ఒక విధంగా ట్రేడ్‌వార్ నడిచింది. దీనికి తోడు ఇప్పుడు తైవాన్ సమస్య కూడా ఒకటి మరింతగా చైనాకు చిక్కులు తెచ్చిపెట్టేదిగా ఉంది. స్వతంత్ర దేశంగా కొనసాగుతున్న తైవాన్ చైనా అంతర్భాగమని, సైనిక చర్యను చేపట్టి అయినా సరే తాము విలీనంచేసుకోక తప్పదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతంలోనే స్పష్టం చేసారు. అనుకున్నట్లుగానే ఇప్పటికీ చైనా గగనతలంపై యుద్ధవిమానాలు చక్కర్లు కొట్టడం, తైవాన్ జలాల్లోకి చైనా యుద్ధనౌకలు కూడా మోహరించడం జరుగుతూ వస్తోంది. ఈనేపథ్యంలో ఇప్పటివరకూ తైవాన్‌కు వెన్నుదన్నుగా ఉన్న అమెరికా వైఖరి ఇప్పుడు ఎలా ఉంటుందనేది చైనాను పీడిస్తున్న సందిగ్ధం. వాస్తవానికి ట్రంప్ హయాంలో తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అమెరికా గుర్తించలేదు. అయితే అంగబలం, అర్థబలం, ఆయుధ బలం పరంగా ఆదేశానికి అండగా నిలిచింది. అదికాస్తా బైడెన్ హయాంకు వచ్చేసరికి తైవాన్‌కు మరింతగా అండదండలు లభించాయి.కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి.అమెరికాలో పాలన పునరేకీకరణ జరిగింది. మళ్లీ రిపబ్లికన్ల పాలనా పగ్గాలు చేపట్టడంతో అమెరికా ఆర్థిక పరిపుష్టితో పాటు ఇతర దేశాలతో తమకున్న దౌత్యసంబంధాలను పునఃసమీక్షించుకోవాల్సిన అనివార్య పరిస్థితులు వచ్చాయి. ఈకోణం నుంచి చూస్తే ఇప్పుడు చైనా తనంత తానుగా కొరివితో తలగోక్కునే పరిస్థితిని ఎంతమాత్రం కోరుకోదు. ప్రధానంగా ముందునిలిచిన ట్రేడ్‌వార్‌కు సామరస్య పూర్వకమైన పరిష్కారం అన్వేషించుకోవాలి. అలాగే తైవాన్ సమస్యను కూడా శాంతియుత చర్చల మార్గంలోనే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.అందువల్లనే ఇప్పుడు ట్రంప్ గెలిచిన వెంటనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఈ రెండు సమస్యలపైనే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో చైనా ఉత్పత్తులపై 360 బిలియన్ డాలర్లమేర సుంకాలు విధించారు. అలాగే చైనా ఎగుమతిచేసే అన్ని ఉత్పత్తులపైనా 60శాతం అదనపు సుంకాలు తప్పవని కూడా ఆనాడే హెచ్చరించారు. అందుకు అనుగుణంగానే తన వ్యాపార ధృక్పథం వీడని ట్రంప్ అమెరికా ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధించే దేశాలకు గుణపాఠం తప్పదంటూ హెచ్చరికలు కూడా తన ప్రచారంలో వినిపించారు. ప్రత్యేకించి చైనా,భారత్‌లను పదేపదే ప్రస్తావించారు కూడా. అయితే తదనంతరం భారత్‌పట్ల తన వైఖరిని సరిదిద్దుకున్నారు. ఇప్పుడు చైనా ఉత్పత్తులపై విధించే అదనపు సుంకాల కారణంగా ఆదేశ ఆర్థికవృద్ధిలో 2.5 పర్సంటేజి పాయింట్లు తేడా వస్తోంది. ట్రంప్ హయాంలో విధించిన 360 బిలియన్ డాలర్ల సుంకాలతో దిగివచ్చిన జిన్‌పింగ్ ఇరుదేశాల మధ్య సంప్రదింపులు జరిగాయి. చైనా తన మేధోసంపత్తి హక్కులను మెరుగుపరుచుకునేందుకు అంగీకరించింది. అలాగే 200బిలియన్ డాలర్ల అమెరికా ఉత్పత్తులు కొనుగోలుకు కూడా ముందుకు వచ్చింది. ఇప్పుడు చైనాపై అమెరికా మూడు కీలక అంశాలపైనే ఒత్తిడితెచ్చే అవకాశంఉంది.ఉక్రెయిన్ యుద్ధం విరమించేందుకు రష్యాతో చైనా రాయబారంతోపాటు తైవాన్‌కు చైనా నుంచి స్వేచ్ఛను కల్పించడం.ఇకమూడోది ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ దూకుడుకు చైనా మధ్యవర్తిత్వంతో కళ్లెం వేయడం అనే అంశాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. వాస్తవానికిఉత్తరకొరియా, ఉక్రెయిన్‌ల పరంగా చైనాయే మధ్యవర్తిత్వానికి మంచిదని అమెరికా ముందు నుంచీ భావించింది. ఇప్పుడు చైనాతో సంబంధాలు బలపడేందుకు అమెరికా కూడా ఈ మూడు దేశాల వ్యవహారంలో చైనా జోక్యం కోసం ఒత్తిడిని పెంచే అవకాశం ఉందది. తైవాన్‌పై చైనా దండయాత్ర చేస్తే అమెరికా తన మద్దతును మరింత పెంచడంతోపాటుచైనా దిగుమతులపై 150 నుంచి 200శాతం సుంకాలు అదనంగా విధించే ప్రమాదం ఉంది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అమెరికా గుర్తించకపోయినా అన్ని విధాలుగా అండదండలందిస్తోంది. 1979నుంచి చైనాతో దౌత్యసంబంధాలు కొనసాగుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో లేవు. తైవాన్‌తో చైనా వ్యవహారశైలిపై ట్రంప్ అధ్యక్షుడుగాఉన్న కాలంలోనే తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. ఇప్పుడు అదే పరిస్థితి వస్తే సుంకాలను మాత్రం రెట్టింపుస్థాయిలో పెంచడంతోపాటు తైవాన్ జోలికి వెళ్లకుండా అడ్డుకట్ట వేసేందుకు అన్ని అస్త్రాలను ప్రయోగిస్తారు.అయితే రెండోసారి ఎన్నికైన ట్రంప్ ముందున్న దూకుడు ప్రదర్శించకపోవచ్చు. జిన్‌పింగ్ తనను ఎంతో గౌరవిస్తారని, తాను ఎంత ఘటికుడినో అన్న విషయం ఆయనకు తెలియంది కాదని ప్రచారంలో చెప్పారు. అదే నిజమైతే తైవాన్‌పట్ల అమెరికా కొంత సడలింపు ధోరణి ప్రదర్శించినా ఆశ్చర్యపోనవసరంలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ట్రంప్ అమెరికా ఫస్ట్, అమెరికన్‌ఫస్ట్ నినాదం మరింత బలపరుచుకోవాలంటే అన్ని దేశాలతో మంచి సంబంధాలు నెలకొల్పుకోడానికే ప్రాధాన్యతనిస్తారని ఆయన ఎన్నికల ప్రచారమే స్పష్టం చేసింది. ఇక చైనా కూడా అదే దిశగా ముందుకు వెళ్లకపోతే రానున్న కాలంలో రెండుదేశాల మధ్య ట్రేడ్‌వార్ పతాక స్థాయికి వెళ్లకతప్పదని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు.

# ఇ వ్యర్థాలు మానవాళికి ప్రమాదమే!

**ఇవ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు, విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భజల కాలుష్యానికి దారితీస్తుంది. ఇది మానవ ఆరోగ్యాన్ని మరింత ప్రభావితం చేస్తుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాటి ఉపయోగక రమైన జీవితం తరువాత అవి ఇవ్యర్థాలుగా మారినప్పుడు వాటిని శాస్త్రీయ పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో నిల్వ చేసి ప్రాసెస్ చేస్తే ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎటువంటి హాని జరగదు. సరైన యాజమాన్య నిర్వహణా పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఉపయోగకరమైన భాగాలు లేదా పదార్థాన్ని తిరిగి పొందడానికి ప్రాసెసింగ్ కోసం అశాస్త్రీయ ముడి పద్ధతులను ఉపయోగిస్తే మానవాళికే కాకుండా పర్యావర ణానికి కూడా ముప్పు కలుగుతుంది. తగురీతిలో రీసైక్లింగ్ చేయకపోతే సీసం వంటి తెలిసిన న్యూరోటాక్సి కెంట్లతో సహా 1000వేర్వేరు రసాయన పదార్థాలను పర్యావరణంలోకి విడుదలవుతాయి.**

**డి జె మోహన రావు**

పంతొమ్మిది వందల నలభై ఎనిమిది సంవత్సరంలో ట్రాన్సిస్టర్ అనే చిన్న ఎలక్ట్రానిక్ పరికరాన్ని కనుగొన్న తరువాత ఎలక్ట్రానిక్స్ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ప్రతీ ఎలక్ట్రానిక్ పరికరంలో ప్రాసెసర్ అవసరం. ఇందులో లక్షల సంఖ్యలో ట్రాన్సిస్టర్లు ఉంటాయి.ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖమయం చేశాయి. అయితే వీటి జీవితకాలం కొంతవరకే ఉంటుంది. తరువాత వీటిని బయట పడేయవలసిందే. వేగవంతమైన సాంకేతిక పురోగతి కొత్త ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి కారణంగా పాతవి సులభంగా కొత్త మోడళ్లతో భర్తీ చేయబడుతున్నాయి. ఏదైనా ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాలు ఉద్దేశించబడిన ఉపయోగానికి అనర్హంగా మారినప్పుడు, దాని గడువు తేదీని దాటిన తరువాత వాటి ఉపయోగం ఉండదు. ఇటువంటి వాటిని ఎలక్ట్రానిక్ వ్యర్థాలు లేదా ఇ వ్యర్థాలు అంటారు. గృహ వినోదపరికరాలు, స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్స్, స్మార్ట్ టివిలు, సర్వర్లు, మానిటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, జిరాక్స్ యంత్రాలు, డివిడిలు, బ్లూరేలు, రిమోట్లు, స్మార్ట్ వాచీలు, చార్జర్లు మొదలైన ఉపకరణాల నుండి ఇవ్యర్థాలు వస్తాయి. గ్లోబల్ ఈవేస్ట్ మానిటర్ 2024 ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఇవ్యర్థాలు ఉత్పత్తి చేయబడ్డాయి. సంవత్సరానికి తలసరి సగటున 7.8కిలోలకు సమానం. వీటిలో కేవలం 22.3 మాత్రమే అధికారికంగా సేకరించి రీసైకిల్ చేస్తున్నారు. 2010 నుండి 2022వరకు అధికారికంగా సేకరించి రీసైకిల్ చేయాల్సిన ఇవ్యర్థాల పరిమాణం 0.8కోట్లటన్నుల నుండి 1.38కోట్ల టన్నులకు పెరిగాయి. 2022లోయూరప్ అత్యధిక ఇవ్యర్థాలను (తలసరి 17.6 కిలోలు) ఉత్పత్తి చేసింది. వీటిలో అధికారికంగా 42.8 శాతాన్ని రీసైక్లింగ్ చేసింది.రీసైక్లింగ్ రేటు తలసరి 7.5కిలోలను కలిగి ఉంది. ఆఫ్రికా దేశాలలో ఈ రేటు ఒక శాతం కంటే తక్కువ ఇ వ్యర్థాలను అధికారికంగా సేకరించి రీసైక్లింగ్ చేసింది.2030 నాటికి 8.2 కోట్ల టన్నులు ఇవ్యర్థాలు ఉత్పత్తి అవుతాయని అంచనా. సగటున ప్రతీ సంవత్సరం 25 లక్షల టన్నులు పెరుగుతున్నాయి. ఇవ్యర్థాలు సకల జీవరాసులతో సహా పర్యావరణానికి కూడా భారీప్రమాదాన్ని కలిగిస్తాయి. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఘన వ్యర్థాలలో ఇవి ఒకటి. వీటిలో విషపూరిత పదార్థాలు ఉండడం వలన వీటిని ప్రమాదకరమైన వ్యర్థాలుగా పరిగణిస్తారు. వీటిలో ప్లాస్టిక్, లోహాలు, కాథోడ్ రే ట్యూబ్స్, ప్రింటెడ్ కేబుల్స్, సర్క్యూట్ బోర్డులు ఉన్నాయి.రాగి, వెండి,బంగారం, ప్లాటినం వంటి విలువైన లోహాలు ఉంటాయి. శాస్త్రీయంగా ప్రాసెస్ చేసిన తర్వాత వీటిని తిరిగి పొందవచ్చు. లిక్విడ్ క్రిస్టల్, లిథియం, పాదరసం, నికెల్, సెలీనియం, పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్ (పిసిబి), ఆర్సెనిక్,బేరియం, బ్రోమినేటెడ్ ఫ్లేమ్ రిటార్డెంట్స్, కాడ్మియం, క్రోమ్, కోబాల్ట్, రాగి,సీసం వంటి విష పదార్థాలు ఉండటం చాలా ప్రమాదకరం. భారీ లోహాలు సూక్ష్మ పరిమాణంలో ఉండటం కూడా పర్యావరణానికి గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అనధికారిక రీసైక్లింగ్ రంగంలో కోట్లమందిలో గర్భిణీలు,బాలకార్మికులు కూడా ఉంటున్నారని, వీరికి ఎక్కువ ప్రమాదం అని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ), అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)ల నివేదికలు తెలుపుతున్నాయి. అనధికారిక ఇవ్యర్థాల రీసైక్లింగ్ అనేక ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను చూపిస్తుంది. గర్భంలోని పిల్లల నుండి కౌమారదశలో ఉన్న పిల్లల వరకు వారికేంద్ర నాడీవ్యవస్థ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయి. ఇవ్యర్థాల నుండి కొన్ని హానికరమైన విషాలు ఊపిరితిత్తుల నిర్మాణ అభివృద్ధిని, పనితీరును ప్రభావితంచేస్తాయి. పిల్లల అభివృద్ధి చెందుతున్న వ్యవస్థలలో మార్పులు కోలుకోలేని హాని కలిగిస్తాయి. జీవితాంతం వారిని ప్రభావితం చేస్తాయి. లెడ్ (సీసం) మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపు



తుంది. చిన్నారుల ఎదుగుదలను అడ్డుకుటుంది. బేరియం మెదడు వ్యాపు వ్యాధికి దారితీస్తుంది. కణజాలాన్ని నాశనం చేస్తుంది. గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. హెక్సా వాలెంట్ క్రోమియం డిఎన్ఎ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఫాస్ఫరస్ జ్ఞాపకశక్తిని నశింపజేస్తుది. బెరీలియం క్యాన్సర్‌వ్యాధికి దారితీస్తుందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. మెర్క్యూరీ మెదడు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. మహిళల్లో పిల్లల్నికనే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇవ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరిత రసాయనాలు వాతావరణంలోకి విడుదలవుతాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో కనిపించే సీసం, జింక్, బేరియం మొదలైనవి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అలాగే, ఇవ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు, విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భజల కాలుష్యానికి దారితీస్తుంది. ఇది మానవ ఆరోగ్యాన్ని మరింత ప్రభావితం చేస్తుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాటి ఉపయోగకరమైన జీవితం తరువాత అవి ఇవ్యర్థాలుగా మారినప్పుడు వాటిని శాస్త్రీయ పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో నిల్వ చేసి ప్రాసెస్ చేస్తే ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎటువంటి హాని జరగదు. సరైన యాజమాన్య నిర్వహణా పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఉపయోగకరమైన భాగాలు లేదా పదార్థాన్ని తిరిగి పొందడానికి ప్రాసెసింగ్ కోసం అశాస్త్రీయ ముడి పద్ధతులను ఉపయోగిస్తే మానవాళికే కాకుండా పర్యావరణానికి కూడా ముప్పు కలుగుతుంది. తగురీతిలో రీసైక్లింగ్ చేయకపోతే సీసం వంటి తెలిసిన న్యూరోటాక్సి కెంట్లతో సహా 1000వేర్వేరు రసాయన పదార్థాలను పర్యావరణంలోకి విడుదలవుతాయి. ఒక దేశం నుంచి మరో దేశానికి ఇ వ్యర్థాల రవాణాను నియంత్రించాలని అంతర్జాతీయ నిబంధనలున్నప్పటికీ తక్కువ మధ్య ఆదాయ దేశాలు (ఎల్ఎంఐసీ)లకు చట్టవిరుద్ధంగా రవాణా నిరంతరం కొనసాగుతోంది. భారత పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఇవేస్ట్ (మేనేజ్మెంట్) నిబంధనలు 2022ను తక్షణమే అమల్లోకి తీసుకురావడానికి 2024మార్చి 8న ఇవేస్ట్ (మేనేజ్మెంట్) సవరణ నిబంధనలు 2024ను తీసుకు వచ్చింది. అంతర్జాతీయంగా బాసెల్ కన్వెన్షన్ ప్రమాదకరవ్యర్థాల రవాణా వాటినిపారవేయడాన్ని నియంత్రిస్తుంది.ఇవ్యర్థాలు వాటి నిర్వహణతోసహా ప్రమాదకర వ్యర్థాల చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశించిన సమగ్ర పర్యావరణ ఒప్పందం ఇది. 2019లో బాసెల్ కన్వెన్షన్ నిషేధ సవరణ అమల్లోకి వచ్చింది.ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఒఇసిడి),యూరోపియన్ కమిషన్ దేశాలు, లైచెన్స్టెయిన్ దేశాలనుండి ఇవ్యర్థాలతో సహా ప్రమాదకరమైన వ్యర్థాలను కన్వెన్షన్లో భాగస్వామ్యమైన ఇతర దేశాలకు తరలించడాన్ని ఇది నిషేధిస్తుంది. బాసెల్ కన్వెన్షన్ ఇ వ్యర్థాల పర్యావరణ పరంగా పటిష్టమైన నిర్వహణపై అభివృద్ధి చేయడానికి మార్గదర్శకత్వం అందించడానికి కార్యక్రమాలు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది. వ్యర్థాలు, వ్యర్థాలు కాని వాటి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడానికి, ఇవ్యర్థాల సరిహద్దుల కదలికను గుర్తించడానికి ఇది దేశాలకు మార్గదర్శకాలను అందిస్తుంది. యునైటెడ్ స్టేట్స్ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఇవేస్ట్ ఉత్పత్తిదారుగా మన దేశంఉంది. భారతదేశం 2019లో 32 లక్షల టన్నుల ఇవ్యర్థాలను ఉత్పత్తిచేసింది.చైనా (ఒక కోటిటన్నులు),యునైటెడ్ స్టేట్స్ (69 లక్షల టన్నులు) ఉత్పత్తి చేసింది. 2018 19లో దేశంలో ఉత్పత్తి చేయబడిన ఈవ్యర్థాలలో కేవలం 10,2017-18లో ఉత్పత్తి చేయబడిన వాటిలో 3.5 మాత్రమే భారతదేశం సేకరించింది.ఫ్రాస్ట్‌సుల్లివన్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం ఇవ్యర్థాల పరిమాణం 2025 నాటికి కనీసం ఒక కోటి టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. భారతదేశంలో దాదాపు 450 రిజిస్టర్డ్ ఇవేస్ట్ రీసైక్లర్‌లున్నాయి. ఇవేస్ట్ మేనేజ్‌మెంట్ రంగం 2025 వరకు ఆదాయంలో 14 వార్షిక వృద్ధి రేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. మన దేశంలో ఒక సంవత్సరకాలంలో సుమారుగా కంప్యూటర్ పరికరాల నుండి70శాతం, స్మార్ట్‌ఫోన్లు ఇతర టెలికాం పరికరాల నుండి 12శాతం, విద్యుత్ పరికరాల నుండి7శాతం, వైద్యపరికరాల నుండి 8శాతం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి 3శాతం ఇవ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి.ప్రతిసం॥ సుమారు 31 శాతం పెరుగుదల నమోదవుతుంది. మొదటి మూడు స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి.నగరాలలో ముంబాయి తొలిస్థానంలో,ఢిల్లీ, బెంగుళూర్లు రెండు, మూడు స్థానాలలో నిలుస్తున్నాయి. ●

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణకువతో మెలగాలి.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## సమయ పాలన పాటించాలి

ఈ రోజుల్లో సమయం అందరికీ చాలా విలువైనది. అందరివీ బిజీ జీవితాలు.ఉరుకులు పరుగులమయం. చాలా మంది డాక్టర్లు నేడు సమయ పాలన పాటించడం లేదు. అది ప్రైవేటు ఆసుపత్రిలో కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ చెప్పిన టైముకి రారు. పేషెంట్‌లు గంటల తరబడి క్యూలో నిలబడి కూర్చుని ఉన్నారుఅనే కనీస అవగాహన కుడా డాక్టర్లకు ఉండదు. రోగులు వృద్ధులు చిన్న పిల్లలు అంతసేపు కూర్చో లేక చాలా ఇబ్బంది పడతారు. కానీ డాక్టర్లకు ఇవ్వేమీ పట్టవు. రోగులతో పాటు వచ్చే సహాయకులు ఉద్యోగవ్యాపారాలలో కొంత బ్రేక్‌చేసుకుని వస్తారు. తక్కువ ఫీజుతీసుకునే వారి నుండి భారీఫీజులు వసూలు చేసే ఆసుపత్రులలో కూడా ఇదే పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇదే తీరు. సమయం విలువ ఎటువంటిదో డాక్టర్లు గుర్తించాలి.కేవలం వారిసమయం మాత్రమే కాదు పేషంట్స్ టైం కూడా విలువైనదే అని గ్రహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## కేసులను సత్వరమే పరిష్కరించాలి!

చోరీకి గురి కాబడిన 251 వాహనాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్వాధీనం చేసుకున్న ఏలూరు పోలీసులను ముఖ్యమంత్రి అభినందించారు.ఇలా స్వాధీనం కాబడిన వాహనాలు,పలుకేసుల్లో,వివాదాల్లో పట్టుబడిన వాహనాలు ఏళ్ళతరబడి పోలీస్ స్టేషన్ల వద్ద ఉండి,కేసులు పరిష్కారం కాక తుప్పుపట్టి పోతున్నాయి.చోరీకి గురికాబడిన వాహనాలను వాటి యజమానులకు తక్షణం అప్పజెప్పాలి.అలాగే వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల కేసుల సత్వర పరిష్కారానికి పోలీసులు చొరవచూపాలి.వాహన యజమానులు రాకపోయినా,సహకరించకపోయినా నిబంధనల మేరకు వాటిని వేలం వేయాలి.ముఖ్యమంత్రి గారు అన్నట్టు అవి తుప్పుపట్టి పోతే ఎవరికీ ఉపయోగం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి

రెండు తెలుగురాష్ట్రాల్లోఅండర్ బ్రిడ్జిలనునిర్మించాలి.ఇంకా చాలా చోట్ల అండర్ బ్రిడ్జిలు నిర్మించుటకు సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. రైల్వేశాఖ అండర్ బ్రిడ్జిలకు ప్రాధాన్యం ఇస్తుంది. అండర్ బ్రిడ్జిల నిర్మాణం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగదు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## పెరుగుతున్న సైబర్ నేరాలు

సైబర్ నేరాలురోజురోజుకు బాగా పెరిగిపోతున్నాయి. కనీసం రోజుకు 5 కోట్ల రూపాయలను ఈ నేరగాళ్లు అమాయకుల వద్దనుంచి కొల్లగొడుతున్నారు.ఏ లింకులు ముట్టవద్దని పదే పదేప్రభుత్వాలు ప్రకటనలిస్తున్నా పెడచెవిన పెట్టి నేరగాళ్ల పాలన పడికష్టపడి కూడా పెట్టుకున్న సొమ్ము వృధాగా పోగొట్టుకొంటున్నారు.ఇందులో బాగా చదువుకున్న వారు కూడా ఉండటం విచారకరం. పోలీసులు కూడా పరిష్కరించ లేని సమస్యగా మారుతోంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా ఎక్కువ సాంకేతిక విజ్ఞానాన్ని సైబర్ క్రిమినల్స్ సమ కూర్చుకున్నారనిపిస్తోంది.కృత్రిమ మేధస్సు వల్లలాభాలు ఎన్నిఉన్నా కష్టాలు, నష్టాలు అంతకుమించే ఉన్నాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఉన్నత చదువులు అందని ద్రాక్షే నా?

అగ్రరాజ్యం అమెరికాలో "డొనాల్డ్ ట్రంప్" ఎన్నికతో భారతీయ విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. విద్యార్థి వీసాలను తగ్గిస్తారనే వదంతులు మరీ ముఖ్యంగా "హెచ్ 1బీ" వీసాలు, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు మారనున్నాయి అనే వార్తలతో మన విద్యార్థులలో ఆందోళన చోటుచేసుకుంటుంది. ట్రంప్ మొదటి నుంచి ఇతర దేశాల నుంచి వలస వచ్చిన వారిపై కఠినమైన వ్యాఖ్యలు చేస్తున్నారు.అధికారంలోకి వచ్చిననాడే అక్రమ వలసలను అడ్డుకుంటామనిప్రకటించారు.అయితే ఎడ్యుకేషన్ వీసాల పట్ల "డొనాల్డ్ ట్రంప్" సానుకూలంగానే ఉంటారని, ఇది కొంత అనుకూలమని ఒక పక్క నిపుణులు అనడం గమనార్హం!

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## పొదుపు పాటించాలి

ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రభుత్వం, పోలీసు నిఘా వ్యవస్థ,అలెర్ట్ సూచనలు ఇస్తున్నప్పటికీ బ్యాంక్ ఖాతాలో డబ్బు పోతున్నది. ఫోన్‌తో లింక్ ఉన్న ఎస్ బి ఖాతాలకు ఇది ఎక్కువగా జరుగుతోంది. భారత్ తపాలశాఖ కూడా పొదుపు ఖాతాలకు ఆన్లైన్ సదుపాయం కల్పించింది. అయితే ఫోన్ బ్యాంకింగ్ పూర్తిగాలేదు.కానీ మన ఖాతాలకు ఏటీఎం సదుపాయం ఉంది. ఇండియాలో సంతకం సరిపోతే 25000 పరిమితి వరకు విత్‌డ్రా ఇస్తారు. కావున మధ్య తరగతి పొదుపు కోరేవారు పకడ్బందీ, రక్షణ, సదుపాయం ఉన్న ఖాతాలను తీసుకోవాలి. ఈ ఖాతాలో ఎటువంటి సైబర్ మోసాలు లేవు. అయితే కొంత నెమ్మదిగా వ్యవహారం జరుగుతుంది

-బొల్లోజు మెఘానాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రకృతి వ్యవసాయమే తప్పనిసరి కావాలి

**సిద్ధగౌని సుదర్శన్**

భారుగుతున్న జనాభాకు తగిన ఆహారపు అవసరాలను తీర్చిడం కోసం వ్యవసాయంలో రసాయనిక మందులు ఎక్కువగా వాడుతున్నారు. వీటివల్ల పర్యావరణ కాలుష్యం అవుతుంది. మనిషి ఆరోగ్యం కూడా తీవ్రంగా దెబ్బతింటుంది. ఈసమస్యకు పరిష్కారం ప్రకృతి వ్యవసాయం. ప్రకృతి వ్యవసాయం అనేది సేంద్రియ పద్ధతుల ఆధారంగా వ్యవసాయం చేసే విధానం. ఇది భూమి ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుతుంది. వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతితో దూసుకుపోతున్నది. అయితే ఇది మనం లోతుగా గమనించినట్టయితే, తెలంగాణ ఏర్పడిన తర్వాత, వరి ఉత్పత్తి 2015-16 నుంచి 2021-2022 మధ్య కాలంలోనే 45.71 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 202 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. అంటే 342 శాతం పెరిగిందన్న మాట. ఈ అభివృద్ధి వెనుక ఒక పెద్ద కారణం రసాయనిక మందులు మీద విపరీతంగా ఆధారపడటమే. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, న్యూఢిల్లీ (ఎన్ఏఏఎస్) నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం స్టేట్ ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్ అనే రిపోర్టులో కెమికల్స్, పురుగుమందుల వాడకం ప్రమాదకర స్థాయిలో పెరిగి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో ఉంది. ఇక్కడ ప్రతి హెక్టారుకు సుమారు 900కిలోల పురుగు మందులు వాడుతున్నారు. హర్యానా (హెక్టారుకు 1,100 కిలోలు),పంజాబ్ (హెక్టారుకు 1,250 కిలోలు) ఇంకా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలు పండించే రైతులకు, ఆహారాన్ని తీసుకునే ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదంగా మారుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఎన్ఏఏఎస్ తాజా అధ్యయనంప్రకారం, సహజ వ్యవసాయ విధానాలు భారతదేశంలోని రైతుల ఆర్థిక భద్రతను మెరుగుపరచడంలో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయి. ఇక్కడ కొన్ని గణాంకాలుచూస్తే



ప్రకృతి వ్యవసాయం వలన ఎరువులు,పురుగు మందులపై వ్యయం తగ్గిపోవడం ద్వారారైతుల ఆదాయంలో సుమారు 20-30శాతం పెరుగుదల జరుగుతుందని అధ్యయనంలో తేలింది.సహజ వ్యవసాయం ఉపయోగించే రైతులలో పంటల దిగుబడులు సుమారు 15-20శాతం పెరిగినట్లు నివేదిక తేల్చింది. ఇది సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన ఫలితాలను చూపిస్తున్నది. కొన్నిరాష్ట్రాల్లో, సహజ పద్ధతులు అవలంబించడం ద్వారా పురుగు మందుల వినియోగం సుమారు 50శాతం తగ్గినట్లు నివేదిక తెలియజేస్తోంది. ఇది పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను స్పష్టంగా తెలుపుతున్నది. టీడీఎఫ్ జైకిసాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతివ్యవసాయన్ని ప్రోత్సహించడానికి మన విత్తనాలు, మన పంటలు మన ఆరోగ్యం అనే నినాదంతో నల్గొండజిల్లా మర్రిగూడమండల రైతులకు ప్రకృతి వ్యవసాయంపైన శిక్షణాశిబిరం నిర్వహించారు. విపరీతంగా రసాయనిక మందులు వాడటం వల్ల పంటలు పండించే రైతులకు, ఆహారాన్నితీసుకునే ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదంగా మారుతుం దని, వాటి నుంచి బయటపడి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లే ప్రయత్నాలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 6 లక్షల మంది రైతులు జీరోబడ్జెట్ ప్రకృతి వ్యవసాయం విధానాన్ని అనుసరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సహజవ్యవసాయ రైతులసంఖ్య లక్షల్లో ఉండగా, తెలంగాణలో ప్రస్తుతం వివిధ ప్రాజెక్టుల కింద సహజ వ్యవసాయాన్ని స్వీకరించిన రైతుల సంఖ్య వేలల్లో మాత్రమేఉంది.రాష్ట్రంలో దీనిపైమరింత అవగాహన, ప్రోత్సాహంపెరిగితే, వచ్చే కొన్నేళ్లలోనే లక్షల సంఖ్యలో రైతులు సహజ వ్యవసాయం వైపుకు మళ్లేఅవకాశం ఉందని తెలంగాణ డెవప్‌మెంట్ ఫోరం సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో పురుగు మందుల వినియోగం తగ్గించడంపై దృష్టిసారిస్తూ,సేంద్రీయ, సహజమైన పద్ధతులపై రైతులను ప్రోత్సహించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టింది. ●

# 'సబర్మతి' ఆదర్శంగా 'మూసీ' పునరుజ్జీవం

**జయసూర్య**

ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, తెలంగాణాలో హైదరాబాద్ సమీపంలోని మూసీ పరీవాహక అభివృద్ధి, రెండు భారీ ప్రాజెక్టులుగా యిద్దరు ముఖ్యమంత్రులు లక్ష్య సాధనా కార్యాచరణలో నేడు ముందుకు సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అత్యవసరమైన రాజధాని నిర్మాణానికి, తెలం గాణ రాజధాని హైదరాబాద్ నగరం మధ్యలో ప్రవహిస్తున్న మూసీ ప్రవాహ ప్రక్షాళనకు సంబంధం లేని మాట నిజమే. కాని ఇద్దరు ముఖ్యమంత్రులు తమ ప్రభుత్వాలు సుసంపన్న ఆర్థిక సుస్థిరత, కొండంత ఆదాయ సమృద్ధి సాధించే భవిష్య భాగ్యోదయాన్ని అభిలషిస్తూ అడుగులు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలే కాదు ప్రస్తుత భారతావనిలోని యించుమించు అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం, ఇబ్బడి ముబ్బడిగా ఆదాయాన్ని పెంచుకోవడానికి పర్యాటక రంగాన్ని పురావస్తు చారిత్రక ప్రాధాన్యత రంగంవైపు మలుపు తిప్పుతున్నాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, ఒడిషా యించుమించు అన్నిరాష్ట్రాలు ప్రాచీనపౌరాణిక క్షేత్రాల, నదీ నదాల ప్రాధాన్యత యాత్రికులను పర్యాటక విశేషంగా ఆకట్టు కొంటోంది. సర్దార్ పటేల్, బాబాసాహెబ్ డా॥ అంబేద్కర్ వంటి మహనీయ, విస్మరించబడిన నేతలు ఎందరినో వెలుగులోకి తెచ్చే సత్కృషి కొనసాగుతోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాధి నేతలు చారిత్రక ప్రాధాన్యతా ప్రాంతాలలో మహోన్నత నేతల శిలావిగ్రహాలను, గుజరాత్‌లో సర్దార్ పటేల్ నమూనాలో నెలకొల్పి, ఒకే దెబ్బలో రెండు పిట్టలుగా నాయకుల ఆరాధన, పర్యాటక ఆదాయం సమృద్ధిగా పొందగల ప్రాజెక్టులకు శ్రీకారం ప్రారభించారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన, బాపుఘాట్ రెండింటీ పునరుజ్జీవ పునర్వికాస లక్ష్యం చేపట్టింది. మహాత్మాగాంధీ భౌతిక అవశేషాలు కొన్ని పదిలపరచబడిన బాపుఘాట్, ఇంతవరకు విస్మరించబడి చారిత్రక పవిత్రత సంతరించుకున్న స్మృతిస్థలంగా వెలుగులోకి రావడం, భవిష్యత్‌పర్యాటక కేంద్రంగా అపురూప అత్యున్నత శిలా విగ్రహం ప్రతిష్ఠించే కార్యాచరణ సఫలం అయితే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రాజకీయ పునరుజ్జీవ చర్య నిర్వర్తిం చినట్టే. ఉస్మాన్‌సాగర్ (మూసా)నుండి 11 కి.మీతో, హిమా యత్ సాగర్



(ఈసి)9.5 కిమీతో రెండు ప్రవాహాల వెంబడి 20.5 కి.మీలు ప్రాజెక్ట్ ప్రథమ దశతో బాపుఘాట్ 'వెజిటేరియన్' పర్యావరణ మిత్రత్వ కేంద్రంగా మహాత్ముని జీవితాదర్శాన్ని ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ నగరం ప్రతిబింబింప చేస్తుంది. అదేవిధంగా కుతుబ్ షాహీ స్మృతి స్థలాల నుండి లంగర్ హౌజ్ వరకు పర్యాటక ప్రాధాన్యత గల మహోన్నత చరిత్ర గల మహానగరం కావడంకారణంగా ప్రపంచ ప్రసిద్ధి పర్యాటక కేంద్రంగా ఆకట్టుకొంటుంది. ప్రకృతి వైపరీత్యాలలో ప్రధానంగా జల ప్రవాహాలవరదలు, కాలుష్య నదీ ప్రవాహాల కాలుష్యంతో భారత దేశంలోనే కాదు ప్రపంచంలోని మహానగరాలు అతలాకుతలం అవుతున్నాయి. మనదేశంలో విపరీత జనాభా కారణంగా త్రాగు నీరు స్వచ్ఛత కోల్పోయి మురికి నీటి కాలుష్యం, మురికివాడలు విస్తరణ జనారోగ్యం మృత్యు బీభత్సంవైపు నడుస్తోంది. కోస్తాతీర రాష్ట్రాలైన తమిళనాడు. ఆంధ్రప్రదేశ్, వంటి రాష్ట్రాలు అతివృష్టి, అనావృష్టి, భూతాప విపరీత దుస్థితి కారణంగా మానవ మనుగడ ప్రమాద భరితమైంది. అమరావతి నగర నిర్మాతలకు, ఇటీవల బుడమేరు ఒక విషాద అనుభవాన్ని గుర్తుచేస్తోంది. నగరం మధ్యలో ప్రవహిస్తూ జనజీవన ఆరోగ్యాన్ని హరించే మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవం గురించి తప్పుపట్టవలసిన పనిలేదు. అదీగాక నగరాల మురికి నీటి జలాలు నదులలో కలపడం తప్ప మరో మార్గం లేకపోవడంతో, కృష్ణా,గోదావరి వంటి నదులలో కాలుష్యం మరింత చేరుతోంది.మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవ పథకం రాష్ట్ర ప్రభుత్వానికి పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం అందించే రూప కల్పన, హైదరాబాద్ నగర స్వరూప స్వభావాలను మార్చి వేయగలదనడంలో సందేహం లేదు. మూసీ పునరుజ్జీవ కార్యాచరణలో, ప్రభుత్వం ఇళ్లు కోల్పోయే నిర్వాసిత నిరుపేదల పునరావాస, పునరాశ్రయ పథకాలను సమగ్రంగా అందరికీ అమలుపరిచి బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి ప్రతి కంటి కన్నీరు తుడిచే తక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్టీ రాజకీయాలతో సంబంధం లేని స్వచ్ఛమైన సామాజిక జన సంక్షేమానికి, నిరుపేదల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి వ్యవహరించాలి. మహాత్ముని జీవితాదర్శం అదే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

## మన్యం జిల్లా కలెక్టర్‌ను కలిసిన బంగారు వర్తకులు

**నరసరావుపేట టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త :**



మన్యం జిల్లా కలెక్టర్ కె.శ్యామ్‌ప్రసాద్‌ను ఆదివారం బంగారు వర్తకులు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ను శాలువా, బొకేతో ఘనంగా సత్కరించారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ మన్యంజిల్లాలో బంగారు వర్తకులు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. తమ సమస్యల పట్ల కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. జిల్లాలో వర్తకులకు సంబంధించి ఎప్పుడు ఏ అవసరం ఉన్నా, ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే వాటిని సానుకూలంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి వర్తకులు ఇబ్బంది పడుతున్న చట్టాల గురించి వారితో చర్చించడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా శ్యామ్‌ప్రసాద్ విశేషమైన సేవలందించారని, అన్నివర్గాల ప్రజలకు ఆయన సహాయంగా నిలిచేవారన్నారు. పదోన్నతిపై మన్యం జిల్లా కలెక్టర్‌గా అవకాశం రావడం పట్ల కపలవాయి విజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బంగారు వర్తకులు ప్రభుత్వ యంత్రాంగానికి ఎల్లప్పుడు అనుకూలంగానే ఉంటారని, చట్టాలను గౌరవించి తమవృత్తిని, వ్యాపారాన్ని కొనసాగిస్తారని ఈ సందర్భంగా రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు. ఆయనతో పాటు మన్యం జిల్లాకు చెందిన బంగారు వర్తకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసానిని మర్యాదపూర్వకంగా కలిసిన దేగల ప్రభాకర్

**గుంటూరు క్రైమ్,నవంబర్ 10,ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ఇండ స్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నాకు అవకాశం కల్పించేందుకు కృషిచేసిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను ఆదివారం దేగల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరి శ్రమల అభివృద్ధిపై పలు అంశాలను చర్చించారు. గత వైసిపి ప్రభుత్వంలో పరిశ్రమల అభివృద్ధి పూర్తిగా నష్టపోయిందన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కావాల్సి న మౌలిక వసతులు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెర్ కార్పొరేషన్ ద్వారా కృషి చేయాలని ప్రభాకర్ సూచించారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత వ్వంతో పాటు కేంధ్రప్రభుత్వ సహాయ సహకారాలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందస్తానని మంత్రి చంద్రశేఖర్ స్పష్టంచేశారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు నాకు ఇంతటి గొప్ప పదవీ బాధ్యతలు కలుగచేసినం దుకకు దేగల ప్రభాకర్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అందర్ని కలుపుకొని అందరి సహాయ సహకారాలతో నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా బాధ్యతలు నిర్వహిస్తానని ప్రభాకర్ తెలిపారు.

## అమరావతి పంచరామ క్షేత్రాన్ని దర్శించుకున్న భక్తులు

**అమరావతి, నవంబర్ 10 ప్రభాతవార్త :**



పంచారామ క్షేత్రమైన శ్రీ బాలక్ చాముండిగా అమరేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. అమరావతి శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం కనుక శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ అర్చకస్వాములు స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కార్తీక ఆదివారం సెలవు దినం కానుక తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో కార్తీక నది స్థానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించి భక్తులు భక్తిని చాటుకున్నారు. ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ఈవో సునీల్‌కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది చూశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ప్రభాతవార్త :**



క్రీడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. క్రీడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. పట్టణంలోని శరభయ్యహైస్కూల్ ఆవరణలో ఆదివారం అండర్–19 బాలికల పోటీలను నిర్వహించారు. అండర్–19 బాల బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో సానుకూలంగా పని చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు నూరు శాతానికి పెంచారన్నారు. వ్రాత పరీక్షలలోనూ వారికి రిజర్వేషన్లు ఉండాలని తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ ఉద్యోగాల భర్తీలో క్రీడాకారులకు రిజర్వేషన్లు ఉండేలా కృషి చేస్తానన్నారు. తాను క్రీడాకారుడునని వారి ఇబ్బందులు తెలుసన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నడిపితే ఉపేక్షించేది లేదు : సి.ఐ. శ్రీనివాసులు

**పెదకూరపాడు, నవంబర్ 10 ప్రభాతవార్త**



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపితే ఉపేక్షించేది లేదని పెదకూరపాడు ఎక్సైజ్ సర్కిల్ సి.ఐ. శ్రీనివాసులు తెలియజేశారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలాలలో, గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నామని సి.ఐ. శ్రీనివాసులు తెలియజేశారు. బెల్ట్ షాపులకు మద్యం విక్రయించకుండా జా గ్రత్తలు తీసుకోవాలని, అనధికారికంగా మద్యం విక్రయాలు చేస్తే కేసు నమోదు అయితే రూ.5 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. షాపు లైసెన్స్‌దారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించుకోవాలని సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా షాపులు నడిపిన, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించిన, బెల్టుషాపులు నడిపిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సి.ఐ. శ్రీనివాసులు తెలియజేశారు.

## తులసీ సీడ్స్‌వారి సౌజన్యంతో ఎన్షియంట్ ఇండియన్ శిలంబమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్రసాము పోటీలు

**గుంటూరు క్రైమ్,నవంబర్ 10,ప్రభాతవార్త :**

స్థానిక టిజేపిఎస్ కళాశాల్లో సౌత్‌ఇండియా స్థాయిలో శిలంబం పోటీలు ఘనంగా జరిగాయి. పోటీలోను కళాశాల కరసా ్రండెంట్ బ్రహ్మం ప్రారంభించారు. పోటీలకు పూర్తిగా అవసరమైన క్రీడా సామాగ్రి మెడల్స్, మెమోంటోలు, టి.షర్ట్ ్స, 300మంది క్రీడాకారులకు భోజన, వసతులను తులసీ సీడ్స్ వారు ఏర్పాటుచేశారు. దీనికి రూ. 2.50లక్షలు తులసీ సీడ్స్ సమకూర్చడం, పోటీలను ఆధ్యంతం ఆసక్తికరంగా రసవత్తంగా జరిగాయి. పోటీల్లో గెలుపొందిన కర్రసాము వీరులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ముఖ్యఅతిధి తులసీ రామచంద్రప్రభు అందజేశారు. తులసీ రామచంద్రప్రభు మాట్లాడుతూ గత రెండునెలలుగా శ్రమిస్తూ ఈ ప్రధమ




సౌత్‌ఇండియా సిలంబమ్ 2024 పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమ నిర్వహణ విజయవంతంగా పూర్తిచేసిన కర్రసాము కోచ్ వర్మను, కర్రసాము గ్రాండ్ మాస్టర్ జిడుగు సుబ్బారావును ప్రభు ప్రత్యేకంగా అభినందించారు. తనకు కూడా ఈ విద్య వచ్చునని, ఈ ప్రాచీన కళ కర్రసాము కనుమరుగుల అవ్వకూడదనే ఉద్దేశ ంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందించామన్నారు. భవిష్యత్తులో కూడా సహకరిస్తామని వెల్లడించారు. కర్రసాము వంటి భారతీయ ప్రాచీన కళలను కాపాడుకోవడం మన కింకర్తవ్యం అని దీని వలన శారీరక, మానసిక శక్తి, ఏకాగ్రత వృద్ధి చెందుతాయన్నారు. టోర్నమెంట్‌లో ఆంధ్ర, తెలంగాణ, కేరళ, తమిళనాడు ల నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య, దళవాయి సుబ్రహ్మణ ్యం, సిద్ధార్థ వర్మ, సుధీర్. సుమంత్, వర్మ, క్రీడాకారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త

## వైసిపి కార్యకర్తకు పరామర్శ

**వేమూరు నవంబరు 10 (ప్రభాతవార్త) :**



వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సీనియర్ వైసీపీ నాయకుడు విష్ణు మొలకల వెంకటరెడ్డియ్య కుమారుడు విష్ణు మూలకాల ధీరజ్ బసవ పున్నయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలవగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆదివారం ధీరజన్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ఐఎఎస్‌లను బెదిరిస్తే సుమోటో కేసులు - పవన్ కల్యాణ్

**- షర్మిల కోరితే పోలీసు భద్రత కల్పస్తాం**

**గుంటూరు క్రైమ్,నవంబర్ 10,ప్రభాతవార్త :**

తమది మంచిప్రభుత్వమే కానీ,మెతక ప్రభుత్వం కాదని ఏపి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ అన్నారు. గుంటూరులో అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అమర వీరులకు నివాళులర్పించారు. అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పలకరించారు. వైసీపీ శ్రేణులను అక్రమంగా నిర్బంధిస్తే వదిలేది లేదనిపోలీసులు, అధికారులకు మాజీ సీఎం వైఎస్ జగన్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ మరో సారి స్పందించారు. ఐఎఎస్ అధికారులను బెదిరిస్తే సుమోటోగా కేసు లు పెడతామనివార్నింగ్ ఇచ్చారు. అధికారులపై చిన్నగాటు పడినా చూస్తూ ఊరుకోమన్నారు. తామే 20ఏళ్ళు అధికారంలో ఉంటామని అధికారులను మభ్యపెట్టి ఇష్టం వచ్చినట్లు ఉపయోగిం చుకున్నారని వైసీపీ నేతలను ఉద్దేశించి పవన్ అగ్రహం వ్యక్తంచేశారు.






**--షర్మిల కోరిత భద్రతకల్పిస్తాం**

ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరితేఆమెకు భద్రత కల్పిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. గంజాయిని మన్యంతోపాటు రెవెన్యూ భూముల్లో కూడా సాగు చేస్తున్నారని పవన్ అన్నారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించేం దుకు తగిన ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. దండి మార్చ్ తరహాలో అటవీ అమరవీరులకు పెద్దసూ ్థపాలు నిరి ్మంచి నివాళులర్పి స్తామన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి అడవులను రక్షించేందుకు ఎలాంటి సహాయమైన అధికారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామన్నారు.

**-- అమరుల పేర్లపై బ్లాకులు,విగ్రహాలు**

అటవీ శాఖలో విధులు నిర్వహిస్తూ 23మంది అమరులయ్యారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌అన్నారు. అటవీ శాఖ అమరవీరుల త్యాగాలు ఎప్పటికి మర్చిపోకూడదన్నారు. వివిధ వర్గాల నుంచి అటవీ శాఖకు రూ. 5కోట్ల విరాళం సేకరించి అందిస్తామన్నారు. అటవీ అమరులకు పెద్దసూ ్థపాలు నిరి ్మంచి నివాళులర్పిదా ్దమన్నారు. అమర వీరుల స్మరణకు ఫారెస్టు ఆఫీస్ బ్లా క్‌లకు అమరుల పేర్లు పెట్టాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అటవీ శాఖ అధికారులు ఎందరో స్మగ్లర్మల చేతిలో ప్రాణాలు కోల్పోయారన్నారు.

**--వీరప్పన్‌ను ఎదురించిన అధికారులు**

అడవులను రక్షించడంలో అటవీ అధికారుల పాత్ర కీలకమని పవన్ అన్నారు. వీరప్పన్ వంటి వారితో పోరాటం చేసిన ఐఎఫ్ఎస్ అధికారులు ఉన్నారన్నారు. స్మగ్లింగ్‌ను పూర్తిగా నిరోధించేందుకు తమవంతుగా కృషిచేస్తామన్నారు. అటవీశాఖ తరుపున అమరుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. వారి త్యాగాలను స్మరిస్తు కొంతమంది అటవీ అధికారుల విగ్రహాలు ఏరా ్పటు చేస్తామన్నారు. చెట్లను నరుకుతుంటే అడ్డుకున్న వారి తలలే బలి ఇచి ్చన చరిత్ర ఐఎఫ్ఎస్ అధికారులకు ఉందన్నారు. అటవీ సంరక్షణ అందరి కర్తవ్యమని, నేటి తరం, భవిష్యత్తు తరాలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అటవీ శాఖలో ఎలాంటి సంస్కరణలు చేపట్టినా తన మద్దతు ఉంటుందన్నారు. అటవీ శాఖకు అవసరమైన నిధులు సీఎం చంద్రబాబుతో మాట్లాడి మంజూరు చేస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

## వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం...వృత్తిని చాలెంజ్‌గా తీసుకోవాలి

*- విద్యార్థులు ఎప్పడు పాజిటివ్‌గా ఆలోచించాలి*

*- మెడికల్ కాలేజి విద్యార్థులతోఆత్మీయ సమావేశంలో డాక్టర్ పెమ్మసాని*

**మంగళగిరి,నవంబర్ 10,ప్రభాతవార్త :**



ప్రజలకు సేవ చేయడానికి దేవుడు ఎంపిక చేసుకున్న సాధనాలే వైద్యులు అది ఒక్కవైద్యులకు మాత్రమే దక్కిన గౌరవం, ప్రతిరోగి బాధను తన బాధగా భావంచగలిగిన నాడు ఒక్క తప్పుకూడా జరగదు అని రూరల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ ్స శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి ఎన్నారై జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా ఏర్పాటుచేసిన అత్యాధునిక వైద్య పరికరాలను ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్‌రావు తో కలసి మంత్రి ప్రారంభించారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశ్యంతో కృషిచేస్తున్న ఎన్నారై మేనేజ్‌మెంట్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో జరిపిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని పాల్గొని మాట్లాడారు. మనదేశంలో అతు ్యన్నత స్థాయికి చేరిన వారిలో ఎక్కువమంది డాక్టర్లుగా కెరియర్ ప్రారంభించిన వారున్నారని, అలాంటి వారిని ఆదర ్శంగా తీసుకోవాలని చెపా ్పరు. నేడు ఏన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అదిగమించడాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్‌గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, టైమ్‌ని మనం మేనేజ్ చేయగలిగితే విజయం వరిస్తుందని, లేదంటే టైమ్ మనల్ని మేనేజ్ చేస్తుందని పేర్కొన్నారు. తాను తొలిసారి మెడికల్ కాలేజీలో అడుగుపెట్టినప్పుడు అది ఒక చాలెంజ్‌గా భావించానని పెమ్మసాని గుర్తుచేసుకున్నారు. న్యూ బెసిక్ ఆఫ్ స్టడిబుల్ అవసరమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, లీగల్ అడై ్వ జర్ గొట్టిపాటి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేంకటేశ్వరరావు, వైద్యులు, విద్యార్ు ్థలు, పాల్గొన్నారు.

## ఓ యువకుడి హత్య

**- జీబిసి రోడ్డుపై రాస్తారోకో...పెద్ద ఎత్తున నిలిచిన ట్రాఫిక్**

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**



ఓ యువకుడిని కళ్ళల్లో కారంకొట్టి అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో జరిగింది. పొన్నూరు రూరల్ ఎస్సై గందు కిరణ్‌బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ములుకుదురు గ్రామంలో విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న నక్కల దేవరాజ్(34) హత్యకు గురయ్యాడు. మృతుడి భార్య మాలతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నక్కల దేవరాజ్ విద్యుత్ రీడింగ్ తీసేందుకు గ్రామంలోని పలు గృహాలకు వెళ్ళిన సందర్భంలో నీవు ఏంటి... మా ఇంటికి వచ్చి రీడింగ్ తీసేది ఏంది...రా అంటూ కులం పేరుతో దూషిస్తుండడం, దళితుడనే చులకనగా చూడడం వంటి కారణాలతో తన భర్తను ఒక పథకం ప్రకారం అతి కిరాతకంగా హత్య చేశారని మాలతి ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఎప్పటి మాదిరిగానే శనివారం కూడా విధులు నిర్వహించేందుకు దేవరాజ్ వెళ్ళాడని, మధ్యాహ్నం వచ్చి భోజనం చేసి మళ్ళీ విధులకు వెళ్ళాడని, రాత్రి అయినా రాకపోయేసరికి చుట్టు ప్రక్కల వెదికినట్లు భార్య మాలతి ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం రాత్రి మొత్తం వెదకగా ఆదివారం తెల్లవారు జామున గ్రామంలోని వైన్ షాపు వెనుక శవమై ఉన్నట్లు చెప్పారు. మాలతి తన భర్తను కులం పేరుతో ధూషించి, చులకనభావంతో చూడడంతోపాటు హత్య చేయబడ్డాడని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. తెనాలి డిఎస్పీ కేసును ఇన్విస్టిగేషన్ చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌బాబు తెలిపారు.

**బాధితుడికి న్యాయం చేయాలని బంధువులు రాస్తారోకో.....**



నక్కల దేవరాజ్‌ను అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి బంధువులు, వివిధ కుల సంఘాల నాయకులు జీబిసి రోడ్డుపై రాస్తారోకో చేశారు. మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని పలు విధాలుగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి పొన్నూరు పట్టణం, రూరల్ సిఐలు కేశన రవికిరణ్, యాదల కోటేశ్వరరావు, పట్టణ, రూరల్ ఎస్సైలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## చిలకలూరిపేట ప్రజలకు ఈ నెల 20లోపే ఎన్టీఆర్ సుజల స్రవంతి సురక్షిత మంచినీరు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్10,ప్రభాతవార్త:**



చిలకలూరిపేట ప్రజలకు ఈనెల 20వతేదిలోపే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా సురక్షిత మంచినీరు అందివ్వ బోతున్నామని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రకటించారు. ఈనెలాఖరులోపు శివారు ప్రాంతాలు సహ అందరికి శుద్ధిచేసిన మంచినీటిని అందివ్వబోతున్నామని ప్రత్తిపాటి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో స్థానిక అవినీతి మంత్రి నిర్వాకాల కారణంగా నిలిచిపోయిన పథకాన్ని తాము వచ్చిన స్వల్పవ్యవధిలోనే పూర్తిస్థాయిలో పున:ప్రారంభించబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాంటి నీతి, నిలకడలేని మనుషులు రాజకీయాల వల్ల ఎంత చేటో, అభివృద్ధికి ఎంత విఘాతమో ప్రజలు గమనించాలని కోరారు. చిలకలూరిపేట ప్రజల దాహార్తి తీర్చేలా సురక్షిత, మినరల్‌వాటర్ అందించే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం పున:ప్రారంభానికి సంబంధించిన పనులను ఆదివారం ప్రత్తిపాటి ప్రారంభించారు. మంచినీటి చెరువు వద్దనున్న ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంటువద్ద నీటి శుద్ధి యంత్రాలకు జరుగుతున్న మరమ్మత్తుల వద్దకు స్వయంగా వెళ్లి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో శివారు ప్రాంత ప్రజలకు కూడా మినరల్ వాటర్‌ను సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ప్లాంటు పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ అలసత్వం, వేరేవాళ్లకు పేరు రాకూడదన్న కుళ్లు రాజకీయం కారణంగానే లక్షణమైన ప్లాంటు ఈ దుస్థితికి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంచడం వల్ల మరమ్మత్తులకు కూడా పనికిరాని స్థితికి చేరిందని వాపోయారు. మంత్రి విడదల రజిని చేసిన పాపాలకు ఇది మరొక నిదర్శనమని అన్నారు. ప్రజలు ఎలాపోయినా నాకేంటి అనే రీతిలో ఎన్నికలకు ఆరు నెలలకు మందే ఈ నియోజకవర్గాన్ని కూడా వదిలిపోయిన మాజీమంత్రి ఏమొఖం పెట్టుకొని ఇక్కడకు వస్తున్నారో కూడా అర్థం కావడంలేదన్నారు. ఆరోజు ప్రజలు దాహంతో ఉండకూడదని తన స్వంత డబ్బులతో అయినా పథకాన్ని నడిపిద్దాం అనుకుంటే తప్పుడు కేసులతో వేదించాలని చూసింది ఎవరో మరచిపోలేదని అని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రంలో కుప్పం తరువాత చిలకలూరిపేటలోనే ఈ పథకం పున:ప్రారంభిస్తున్నామని, ప్రజలందరూ ఈ పథకాన్ని వినియోగించుకొని సురక్షిత నీటిని వినియోగించుకోవాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఆర్గనైజర్ రామకృష్ణ, చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ వద్ద పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పరిశీలించారు. బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్నటువంటి కాలువ కల్వర్టు పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బస్టాండ్ ఆవరణలో పారిశుద్ధ్య పనుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలను కల్పించే బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు. నరసరావుపేట జిల్లా కేంద్రం కావడంతో ప్రయాణికుల రాకపోకలు ఆర్టీసీ బస్టాండ్ ద్వారానే జరుగుతాయన్నారు. స్థానిక డిపో నుండి హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులను సైతం ఏర్పాటు చేశామన్నారు. దీని వలన ప్రయాణికుల రద్దీ ఎక్కువగా కనిపిస్తుందన్నారు. కార్తీకమాసం కావడంతో ప్రత్యేక బస్ సర్వీసులు సైతం నడుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయనాయకుల విగ్రహాల ఆవిష్కరణకు వై.యస్.షర్మిల రాక

**పెదకాకాని,నవంబర్10,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో విజయ్ మాట్లాడుతూ ఈనెల 14వతేదిన గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పెదకాకాని సెంటర్లో జాతీయనాయకులు నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను అవిష్కరించడానికి ఎపి పీసీసీ అధ్యక్షురాలు వైయస్.షర్మిలరెడ్డి విచ్చేస్తున్నారాని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు జాతీయ, రాష్ట్ర మాజీ కేంద్ర మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటరాని అన్నారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జొన్నల వెంకటరెడ్డి, కండెల నాగరాజు, షేక్‌నాగుల్‌మీరా, బొందలపాటి పెద్ద రంగయ్య, బెజ్జం రాజేష్, బట్టు దిలీప్ పాల్గొన్నారు.



## మీ సభ్యత్వం రాష్ట్ర భవిష్యత్తుకు పునాది

-- తూర్పు నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు క్రైమ్,నవంబర్ 10,ప్రభాతవార్త :**



కార్యకర్త ధైర్యంగా ఉంటే పార్టీ ధృడంగా ఉంటుంది,తద్వారా రాష్ట్రం పటిష్టంగా ఉంటుంది.మీరు నమోదు చేసే పార్టీ సభ్యత్వం రాబోయే 10ఏళ్ళ భవిష్యత్తుకు పునాది కాబోతుందని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.తెదేపా జిల్లా పార్టీకార్యాలయంలో ఆదివారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ కృషిచేస్తున్నారన్నారు.ఒక సభ్యత్వం కేవలం గుర్తింపు గానే కాక ఏదేని అవసరాల్లో భీమా కింద కూడా తోడ్పాటు అందిస్తుందని ఆయన గుర్తుచేశారు.మీతోపాటు మరికొందరికి కూడా ఈ సభ్యత్వం తీసుకునేలా సూచించాలని కోరారు.గత ఐదేళ్ళలో రాక్షస పాలన ఎలా ఉంటుందో ప్రజలు చూశారని,కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 4నెలలు పూర్తయ్యే లోపే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని డాక్టర్ పెమ్మసాని వివరించారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్,రాష్ట్ర ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్,బిసి నాయకులు నిమ్మల శేషయ్య,డిప్యూటీ మేయర్ సజీల,మైనార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ మద్దిరాల మ్యాని,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ద్వారానే చైతన్యం

**దుర్గి, నవంబర్ 10, ప్రభాతవార్త :**



విద్యా ద్వారానే సమాజంలో చైతన్యం వస్తుందని కార్డ్స్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ పి.అమర్నాద్ అన్నారు. ఆదివారం ముటుకూరులో జరిగిన కార్డ్స్ సంస్థ బాలబాట ఆర్గనైజర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్య లేకపోతే నేడు అన్ని రంగాల్లో రానించలేమన్నారు. కార్డ్స్ సంస్థ వెనుకబడ్డ ప్రాంతమైన దుర్గి మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బాలబాట విద్యార్థులను గురుకుల పాఠశాల పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో బాలబాట ఎసివో కుక్కమూడి ప్రమీల, దళిత బహుజన సంక్షేమం సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, ఎఈయల్సి ఫాస్టర్ రెవ.కటికల ఏసుదానం తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలు విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుతాయి

**మాచర్ల, నవంబరు 10 ప్రభాతవార్త:**



చెస్ ఆడటం వల్ల విద్యార్థులకు ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల నియోజకవర్గ తెదేపా నాయకులు వై.కేశవరెడ్డి అన్నారు. ఈ నెల 14న బాలల దినోత్సవం, చాచా నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో పల్నాడు చెస్ అకాడమీ సహకారంతో మాచర్ల నియోజకవర్గస్థాయి చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వాసవీక్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పోలూరి నరసింహారావు, కేశవరెడ్డి మాట్లాడుతూ చెస్ పోటీల వల్ల విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుంటారన్నారు. చెస్ ఆడటం వల్ల విద్యార్థుల్లో మేధోసంపత్తి పెరుగుతుందనీ, మానసికంగా విద్యార్థులు దృఢంగా ఉంటారన్నారు. చెస్ పోటీలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతాయన్నారు. గెలుపొందిన విజేతలకు ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, రంగా చెన్నకేశవరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు పందిరి నరసింహారావు, మేడం నాగేశ్వరరావు, తిరివీధుల వెంకట నాగేశ్వరరావు, చుండూరు సత్యనారాయణ, కోచ్ కిరణ్, జర్నలిస్టు పాపారావు, చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి, ఈఎన్టీ వైద్యశిబిరానికి విశేష స్పందన

**మాచర్ల, నవంబరు 10 ప్రభాతవార్త:**



నరసరావుపేట ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పెద్దకాకాని శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన కంటి, చెవి, ముక్కు, గొంతు వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిథులుగా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, యనమల కేశవరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై వైద్యభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పేదలకు ఈ శిబిరాల వల్ల మేలు జరుగుతుందన్నారు. ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. వైద్యశిబిరంలో 536 మందికి కంటి, ఈఎన్టీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 266 మందిని కంటి శుక్లాల ఆపరేషన్కు రిఫర్ చేశారు. ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా క్యాంపులు నిర్వహించి 2167 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లను షేక్ దాదాసాహెబ్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, షేక్ నాగూర్బాషా, ఈఎన్టీ డాక్టర్ వశీంమీరా, ఈశ్వర్ కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నసీమ, షేక్ జానీబాషా, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్డీసీ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

**విజయపురిసౌత్, నవంబరు 10 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక పుష్కరఘాట్ వద్ద శ్రమదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కాలేజీలో చదువుతోపాటు శ్రమదానం చేయడం ఒక పాత్రగా భావించి సందర్శకులు ఎక్కువగా వచ్చే కృష్ణా పుష్కరఘాట్ వద్ద ముళ్లకంపలు, చెత్తాచెదారాన్ని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తొలగించారు. ఘాట్కు వెళ్లే దారిలో ముళ్లపొదలను, చెత్తను తొలగించి శుభ్రపరిచారు. అంతేకాకుండా స్థానికులకు, చిరువ్యాపా రులకు, ఘాట్లో స్నానం చేసే వారికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు సందర్శకులు, స్థానిక ప్రజలు వలంటీర్లు చేస్తున్న సేవలను కొనియాడి ప్రశంసించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్కే మొహమ్మద్ బాష, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల భర్తీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం : టిడిపి

**నకరికల్లు, నవంబర్ 10, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిననామినేటెడ్ పోస్టుల భర్తీతో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అ న్నారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని సియం చంద్రబాబు గుర్తించటం జరిగిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇబ్బందులు ఉన్న ధైర్యంగా పార్టీ అభివృద్ధికి నాయ కులతో పాటు గ్రామ స్థాయిలోని అనేకమంది కార్యకర్తలు ఎంతో అండగా నిలిచారని గుర్తు చేసారు. అటువంటి వారితో పాటు అనేక సామాజిక వర్గాల వారు ఆయా నియోజకవర్గాల్లో నిర్వహించిన కార్యక్రమాలను గుర్తు పెట్టుకుని నామినేటెడ్ పోస్టులు అందించారని తెలిపారు. మొత్తం 59సామాజిక వర్గాల కార్పొరేషన్లకు ఛైర్మన్లు ప్రకటించటం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు క్యాబినెట్ ర్యాంకుతో ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును నియమించటం సంతోషంగా ఉంద న్నారు. పల్నాడు జిల్లాకు సంబంధించి రాష్ట్ర గ్రంథలయ ఛైర్మన్గా గోనుగుంట్ల కోటేశ్వరరావును నియమించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. గత వైకాపా పాలనలో వేధింపులకు గురైన వారికి గౌరవం ఇచ్చి పదవులు కేటాయించటం ద్వారా సియం చంద్ర బాబు పార్టీ క్యాడర్కు మంచి సందేశం పంపటం జరిగిందన్నారు. పదవులు లభించిన వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలిపి భవిష్యత్లో పార్టీ పటిష్ఠతకు వారు కృషి చేసి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.

## డిప్యూటీ సిఎం ను కలసిన ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,నవంబర్ 10,ప్రభాతవార్త :**



స్థానిక నగరంపాలెంలోని అరణ్యభవన్లో జరిగిన అటవీ అమరవీరుల సంస్మరణ సభకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ కి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి.

## డాక్టర్ రామలింగారెడ్డి కంటి వైద్యశాల ఉచిత వైద్యసేవలు అభినందనీయం : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సి విజన్ హాస్పటల్ ఉచిత కంటి వైద్యసేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా ప్రెస్క్లబ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన శిబిరానికి ఆయన హాజరై హాస్పటల్ వైద్యులు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ చెంచిరెడ్డి, వారి సిబ్బందిని అభినందించారు. పల్నాడు జిల్లాలో ప్రముఖ కంటి వైద్య నిపుణులుగా దశాబ్దాలుగా సేవలందిస్తున్న డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక విషయాలను వార్తల రూపంలో జర్నలిస్టులు సమాజానికి అందిస్తున్నారని తెలిపారు. తమ ఆరోగ్య పరిస్థితులను, కుటుంబసభ్యులను పట్టించుకోకుండా విధి నిర్వహణలో జర్నలిస్టులు ఒత్తిడిలో ఉంటారని తెలిపారు. వారికి బిపి, షుగర్ వంటి వాటితో పాటు కంటి చూపు సమస్యలు త్వరగా రావడం జరుగుతుందన్నారు. అందువలన ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన వారి ఆరోగ్యాలను కాపాడుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రెస్క్లబ్ నాయకులు టీవీ-9 ప్రసాద్, సాక్షి రమణారెడ్డి, వార్త జగన్మోహన్రెడ్డి, ఐ న్యూస్ నాగరాజు తదితరులను మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## విజయవంతమైన అమూల్య నర్సింగ్హోమ్ ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



అమూల్య నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆదివారం ముటుకూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ చదలవాడ ఆదిత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జూలకంటి గౌతమ్రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ప్రతి గ్రామానికి వైద్యసేవలను తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్నటువంటి హాస్పటల్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లా, ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల నుండి ప్రజలకు ఆర్థోపెడిక్ విభాగంలో అధునాతన వైద్యసేవలను అందించడం సంతోషంగా ఉందన్నారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్బాబు ఆధ్వర్యంలో దశాబ్దాలుగా వైద్యసేవలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. వెనుకబడిన పల్నాడు జిల్లాలో ఆర్థోపెడిక్ విభాగంలో అత్యాధునిక వైద్య పరికరాలు, ల్యాబ్, శస్త్ర చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు సేవ చేయడం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు స్ఫూర్తితో తమకు అలవాటుగా మారిందని డాక్టర్ చదలవాడ ఆదిత్య ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీకేర్ హాస్పటల్స్లో డయాబేటిక్ హెల్త్కార్డు వైద్యసేవలు

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని వినుకొండరోడ్డులో ఉన్నటువంటి శ్రీకేర్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో డయాబేటిక్ హెల్త్కార్డును ప్రవేశపెట్టినట్లు హాస్పటల్ ఎం.డి. డాక్టర్ గడ్డం శ్రీకాంత్రెడ్డి ఆదివారం తెలియజేశారు. డయాబేటిక్ హెల్త్కార్డు అతి తక్కువ వ్యయంతో కేవలం రూ.2499లతో అందిస్తున్నట్లు తెలియజేశారు. నవంబర్ 13,14,15 తేదీలలో హెల్త్కార్డును అందిస్తున్నట్లు తెలియజేశారు. అత్యాధునిక సౌకర్యాలతో అనుభవం కలిగిన నిపుణులతో అన్ని విభాగాల ఆరోగ్య అవసరాలకు శ్రీకేర్ హాస్పటల్ కేంద్రంగా ఉందన్నారు. డయాబేటిక్ హెల్త్కార్డుతో 12 నెలల వ్యవధిలో అనేక ప్రయోజనాలు ఉన్నాయని డాక్టర్ శ్రీకాంత్రెడ్డి తెలిపారు. 18 ఉచిత కన్సల్టేషన్స్ మొదటి, ఆరవ నెలలో ఉచితంగా ఎఫ్బిఎస్, పిపిబిఎస్, హెచ్బిఏ1సి, టోటల్ కొలస్ట్రాల్, ఎస్ఆర్ క్రియాటిన్, సియుఈ సేవలు అందిస్తామన్నారు. అదే విధంగా ప్రతి నెల ఉచితంగా ఎఫ్బిఎస్, పిపిబిఎస్ ఉచితంగా చూడటం జరుగుతుందన్నారు. ఫార్మసీ మీద 15 శాతం డిస్కౌంట్, ల్యాబ్ పరీక్షలపై 10 శాతం, ఇన్పేషెంట్ వైద్యసేవలపై పది శాతం రాయితీని కార్డు ద్వారా అందించడం జరుగుతుందని ఎం.డి. డాక్టర్ గడ్డం శ్రీకాంత్రెడ్డి తెలియజేసి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న అఘోరి

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండకు అఘోరి (స్త్రీ) ఆదివారం వచ్చారు. కొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి దర్శనం కోసం అఘోరి వస్తున్నారనే సమాచారంతో భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున ఆమెను చూసేందుకు కొండకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలకు అఘోరి అభివాదం చేస్తూ స్వామివారి దర్శనాన్ని పూర్తి చేసుకున్నారు. ఆలయ అర్చకులు అఘోరికి స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం తాను పోరాటం చేస్తున్నానని తెలిపారు. హిందూ మతాన్ని కాపాడుకునేందుకు కుల,మతాలకు అతీతంగా ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మహాదేవుని ఆజ్ఞ మేరకు కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి దర్శనం అయ్యిందన్నారు. ఆడపిల్లలను అత్యాచారం చేసే వారిని నడిరోడ్డుపై శిక్షించాలని తీవ్ర వ్యాఖ్యలను చేశారు. అదే విధంగా స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలంటూ అఘోరి పేర్కొన్నారు.

## ఆహార వ్యవహారాల మార్పుల ద్వారానే మంచి ఆరోగ్యం సాధ్యం

**గుంటూరు కల్చరల్,నవంబర్ 10,ప్రభాతవార్త :**



ఆహార వ్యవహారాల మార్పుల ద్వారానే మంచి ఆరోగ్యం సాధ్యమని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ డైటీషియన్ ఆర్.బిక్షపతి అన్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ సమయ పాలన పాటిస్తూ ఆహారాన్ని తీసుకుంటే చాలావరకు అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు.సంస్థ సభ్యులు అడిగిన ఆహారమే ఔషధం అనే అంశంపై అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా అవగాహన సంస్థ సభ్యులు డైటీషియన్ భిక్షపతిని ఘనంగా సత్కరించారు.సమావేశానికి కోఆర్డినేటర్ టివి సాయిరామ్ వ్యవహరించగా డాక్టర్ రాఘవి,ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు శంకర్రెడ్డి,వాణిజ్యవేత్త బాదం బసవగుప్త,జనవిజ్ఞాన వేదిక నాయకులు చలమారెడ్డి తదితరులు ప్రసంగించారు.

## ఘనంగా కాపు కార్తీక వన సమారాధన

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ ట్రస్ట్ కాపు అన్నదానసత్రంలో ఆదివారం ఘనంగా సామాజికవర్గ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబులు హాజరయ్యారు. అదే విధంగా సామాజికవర్గ పెద్దలు రాయల శ్రీనివాసరావు, బచ్చున శంకర్, మాజీ కౌన్సిలర్ కొవ్వూరి బాబు, అల్లంశెట్టి మోహన్రావు, బెల్లంకొండ అనీల్, పిచ్చయ్య మేస్త్రీ, ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు కాపు సామాజికవర్గం తన గెలుపులో కీలకపాత్ర పోషించిందని తెలియజేశారు. సత్రంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా కాపుసత్రం 25వ రజతోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకృష్ణదేవరాయలు పరిపాలనదక్షుడు అని తెలిపారు. అన్ని రంగాలను ప్రోత్సహించి గొప్ప రాజుగా నిలిచారన్నారు. ముఖ్యంగా దేవాలయాల అభివృద్ధిలో ఆయన చూపిన ప్రత్యేక శ్రద్ధ వలన ప్రపంచ స్థాయిలోనే దేశానికి గొప్ప పేరు వచ్చిందన్నారు. ప్రజాపాలనలో రాజులకే రారాజుగా శ్రీకృష్ణదేవరాయలు నిలిచారన్నారు. దేశభాషలందు తెలుగులెస్స అంటూ తెలుగువారి గొప్పతనాన్ని చాటి చెప్పారన్నారు. అటువంటి రాజు వారసులుగా కాపులు ముందుకు వెళ్ళాలని తెలిపారు. వారి ఆదర్శాలను, ఆశయాలను భవిష్యత్తుతరాలకు అందించే బాధ్యత కాపుసోదరులపై ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు.

## మ్యాక్సికేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో అత్యాధునిక ల్యాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు

**నరసరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మ్యాక్సి కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ జనరల్, ల్యాప్రోస్కోపిక్ విభాగంలో అత్యాధునిక శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని డాక్టర్ వై.శివప్రదీప్ తెలిపారు. ఆదివారం స్థానిక వైద్యశాలలో ఆయన మాట్లాడారు. తమ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ, ఇహెచ్ఎస్ ద్వారా నగదు రహిత ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ల ద్వారా ఉచిత ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా పిత్తాశయంలో రాళ్లు, ఎర్నియా ఇబ్బందులకు వైద్య చికిత్సను మెరుగ్గా అందిస్తున్నామన్నారు. పూర్తిగా అడ్వాన్స్డ్ టెక్నాలజీతో ఆధునిక పరికరాలతో ఎంతో అనుభవం ఉన్న వైద్య సిబ్బందితో మ్యాక్సి కేర్ సాయి తిరుమల హాస్పటల్ వైద్యసేవలను కొనసాగిస్తుందన్నారు. పల్నాడు జిల్లా వైద్యరంగంలో మ్యాక్సి కేర్ సాయితిరుమల హాస్పటల్ను ఆదరిస్తున్న ప్రజలకు ఈ సందర్భంగా డాక్టర్ వై.శివప్రదీప్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాకాని శివయ్య సన్నిధిలో భక్తుల సందడి

**పెదకాకాని, నవంబర్ 10,ప్రభాతవార్త:**



శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో కార్తీకమాస రెండువ ఆదివారము వేకువజామున భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీకమాస స్నానమాచరించి అత్యంత భక్తిశద్ధలతో శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణములో భక్తులు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన ప్రదేశములో కార్తీక దీపారాధనలు చేసినారు.దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూలైనులు ద్వారా త్వరగా దర్శనము,శ్రీస్వామివారికి అభిషేకములు జరిపించుకున్నారు.క్యూలైనలు నందు భక్తులకు ఉచితముగా పాలు,మజ్జిగ,త్రాగునీరు అందించారు.శ్రీస్వామి వారి నిత్యఅన్నప్రసాద భవనము నందు భక్తులకు శ్రీ స్వామివారి అన్నప్రసాదము స్వీకరించినారు.వివిధ సేవా రుసుములు,ప్రసాదము విక్రయము అన్నప్రసాదము విక్రయము అన్నప్రసాద విరాళములు ద్వారా రూ.6,00,000 లు పై చిలుకు అదాయం వచ్చినట్టు ఉపకమీషనర్ కె.బి.శ్రీనివాసరావు తెలిపారు.

## జిఎంసీ ఆదాయానికి గండికొడితే చర్యలు తప్పవు

**గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 10,ప్రభాతవార్త :**



నగరపాలక సంస్థ పరిధిలోని జిఎంసి కి సంబంధించిన మార్కెట్లు,సైకిల్స్టాండ్లు,మరుగుదొడ్లు,సండ్రిస్ మార్కెట్లులో ఆశీలను నగరపాలకసంస్థ సిబ్బందికి మాత్రమే చెల్లించి రశీదు పొందాలని,దళారులు వసూళ్ళకు వస్తే నేరుగా నగరపాలక సంస్థకాల్ సెంటర్కి (0863-2345103)కాల్చేసి ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,పిర్యాదిదారులు వివరాలు గోప్యంగా ఉంచుతామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎంసీ కి చెందిన వివిధ మార్కెట్లు,సైకిల్ స్టాండ్లు,మరుగుదొడ్ల వద్దనుండి ఆశీలు వసూళ్ళకు గతంలో పాటదార్లు గడువు ముగిసినందున,నూతనంగా టెండర్ కం ఓపెన్ ఆక్షన్ ఆమోదం కోసం జిఎంసీ స్థాయి సంఘానికి పంపామన్నారు. ఆమోదం వచ్చేవరకు జిఎంసీ సిబ్బందే డిపార్ట్మెంట్ వసూళ్ళు చేస్తున్నారన్నారు. కావున నగరంలోని నగరపాలకసంస్థకు ఆశీలు చెల్లించేవారు కేవలం నగరపాలకసంస్థ ఐడికార్డుతో జిఎంసి అధికృత రశీదు అందించే వారికే ఆశీలు ఇవ్వాలన్నారు.జిఎంసి కి చెందిన కొల్లి శారద హోల్సేల్ కూరగాయల మార్కెట్,పివికే నాయుడు కూరగాయాల మార్కెట్,పాలాస్పత్రి వద్ద కూరగాయల మార్కెట్,అరండల్పేట 1వ లైనులోని పచ్చగడ్డి మార్కెట్,సండ్రీస్ మార్కెట్ వ్యాపారుల నుంచి పివికే నాయుడు మార్కెట్ ఉత్తర,దక్షిణ వైపు పెన్సింగ్లో వెన్లాక్ మార్కెట్ లో సైకిల్స్టాండ్ లు గాంధీపార్కు వద్ద,విజ్ఞాన మందిరం రోడ్డులోని,తహసీల్దార్ కార్యాలయం వద్ద,పాలాసుపత్రి వద్ద,నాజ్ సెంటర్ వద్ద ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ రుసుములను జీఎంసి సిబ్బందే వసూళ్ళు చేస్తున్నారని,ఏ విధమైన దళారులకు ఆశీలు చెల్లించవద్దని కమీషనర్ తెలిపారు.నగరపాలక సంస్థ ఆయా ప్రాంతాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో ఆడ్మిన్ కార్యదర్శులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసుకొని,నగరపాలక సంస్థ నిర్ధేశించిన రుసుమును వసూలు చేసి సంతకం చేసిన రశీదును అందించాలన్నారు.ఆశీలు వసూళ్ళపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి,రోజువారి వసూళ్ళ వివరాలను అందించాలన్నారు.డిప్యూటీ కమీషనర్ ఆశీలు వసూళ్ళపై క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

## సంగీతప్రియ హృదయాల్లో సదా చిరస్మరణీయుడు ఫిడేలు నాయుడు

**గుంటూరు కల్చరల్,నవంబర్ 10,ప్రభాతవార్త :**




అర్ధ శతాబ్ది పాటు సంగీతప్రియులను తన వాయోలిన్ కచేరీలతో అనిర్వచనీయమైన ఆనందాన్ని చేకూర్చి అనేకానేక బిరుదులు అఖండ సన్మానాలు పొందిన ద్వారం వెంకటస్వామి నాయుడు సదా చిరస్మరణీయుడని అవగాహన సంస్థ మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో వాయులీన వైతాళికుడు ద్వారం వెంకటస్వామి నాయుడు జయంతి కార్యక్రమాన్ని గాయనీ గాయకులు సంగీత విద్వాంసులు నిర్వహించారు.కార్యక్రమంలో కళాసాధ అధ్యక్షులు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు శాస్త్రీయ సంగీతంలో ఎందరెందరో ఫిడేలు వాయిద్యాన్ని చేతబట్టినా భారతదేశమంతటికి ఒకే ఒక్కరికి ఫిడేలు నాయుడు అనే పేరు లభించటం ఆంధ్రులకు గర్వకారణమన్నారు.సంగీత విద్వాంసులు వి.ఎస్.ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ద్వారం వెంకటస్వామి నాయుడు వయోలిన్ వాయిస్తే పంచగమకాలు వినిపిస్తూఉంటే రవ్వపొడి ప్రత్యేకంగా శ్రావ్యంగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో విజయ్కుమార్,దర్శకుడు జయకుమార్,వెంకాయమ్మ,వివిరావులు నివాళులర్పించారు.

## ప్రధాన న్యాయమూర్తికి అవగాహన సంస్థ అభినందన

**గుంటూరు కల్చరల్,నవంబర్ 10,ప్రభాతవార్త :**

న్యాయవాదిగా,న్యాయమూర్తిగా సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా ఏపదవిని నిర్వహించిన ఏ విషయంలోను రాజీ పడకుండా రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రధానకర్తవ్యంగా పనిచేసిన జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అభినందనీయుడని ఆయనిచ్చిన తీర్పులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు వెంటనే నిలిపివేయాలంటూ ఆయన ఇచ్చిన తీర్పులు ప్రధాన రాజకీయ పార్టీలకు ఇబ్బంది కలిగించినా లెక్కచేయలేదని అవగాహన సంస్థ పేర్కొంది.ఇంత నిక్కచ్చిగా మాట్లాడిన భారతప్రధాన న్యాయమూర్తులు ఎవరూ లేరని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.

## ఘనంగా జరిగిన మేడ్ రాష్ట్ర 7వ మహాసభ

**గుంటూరు కల్చరల్,నవంబర్ 10,ప్రభాతవార్త :**



ఏపి మేడ్ రాష్ట్ర 7వ మహాసభ ఆంధ్రక్రైస్తవ కళాశాలలోని జేడిశీలం హాల్లో ఘనంగా నిర్వహించారు.మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్బాబు మాట్లాడుతూ మేడ్ గత 7ఏండ్లుగా దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంచి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగటమే కాకుండా సమయం వచ్చిన ప్రతిసారి చాలా గొప్పగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందువరుసలో ఉండటం అభినందనీయమన్నారు.రానున్న రోజుల్లో ఇంకా సంస్థ పురోగతికి దళిత ఉద్యోగుల ప్రగతికి పాటుపడాలని,అదే సమయంలో దళిత ఉద్యోగుల సంక్షేమం కోసం తనవంతు సహాయ సహకారాలు మేడ్కు ఉంటుందన్నారు.మరో అతిధి లీడ్క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ గత 40ఏండ్లుగా దళిత ఉద్యమంలో పనిచేసిన అనుభవంతో మేడ్ను ఎంతో విజయవంతంగా నడపగలుగుతున్నారన్నారు.అనంతరం మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ గత 7సంవత్సరాలుగా దళిత ఉద్యోగల సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళికాబద్దంగా పనిచేస్తున్న మేడ్ రాష్ట్రంలో 26జిల్లాల్లో ఉనికి కలిగి ఉందన్నారు.2024లో నీట్ లో ప్రతిభ కనబరిచిన 6గురు విద్యార్థులను అభినందించి సన్మానం చేశారు. కార్యక్రమంలో మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్సుందర్,ప్రధానకార్యదర్శి పొనూన్నరు శామ్యూల్ జోబ్,జిల్లా అధ్యక్షులు జయరాజు, గద్దల రామదాసు,కండెల్లి వెంకట్,మంద సంగీతరావు,యేండ్లూరి చిట్టిబాబు వినుకొండ రాజారావు,చిరువెళ్ళ కృపావతి,రవీంద్రబాబు,పినపాటి ప్రమీల,భైరపోగు బెన్నేమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులు డాక్టర్ దివి హరిప్రసాద్ చిరస్మరణీయులు

**గుంటూరు కల్చరల్, నవంబర్ 10, ప్రభాతవార్త :**



స్థానికంగా ఎన్నో సంవత్సరాలుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులుగా పనిచేస్తూ అనేక వైద్య శిబిరాలు నిర్వహిస్తు అందరి అభిమానం పొందిన డాక్టర్ దివి హరిప్రసాద్ చిరస్మరణీయులని అవగాహన ఆరోగ్యసభ బృంద సభ్యులు నివాళులర్పించారు.ఇటీవల మరణించిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ దివి హరిప్రసాద్ సంస్మరణ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల్లో చాలాకాలం సీనియర్ మెడికల్ఆఫీసర్గా పనిచేసి అవిశ్రాంతంగా సేవలందించిన ధన్యజీవి హరిప్రసాద్ అన్నారు.ఆరోగ్యభారతీ ద్వారా స్కూల్ హెల్త్ ప్రోగ్రాముల నిర్వహణ,సేవాభారతి అధ్యక్షుడిగా,కార్యదర్శిగా వందలాది ఉచిత ఆయుర్వేద శిబిరాలు నిర్వహించారన్నారు.డాక్టర్ దివి హరిప్రసాద్ చిత్రపటానికి సంస్థ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు జైహింద్ గురూజీ,విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివమ్,రాఘవరావు,జోస్విన్,సత్యనారాయణ లు డాక్టర్ హరిప్రసాద్ కు నివాళులర్పించారు.

## ఎఈయల్సి చర్చీలో స్త్రీల ర్యాలీ పండుగ ఆరాధన

**దుర్గి, నవంబర్ 10, ప్రభాతవార్త :**

దుర్గి ఎఈయల్సి చర్చిలో ఆదివారం స్త్రీల ర్యాలీ పండుగ ఆరాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫాస్టర్ రెవ.డేగల యోహాను మాట్లాడుతూ ఏయోవా నందు భయభ్రతులు కలిగిన స్త్రీలు కొనియాడబడుదరన్నారు. పవిత్ర బైబిల్ గ్రంథంలోని ప్రముఖ స్త్రీల జీవిత గాధల గురించి ప్రబోధించారు. మహిళలు దేవునియెడల విశ్వాసం కలిగి జీవించాలన్నారు. కార్యక్రమంలో చాట్ల రాజకుమారిజక్రయ్య, డేగల లతాయోహాను, బొల్లెదుల సువార్చ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నేతలందరూ పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టిపెట్టాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్10,ప్రభాతవార్త:**



గ్రాడ్యుయేట్ శాసనమండలి సభ్యత్వనమోదును నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతంగా చేపట్టారని శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం తన నివాసంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభినందించారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదుపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు రానున్న 10రోజులు అవిశ్రాంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, సభ్యత్వం తీసుకున్నవారికి పార్టీ అందించే ప్రయోజనాలను ఇంటింటికి తిరిగి వివరించి, పెద్దఎత్తున సభ్యత్వాలను పూర్తిచేయాలని నేతలకు ప్రత్తిపాటి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేవిధంగా పార్టీ శ్రేణులు పనిచేసి, సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో మన నియోజకవర్గాన్ని అగ్రభాగంలో నిలపాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ పరిశీలకురాలు ఉషారాణి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఎస్ఎస్ సుభాని, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్10,ప్రభాతవార్త:**



పురుషోత్తమపట్నంలోని ఉసిరితోటనందు కార్తీకమాసం సందర్భంగా పలు సంఘాలు విడివిడిగా ఏర్పాటుచేసిన వనసమారాధన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉసిరితోటలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణస్వామి వ్రతపూజా కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, దామిశెట్టి నాగేంద్రం, మురికిపూడి ప్రసాద్, పొత్తూరి బ్రహ్మానందం, చేవూరి కృష్ణమూర్తి, గుర్రం సాంబశివరావు, రాచుమల్లు సూర్యారావు,మద్ది వెంకట అప్పారావు తదితరులు ప్రత్తిపాటిని సత్కరించారు. అదేవిధంగా పట్టణానికి చెందిన టెక్స్‌టైల్ డీలర్స్ అసోసియేషన్ మరియు షటిల్ బ్యాడ్మింటన్ కుటుంబసభ్యులు ఏర్పాటుచేసిన వనసమారాధన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సంఘ నాయకులు కొంజేటి వెంకటరత్నం,కొత్త కోటేశ్వరరావు,టిడిపి మహిళా నాయులు అమరా రమాదేవి, టిడిపి మహిళా కౌన్సిలర్లు కూనల ప్రమీల, కనమర్లపూడి లక్ష్మీతిరుమల, కొత్తకుమారి, కొలిశెట్టి సతీష్, కనమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్టల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ బ్రాంచిని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,నవంబర్10,ప్రభాతవార్త:**

పట్టణంలో గాంధిపేటనందు నూతనంగా ఏర్పాటుచేసిన క్రిష్టల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ 7వ బ్రాంచిని ఆదివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. కన్సల్టెన్సీ ఏర్పాటుచేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియచేశారు.

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు కడపదర్గా ఉత్సవాల ఆహ్వానపత్రికను అందించిన సభ్యులు

**చిలకలూరిపేట,నవంబర్10,ప్రభాతవార్త:**



కడపలో ఈనెల 16వ తేదినుంచి 20వ తేదివరకు అమీన్‌పీర్ దర్గా ఉరసు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి హజరత్‌ఖ్వాజా సయ్యద్‌షా ఆదేశాలమేరకు వారి శిష్యబృందం ఆదివారం పట్టణంలోని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నివాసానికి వచ్చి ఉరుసు ఉత్సవాల ఆహ్వానపత్రికను అందచేసి తప్పనిసరిగా ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

## జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం ప్రజాతీర్పును అగౌరపరచడమే

### : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,నవంబర్10,ప్రభాతవార్త:**



ప్రతిపక్ష హోదా ఇవ్వడంలేదని, మాట్లాడే అవకాశం ఉండదని కుంటిసాకులు చెపుతూ ప్రజాతీర్పును గౌరవించకుండా అసెంబ్లీకి వెళ్లడం లేదని నిర్లజ్జగా వైసిపి అధినేత జగన్ ప్రకటించడం అప్రజాస్వామకమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు2014-2019కాలంలోకూడా జగన్ అదే తప్పుచేశారని గుర్తుచేశారు.ఎమ్మెల్యేలుగా ఉన్నవారికి కొన్ని భాధ్యతలు ఉంటాయని అన్నారు. చట్టసభ సభ్యుడిగా ప్రజలు ఎందుకు ఎన్నుకున్నారంటే చట్టసభలకు వెళ్లి చట్టాలు చేసే ప్రక్రియలో పాలు పంచుకోవడానికి, ప్రజా సమస్యలపై చర్చించడానికేనని, తమకేదో అక్కడ మైక్ ఇవ్వరని చెప్పి ఎగ్గొడితే అది ప్రజాద్రోహం అవుతుందన్నారు. అసలు అసెంబ్లీకి వెళ్లని వారికి ఒక ఎమ్మెల్యే పదవితో పనేంటి అని ప్రశ్నించారు. వైసిపి ఎమ్మెల్యేలందరూ రాజీనామాలు చేసి మీడియా ముందు మాట్లాడుకోవచ్చుకదా అని ఎద్దేవా చేశారు. ఇటువంటి వారికి ఎమ్మెల్యే పదవులు అవసరం లేదన్నారు. అసెంబ్లీలో పోరాడకుండా రోడ్లమీద డ్రామాలు చేస్తే అది పోరాటం ఏలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.

## ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి వనసమారాధన కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్,నవంబర్10,ప్రభాతవార్త:**




ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఆదిత్య బ్రాహ్మణ సమితి నూతన ప్రాంగణంలో ఆదివారం కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, పల్నాడు జిల్లా ప్లానింగ్ అధికారి జి శ్రీనివాసులు,రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షులు కె బలరామ్మూర్తి, ఆడిటర్ గబ్బిట బాలసుబ్రహ్మణ్యం, శనగల హనుమత్‌శాస్త్రి, వై రమేష్ బాబులు పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా సంఘ గౌరవాధ్యక్షులు చల్లా విజయ్‌కుమార్,అధ్యక్షులు ఏకా మారుతీ రామశర్మ, కార్యదర్శి పోలూరి రామచంద్రమౌళి,కోశాధికారి పావులూరి శేషగిరిరావు, సభ్యులు నాగమల్లేశ్వరరావు, కోనంకి పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులను సంఘసభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఇద్దరు పేద విద్యార్దులకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించిన రోటరీ డైరక్టర్లు

**చిలకలూరిపేట, ప్రభాతవార్త**



చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఇద్దరు పేద విద్యార్దులకు వారి చదువు నిమిత్తం రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు కారుమంచి శివరావు, కాపు వెంకట్రావులు ఒక్కొక్క విద్యార్ధికి రూ25వేల వంతున ఇద్దరు విద్యార్థులకు రూ50వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరి ఇన్‌చార్జి అధ్యక్షులు ఆలేటి ప్రసాదరావు, కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్, రోటరీ డైరక్టర్లు డాక్టర్ పివి సుబ్బారావు, మానం శ్రీనివాసరావు, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, గల్లా సాంబశివరావు, సితార్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు యం చంద్రశేఖరరావులు పాల్గొన్నారు. అదేవిధంగా ఒక విద్యార్ధినికి సైకిల్ అందచేశారు.

## ఘనంగా నాగవయ్య స్వామి ప్రతిష్ఠా మహోత్సవం

**అమరావతి, నవంబర్ 10 ప్రభాతవార్త :**



మండలంలోని ధరణికోట జగనన్న కాలనీ వద్ద ఆదివారం నాగవయ్య స్వామి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం షేక్.గాలిబ్బి జయతున్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మహిళా భక్తులు స్వామివారికి పొంగళ్ళు పొంగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రతి మంగళవారం, ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలసపాడు సత్యనారాయణ మాస్టర్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**



స్వర్ణపురి పట్టణానికి టెంపుల్‌సిటియని, దక్షిణ కాశీ అనే పేర్లు ఉండడంతో పట్టణంలో అనేక దేవాలయాలకు నిలయమవడంతో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తుల తాకిడి పెరిగింది. పట్టణంలోని అన్నీ దేవాలయాలు భక్తులతో, పర్యాటకులతో కిక్కిరిపోయాయి. జిల్లా నలుమూలల నుంచి సముద్ర స్నానాలు ఆచరించేందుకు బాపట్ల జిల్లా సూర్యలంకకు వెళతారు. మార్గ మధ్యలో ఉన్న స్వర్ణపురి పట్టణంలోని అతిపురాతన దేవాలయం సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేస్వామివార్ల దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దశావతారాల దేవాలయం, స్వర్ణ వేంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం,ఈ ప్రాంగణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయం, శ్రీ కోదండ రామాలయం తదితర దేవాలయాలను భక్తులు, పర్యాటకులు సందర్శించి స్వామివార్లను దర్శించుకుంటారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామికి తిరునామాన్ని తిరుమలలో మాదిరిగా పచ్చకర్పూరంతో తీర్చిదిద్దారు. దేవాలయ ప్రవేశ ద్వారం నుంచే గప్పుమని పచ్చకర్పూరపు పొడి సువాసన భక్తులను పరవశింప చేస్తుంది. ఆయా దేవాలయాల్లో కమిటి సభ్యులు, కార్యనిర్వహణాధికారులు భక్తులు ఏర్పాట్లు చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**



పట్టణంలోని ముబారక్ నగర్‌కు చెందిన పఠాన్ అయూబ్‌ఖాన్ కుమార్తె వైద్యం నిమిత్తం ముస్లీం యూత్ సభ్యులు స్పందించారు. అందుకు సంబంధించి దాతల సహకారంతో సమకూర్చిన రూ.33వేలు, ఎపిజె అబ్దుల్ కలామ్ షాదీఖానా నిధుల నుంచి మరో రూ.5వేలు మొత్తం రూ.38వేలు ఆ కుటుంబానికి అందజేశారు. పేద ముస్లీంల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి ముస్లీం యూత్ సభ్యులు సహాయసహకారాలు అందించేందుకు ఎప్పుడూ సిద్దంగా ఉంటారని పలువురు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, న్యాయవాది మగ్బుల్‌బేగ్, మెమన్ బాషా ముస్లీం యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు కాలువల్లో చెత్తా చెదారాలు పడవేయవద్దు

### - మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు

**పొన్నూరు, నవంబర్ 10,ప్రభాతవార్త:**



వ్యాపారస్తులు కాలువల్లో చెత్తా చెదారాలను పడవేస్తున్నారని, ఆ విధంగా చేస్తే జరిమానాలు విధించాల్సి ఉంటుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఎస్పీపీరోడ్డులోని కాలువల్లో సిల్ట్‌ను తొలగించే పనులను కమిషనర్ పర్యవేక్షించారు. కాలువలను పూర్తిగా మూసివేసేవిధంగా నాపరాళ్ళలతో, స్లాబ్‌తో కప్పివేస్తే కాలువల్లోని సిల్ట్‌ను ఏవిధంగా తీయాలని వ్యాపారస్తులను ప్రశ్నించారు. కాలువల మీద నున్న బండలను తొలగించి సిల్ట్ తీయించారు. పట్టణాన్ని సుందరంగా ఉంచేందుకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. పట్టణ పౌరులందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు.దోమల నివారణకు గతంలో దోమలపై దండయాత్ర మాదిరిగానే ప్రస్తుతం దోమలపై అగ్నియాత్ర అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామన్నారు. దీని ద్వార సత్ఫలితాలను రాబడుతున్నట్లు చెప్పారు. కమిషనర్ వెంట పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా తదితరులున్నారు.

## కార్తీకవనసమారాధనకు హాజరైన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం కోటప్పకొండ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ ట్రస్ట్ కాపు అన్నదాన సత్రంలో జరిగిన కార్తీక వనసమారాధనకు హాజరయ్యారు. అదే విధంగా ముప్పాళ్ళ మండలంలో సాయిబాబా మందిరంలో జరిగిన ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక వనసమారాధన మంచి కార్యక్రమం అన్నారు. ప్రతి ఏడాది సాంప్రదాయంగా అన్నివర్గాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషమన్నారు. ఐక్యతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ప్రజలందరూ త్రికోటేశ్వరస్వామి ఆశీస్సులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను కాపు సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆయా సామాజికవర్గాల నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న డాక్టర్ వై.రమాప్రభ దీక్షితార్ కృతి మీమాంస : సోదాహరణాత్మక కచేరి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 10,ప్రభాతవార్త :**



స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై గాయత్రి మహిళా సంగీత సమ్మండలి అధ్యక్షులు డాక్టర్ పి.విజయ ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణిల ఆధ్వర్యంలో ముత్తు స్వామి దీక్షితుల వారి ఆరాధనా సంగీత మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్రాంత లెక్చరర్,గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్,సంగీత బ్రహ్మ కేవి బ్రహ్మానందం పాల్గొన్నారు.కార్యక్రమాలను రేడియాలజిస్టు డాక్టర్‌సుజాత,అతిధులు పాలకమండలి వారు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం డాక్టర్ వై. రమాప్రభ దీక్షితార్ కృతి మీమాంస - సోదాహరణాత్మక సంగతీ కచేరి జరిగింది. అనేక ముత్తుస్వామి దీక్షితార్ కృతులకు సోదాహరణాత్మక వివరణ ఇస్తూ శ్రావ్యంగా గానంచేశారు.వీరికి వయోలిన్ పై ఎన్.వి.ఎస్.ఎల్.ప్రసన్న విశాఖపట్నం ,మృదంగం పై బీరక సురేష్‌బాబు,గుంటూరు,మోరి సంగ్‌పై టి.లక్ష్మీశంకర్,ఏలూరు చక్కటి సహకారాన్ని అందించారు.అనంతరం ఉపాధ్యక్షులు డాక్టర్‌రాజరాజేశ్వరీ,పి.లలితాదేవి,కార్యదర్శి ఏ.మంగా దేవి, ఉప కార్యదర్శి ఎం.మాధవీకృష్ణల ఆధ్వర్యంలో కళాకారులను అతిధులను ఘనంగా సత్కరించారు.

## కుక్కలు బాబోయ్ వీధికుక్కలు

### - వైద్యశాలకు క్యూ కడుతున్న సునక బాధితులు

**తెనాలి, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



కుక్కలు సైర్వ విహారంతో పాటు ఇష్టానుసారంగా కుక్కలు చేసే దాడులకు గాయాలపాలై వైద్య సేవల కోసం ప్రభుత్వ వైద్యశాలకు బాధితులు బారులు తీరుతున్నారు. తాజాగా ఆదివారం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు కుక్కలు కరవడం వల్ల గాయాలతో ఎనిమిది మంది వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారు. పిచ్చికుక్క కరవడం గాయాలతో వైద్యశాలకు రావడం పరిపాటి. అందుకు భిన్నంగా ప్రతి వార్డులోను కుక్కల సంఖ్య పెరిగి, వీధికుక్కలు రెచ్చిపోతున్న క్రమంలో వివిధ ప్రాంతాల్లో వృద్ధులు, పిల్లలపై దాడులు చేస్తున్నాయి. పట్టణ పరిధిలో ప్రతీ వార్డులోను కుక్కల సమస్య ప్రజలకు ఇబ్బందిగా మారిందనే చెప్పాలి. పట్టణ, పరిసర ప్రాంతాల పరిధిలో బాలాజీరావుపేట, యడ్ల లింగయ్య కాలనీ, గంగానమ్మపేట, కఠెవరం, వలివేరు ప్రాంతాల నుండి కుక్కలు చేసిన గాయాలకు వైద్యం చేయించుకునేందుకు పిచ్చయ్య, రామకృష్ణ, రాజశేఖర్, పద్మావతి, శివమ్మ, సాంబ్రాజ్యంతో పాటుగా షణ్ముఖ అనే మూడు సంవత్సరాల బాలుడు ప్రేజి అనే బాలిక సైతం కుక్కల కారణంగా తీవ్రగాయాలై స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఒక్కసారిగా ఎనిమిది మంది కుక్క కాటు గాయాలతో వైద్య సేవలకు వచ్చారు. ఈ విషయంలో పట్టణంలో ఆ నోట, ఈనోట పది మందికి తెలియడంతో కుక్కల కారణంగా ఇబ్బందులు పడుతున్న పట్టణవాసులలో కుక్కల సమస్య చర్చనీయాంశమైంది.



## కాపుల అభ్యున్నతి సంక్షేమమే లక్ష్యం

### - మంగళగిరి జాతీయ కాపు సంఘం కేంద్ర కార్యాలయం ప్రారంభం

**మంగళగిరి,నవంబర్ 10,ప్రభాతవార్త**



కాపుల అభ్యున్నతి సంక్షేమమే లక్ష్యంగా జాతీయ కాపు సంఘం పనిచేస్తుందని జాతీయ కాపు సంఘం జాతీయ అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు అన్నారు.మంగళగరి రత్నాలచెరువు బైపాస్ సర్వీస్‌రోడ్డు వద్ద జాతీయ కాపు సంఘం కేంద్ర కార్యాలయాన్ని మురళీకృష్ణ నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపుసంఘాలకు ప్రధాన వేదికగా కార్యాలయం నిలుస్తుందన్నారు.రాష్ట్రంలో బలమైన ఓటు కలిగిన కాపులు ఓటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని అన్నారు.కాపుల రిజర్వేషన్ పై కాపు సంఘాలను అన్నింటిని ఒక చోటకు తీసుకొచ్చి 7శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.కాపు కార్పొరేషన్‌కు 15వేల కోట్లు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని గుర్తుచేశారు.నిరుపేద కాపుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కాపు కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలన్నారు.అమరావతి రాజధానిలో కాపులకు 5ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు.కాపు సంఘం సభ్యత్వాలు ఇస్తున్నామని మురళీకృష్ణ నాయుడు తెలిపారు.రాజ్యాధికారంలోకి కాపులు ముందుకు వెళ్ళేందుకు తోడ్పాటు అందిస్తామని, ముద్రగడ క్రాంతి కి జనసేన రాజమండ్రి మేయర్ అభ్యర్ధిగా ఇవ్వాలని కోరారు.2029లో కాపుల రాజ్యాధికారం దిశగా జాతీయ కాపు సంగం పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం గౌరవాధ్యక్షులు తోట సాంబశివరావు,జాతీయ కాపుసంఘం మహిళా అధ్యక్షురాలు ముద్రగడ్డ క్రాంతి,ఆకుల జయసత్య,జనసేన నాయకులు కొండలరావు,యడ్ల సాయికృష్ణ,పోరుమామిళ్ళ ఈశ్వర్,కూనపురెడ్డి రమేష్,యర్రంశెట్టి అంజిబాబు,పిన్నిలి దామోదరావు,తిరుమల శెట్టి కొండలరావు,పొన్నూరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మద్ షరీఫ్‌కు క్యాబినేట్ హోదా పట్ల నిజాంబాబా హర్షం

**అమరావతి, నవంబరు 10, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పదవులు కేటాయింపులో శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్‌ను రాష్ట్ర ప్రభుత్వంలో మైనార్టీ వ్యవహారాల ప్రధాన సలహాదారుడుగా క్యాబినేట్ హోదా పదవిని కేటాయించడం పట్ల గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరీ బాబా ముబారక్ హో షరీఫ్‌భాయ్ అంటూ అభినందనలు తెలిపారు. ఈ దర్బార్‌లో నిర్వహిస్తున్న అన్న సంతర్పణ (లంగర్ షరీఫ్) ఈ నెల 7న ప్రముఖ చిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ పాటు ఎంఎ షరీఫ్‌ను కలిసినపుడు సృష్టికర్త దయామయుడు అల్లా శుభాశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వంలో గౌరవనీయమైన పదవి లభిస్తుందని నేను ఆకాంక్షిస్తూ అల్లాను వేడుకుంటూ దువా చేశానని దువా వేడుకోలును అల్లా ఆలకించి షరీఫ్‌కు క్యాబినేట్ హోదా పదవిని సిఎం చంద్రబాబు కేటాయించడం పట్ల అతా నిజాంబాబా ఎంఎ షరీఫ్‌ను అభినందిస్తూ సిఎం చంద్రబాబుకు నిజాంబాబా హర్షం ప్రకటించారు.

## ఈనెల 15న అగ్రహారం శివాలయంలో సహస్ర కలశాభిషేకం

**బాపట్ల,నవంబర్10,ప్రభాతవార్త:**



ఈనెల 15వ తేది కార్తీక పౌర్ణమి నాడు బాపట్ల అగ్రహారం శివాలయంలో దేవాలయం 100 సంవత్సరాల ప్రతిష్టా మహోత్సవం ప్రారంభ కార్యక్రమంగా సహస్ర కలశాభిషేకం సందర్భంగా 14వ తేది గురువారం నాడు ఉదయం 8గంటల నుండి అత్యంత వైభవంగా పురవీధులలో శోభ యాత్ర జరుగుతుందని ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికవేత్తలు,భక్త బృందాలు,భజన సమాజాలు,కోలాట బృందాలు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. అదే విధంగా 15వ తేది శుక్రవారం ఉదయం 7గంటలకు ప్రారంభం అయ్యే సహస్ర కలశాభిషేకంలో పాల్గొని స్వయంగా కలశాన్ని అభిషేకానికి సమర్పించిన పిదప ప్రసాదంతో పాటు భక్తులకు ఇవ్వబడుతుందన్నారు.కొద్ది కలశములు మాత్రమే ఉన్నందున త్వరితంగా తగిన రుసుము చెల్లించి రసీదు పొందాలని,మధ్యాహ్నం 12గంటలకు అన్నసంతర్పణ జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు గూడూరు చిట్టిబాబు,పంగులూరి కౌండిన్య,అక్కపెద్ది సుబ్రహ్మణ్యం,ఆలయ ధర్మకర్త ఆదూరి హరినారాయణ,నెమలికంటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లపల్లి శ్రీనివాసరావు ఇంటివద్ద జనసేన నాయకులు సంబరాలు

**మంగళగిరి,నవంబర్ 10,ప్రభాతవార్త :**



ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్రచేనేత వికాస విభాగం ఛైర్మన్,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీచిల్లపల్లి శ్రీనివాసరావు,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయం వద్ద చిల్లపల్లి శ్రీనివాసరావు నివాసం వద్ద బాణాసంచా కాల్చి జనసేన నాయకులు, సంబరాలు నిర్వహించారు.అనంతరం జనసేన పార్టీ మంగళగిరి నియోజకర్గ కార్యాలయం వద్ద పూలజల్లు కురిపించి పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిమ్మాపురం గ్రామంలో భాగవత సప్తాహం

**యడ్లపాడు, నవంబర్ 10, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో 46వ భాగవత సప్తాహ వార్షికోత్సవం మరియు శ్రీ అంజనేయస్వామి వారికి తమలపాకులతో అర్చన వారం రోజుల పాటు ప్రతి సంవత్సరం నిర్వహించుతున్నారు. ఈ సందర్భంగా కార్తీక పంచమి మొదలు ఏకాదశి సాయంత్రం వరకు జరుగుతున్నాయి. పూర్ణాహుతి నిర్వహించి మరునాడు ద్వాదశి రోజన గ్రామం మొత్తం కూడా కార్తీక వన సమారాధన నిర్వహించి భాగవత సప్తాహ పారాయణ నిర్వహించటం జరిగింది. కార్యక్రమాలను పావులూరి నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించారు.

## నిజాన్ని నిర్భయంగా వెలికి తీసేదే న్యాయవాది వృత్తి

**పెదకూరపాడు, (క్రోసూరు) నవంబర్ 10 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ లీగల్ కమిటీ కార్యదర్శి బయ్యావరపు నరసింహారావు ని జెకెసి ఛైర్మన్ కర్ణ మురళి ముద్రగడ కాంత్రి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ప్రజలకు న్యాయ సేవలు అందించడం జనసేన పార్టీ తరపున జనవాణి కార్యక్రమంలో ఎక్కువసార్లు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ప్రజా సమస్యల కోసం, పవన్‌కళ్యాణ్ కోసం తన ప్రాక్టీస్ ని సైతం లెక్క చేయకుండా మంగళగిరి జనసేనపార్టీ ఆఫీస్‌లో జరిగే జనవాణి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజా సేవ చేస్తున్న బయ్యావరపు నరసింహారావు కొనియాడారు. పవన్‌కళ్యాణ్ కోసం, జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేసే ఇలాంటి వ్యక్తులను పార్టీ ఎప్పుడు మర్చిపోకుండా గుర్తు పెట్టుకుంటుందన్నారు. ఇలాంటి వ్యక్తుల్ని గౌరవించడం మంచి విషయం అని ఇలాంటి వ్యక్తుల్ని గౌరవించడం మంచి విషయం అని ఇలాంటి వారిని సన్మానం చేయడం ఒక గొప్ప విషయంగా భావిస్తున్నామని చెప్పారు. గొప్ప వ్యక్తుల్ని ఎవరైనా కూడా గౌరవించాలని కోరుకుంటున్నాం. ఇలా కష్టపడిన వ్యక్తికి పార్టీ ఎప్పుడు అండదండగా ఉంటుందని పార్టీలో మంచి పొజిషన్ రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట నరసయ్య స్మారక వ్యాసరచన పోటీలు

పెదకూరపాడు, నవంబర్ 10 ప్రభాతవార్త : పెదకూరపాడు గ్రామానికి చెందిన కవి బ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య 75వ వర్ధంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు జరుగుతాయని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యాసరచన పోటీలు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్ధులకు నిర్వహించబడునన్నారు. పెదకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 12వ తేదీన ఉదయం 10.30 నిమిషాలకు ప్రారంభమగునన్నారు. వ్యాసరచన పోటీ నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువ పై వ్రాయవలసి ఉంటుంది. ఆసక్తిగలవారు పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు, ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ, పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులు కోటేశ్వరరావులు తెలిపారు. వివరాలకు : 8790682858, 8309754060, 7013511748 ను సంప్రదించాలన్నారు.

## ప్రజల క్షేమమే ధ్యేయంగా నగరాభివృద్ధి లక్ష్యంగా చర్యలు

### - ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్షా సమావేశం

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 10,ప్రభాతవార్త**



ప్రజా క్షేమమే ధ్యేయంగా నగరాభివృద్ధి లక్ష్యమని పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో ఆయనతో పాటు కమీషనర్ ధ్యానచంద్రలు నగరాభివృద్ధి కోసం చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై శాఖాధిపతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ ధ్యానచంద్ర,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విజయవాడలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,నగర పరిధిలో గల డ్రైనేజి సిస్టం,త్రాగునీటి సరఫరా,స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధికి కావల్సిన అంశాలను ఎంపికీ వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ విజయవాడ ఎలాంటి వరద ముంపుకి గురికాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, తూర్పు,పశ్చిమ నియోగజక వర్గం కొండ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకొని ప్రతి రోజు 24 గంటలు త్రాగునీటి సరఫరా అందుబాటులోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని,విజయవాడలో ఉన్న స్టేడియాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ప్రణాళికాలను సిద్దం చేయమని, కార్పొరేషన్‌కి ఆదాయ మార్గాలను పెంచేందుకు కృషి చేయాలని, వీఎంసి ఆర్థిక పుష్టికి విజయవాడ నగరాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్)డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ జీవిజీఎస్‌వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంఛార్జి డాక్టర్ సురేష్‌బాబు,జోనల్ కమీషనర్లు రమ్యకీర్తన, ప్రభుదాస్, డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ)జి.సృజన,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్,సూపరింటెండింగ్ ఇంజనీర్లు సత్యనారాయణ,సత్యకుమారి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వరరెడ్డి,సామ్రాజ్యం,సాప్ సభ్యులు,ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసమంతా పరిపూర్ణ సేవా సంస్థ చిన్నారులకు అన్న సంతర్పణ

**తిరువూరు, నవంబరు 10, ప్రభాతవార్త :**



తిరువూరు మండలం మునుకుళ్ల శివాలయ కమిటీ మెంబర్స్ మరియు మాల ధరించిన స్వాములు కార్తీక మాసం సందర్భంగా పరిపూర్ణా సేవా సంస్థలో ఉన్న ముప్పది చిన్నారులకు కార్తీకమాసం మొత్తం మొదటి రోజు నుండి అన్న సంతర్పణ చేస్తున్న శివయ్య భక్తులకు గుడి కమిటీమెంబర్స్‌కు పరిపూర్ణ సేవా సంస్థ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు, వరలక్ష్మి'లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏపిలో 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు

**విజయవాడ, నవంబర్ 10, ప్రభాత'వార్త' :**

ఆంధ్రప్రదేశ్‌లో 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సెరెంటికా సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. భారతదేశపు స్వచ్ఛ ఇంధన లక్ష్యాలకు మద్దతు ఇవ్వడం, ఈ ప్రాంతంలో పర్యావరణ అనుకూల వృద్ధి పెంచడంలో తమ నిబద్ధతను ఈ కార్యక్రమం నొక్కి చెబుతుందన్నారు. 2030 నాటికి ఏపిలో 72 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని సాధించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్థిరమైన పారిశ్రామిక వృద్ధికి ఏపిలో పునాది వేయాలని తమ లక్ష్యమన్నారు.

## ఎల్‌విపిఈఐ ఆధ్వర్యంలో బాల్య శుక్లంపై అవగాహనా కార్యక్రమం

**విజయవాడ, నవంబర్ 10, ప్రభాత'వార్త' :**



బాలల నేత్ర సంరక్షణా వారం పురస్కరించుకుని బాలల్లో కంటి వ్యాధులు, బాల్య శుక్లం వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేదుకు ఎల్‌విపిఈఐ ఆధ్వర్యంలో నేత్ర సంరక్ష అవగాణా నడక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని నడక కార్యక్రమాన్ని పెనమలూరు సిఐ జె వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో పిడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్ డా కృష్ణప్రియ, శరత్‌చంద్ర బి లు మాట్లాడుతు పిల్లల్లో అనేక కంటివ్యాదులపట్ల సామాజిక అవగాహనపెంచడానికి ప్రతి సంవత్సరం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థ అంతటా సంరక్షణ అవగాహన వారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది నవంబర్ 7 నుండి 14 వరకు జరుపుతామన్నారు. ఈ సందర్భంగా బాల్యశుక్లం అంశంపై కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పెద్దఎత్తున బాలలు, వారి తల్లిదండ్రులు బాల్యశుక్లాలపై అవగాహన ప్లకార్డులు పట్టుకుని నడకలో పాల్గొన్నారు.

## బాలికల మిస్సింగ్ కేసులు ఛేధించడానికి స్పెషల్ టీం ఏర్పాటు : సిపి

### - 121 మిస్సింగ్ కేసులను దర్యాప్తు చేస్తారన్న వైనం

**విజయవాడ క్రైం,నవంబరు 10,ప్రభాతవార్త**

మహిళలు,బాలికల మిస్సింగ్ కేసుల ఛేదనకై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసామని సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. మిస్సింగ్ కేసులను త్వరగా పరిష్కరించి,వారి ఆచూకీ తెలుసుకొని పరిష్కరించేందుకు సిఐ చంద్రశేఖర్,మహిళా ఎస్ఐ యు. హైమావతి,సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు.దీనికి సంబంధించి అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులతో సమీక్షను నిర్వహించి,ఇప్పటి వరకు అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఉన్న అన్ని కేసుల గురించి,వాటి స్థాయిల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక టీం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న 114 మహిళలు,7 బాలికలు,మొత్తం 121 మిస్సింగ్ కేసులను సాంకేతిక,ఆధునిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేసి ఛేదించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పాత్రికేయులు సమాజం పట్ల బాధ్యతతో మెలగాలి

### : పూర్వపత్రికా సంపాదకులు కె శ్రీనివాస్

**విజయవాడ, నవంబర్ 10, ప్రభాత'వార్త' :**



పాత్రికేయ రంగంలో యాజమాన్య విధానాలు ఎంత ముఖ్యమో పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత అంతే ముఖ్యమని ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు, సాహితీవేత్త కె శ్రీనివాస్ ఉద్ఘాటించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన శ్రీనివాస్ గెట్‌టు గెదర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజయవాడతో తన అనుబంధం పాత్రికేయవృత్తితో పాటు సాహిత్యపరంగా కూడా ఎంతో వుందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు, తరువాత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ పాత్రికేయవృత్తిలో పనిచేయడం కత్తిమీద సాములా మారిందని, విభజన తరువాత ఇరు రాష్ట్రాలు మేలు జరిగేలా అభివృద్ధి జరుగుతుందన్నారు. పదవీ విరమణ చేసిన పాత్రికేయ రంగంతో అనుసంధానం కొనసాగిస్తానన్నారు. సభాధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ శ్రీనివాస్ సంపాదకులుగా, జర్నలిస్ట్‌గా, సాహితీవేత్తగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులని, ఎందరో అభిమానులను సంపాదించుకున్న శ్రీనివాస్ తెలంగాణ అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా ఇచ్చిన ప్రతిపాదనలను ఆంధ్రాలోనూ అమలు చేయాలని సమాచార శాఖ మంత్రి, డైరెక్టర్లను కోరామన్నారు. అక్రిడేషన్ల జారీలో శ్రీనివాస్ కమిటీ ఇచ్చిన డ్రాఫ్ట్‌ను అనుసరించి జనవరిలో ఇవ్వాలా మాదిరిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏజెయు కౌన్సిల్ సభ్యులు షేక్‌బాబు, విజయవాడ అర్బన్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, విజయవాడ అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు బలిదాసు సతీష్, వడ్లమూడి పద్మావతి, వి కృష్ణేన్, ఏపి ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏమారి శివ, విశాలాంధ్ర న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీకృష్ణ, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, కోశాధికారి సయ్యద్ ఖద్దూస్ హుస్సేన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా, ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టులు సాంబశివరావు, సుబ్బారావు, పలువురు పాత్రికేయులు ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులను సత్కరించారు.

## ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం



**తెనాలి, నవంబరు 10 (ప్రభాతవార్త) :** రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం మరియు ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో తెనాలి ఆర్డీస్ ఇన్‌స్టెంట్ ఔట్ గేట్ ఎదురుగా గల ఈగల్ రెస్టారెంట్ నందు ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉదయ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్న వారికి రక్తనాళాలు, వాపులు, కాళ్లలో మొద్దుబారటం వాపులు వెరికోస్ ఉన్న వారికి ఉచితముగా అవసరమైన పరీక్షలతో పాటు వ్యాధి నిర్ధారణ చేసి వారికి అవసరమైన వైద్య సలహాలు, మందులను తెలియజేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్, టెక్నీషియన్ సాయితేజ, మేనేజర్ రాడపాక కుమార్, పాల్గొని పరీక్షలు చేయడం జరిగింది. కార్యదర్శి దేవరపల్లి మురళీకృష్ణ ఇంటర్ క్లబ్ రిలేషన్ జోనల్ ఛైర్మన్ ఈదర వెంకట పూర్ణచంద్ హోటల్ సిబ్బంది, మరియు ఫౌండేషన్ జోనల్ ఛైర్మన్ గుత్తా వెంకటరత్నం, దయాగ్నస్టిక్ జోనల్ ఛైర్మన్ ఎడ్ హైజాన్ జోనల్ ఛైర్మన్ కన్వీనర్ మురళీకృష్ణ, జీవి నారాయణ, జాస్తి నరేంద్ర, కాకుమాను ఉపేంద్ర, కె.వి.సుబ్బారావు, కొల్లి రాజేంద్రప్రసాద్, ఆలపాటి వెంకటరామయ్య, మల్లాది అర్జున్, ఆపాటి వెంకట్రామయ్య, రాజశేఖర్‌రెడ్డి, షేక్ సుభాని ఆలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8 నుండి 14 వరకు సిపిఎం ప్రజా పోరు...

**నందిగామ నవంబర్ 10 ప్రభాతవార్త:**



నందిగామ పట్టణ పరిధిలో గల 7,8 వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వరదలు వచ్చి ఇళ్లల్లోకి నీళ్లు చేరి ప్రభుత్వం వరద సాయం అందిస్తామని చెప్పింది. ఇంతవరకు వరద సాయం అందలేదని 7 వర్డు ప్రజలు సిపిఎం పార్టీ బృందానికి దృష్టికి తీసుకువచ్చారు. ఖాళీ స్థలాల్లో నీరు ఎక్కువగా ఉండి దోమలు బాగా విపరీతంగా పెరిగాయి రాత్రుల సమయంలో నిద్ర కూడా పోకుండా దోమలతో ఇబ్బంది పడతాను దోమలను పిచికారి చేయాలని కోరారు. దీని వలన రోగాల బారిన పడే పరిస్థితి ఉంది తక్షణమే పిచికారి చేయాలని కోరారు. అధిక ధరలు నిరుద్యోగం మహిళలు, చిన్నపిల్లలపై దళితులపై అత్యాచారాలు జమిలి ఎన్నికలు వరద బాధితుల రైతుల సమస్యలు పై ప్రజాపోరు ధరలపైకి ఆదాయం ఉపాధి మాత్రం కిందికి పోతుంది. కూరగాయలు నిత్యవసర వస్తువులు వంటనూనె ధరలు ఆకాశాన్ని ఉంటాయి. పండగల సందర్భంగా రోజురోజుకీ సరుకుల కొనుగోలు ధరలు ప్రభావం కనిపిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరల అదుపుకు అన్ని చర్యలు తీసుకోవాలి రేషన్ షాపుల ద్వారా నిత్యఅవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం అధికరాంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిలింది. డీఎస్సీ వాయిదా పడింది. గిరిజన నిరుద్యోగులు ప్రత్యేకంగా డీఎస్సీ ప్రకటించలేదు. గ్రూపు 1 గ్రూపు 2 అగోమ్య గోచరంగానే ఉన్నాయి. కోచింగ్ తీసుకున్న యువత అయోమయంలో ఉన్నారు. వెంటనే రిక్రూట్మెంట్ ప్రారంభించి ఉద్యోగ ఉపాధ కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. పెరిగిన నిత్యవసర సరుకు ధరలు వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి ధరలు తగ్గించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసి, వల్లూరు రవి శేఖర్ జి గోపి నాయక్ ఆకుల వెంకటనారాయణ పత్తిపాటి తిమ్మయ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన రుద్రవరం గోళ్ళ మూడి రోడ్డు...

**నందిగామ నవంబర్ 10 ప్రభాతవార్త:**



రహదారి మూసుకనొ పోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని రుద్రవరం పలు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. నందిగామ మండలం గోళ్ళమూడి రుద్రవరం గ్రామాల మధ్య రుద్రవరం నుంచి గోళ్లముడి ఆర్ అండ్ బి.రోడ్డుకి ఇరు ప్రక్కల కంప చెట్లు దట్టంగా పెరగటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోడం వల్ల అధిక ప్రమాదాలు జరిగే అవకాశం పూర్తిగా ఉన్నదని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంప చెట్లను వెంటనే తొలగించాలని ఆయా గ్రామ సర్పంచులకు సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఆ కంప చెట్లు ఏపుగా పెరిగి పెరగటంతో ఈ ప్రాంతంలో అనునిత్యం తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రహదారికి సంబంధించి ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరమైన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు ఇరువైపుగా పెరిగిన కంపచెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆ రెండు గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## పిఆర్సి బకాయిని వెంటనే విడుదల చేయాలి

### - యుటిఎఫ్ నాయకులు డిమాండ్..

**నందిగామ నవంబర్ 10 ప్రభాతవార్త :**



నందిగామ రైతు పేటలోగల కంచర్ల సుబ్బారావు భవన్ నందు ఆదివారం నందిగామ చందర్లపాడు, యుటిఎఫ్ మండల స్వర్ణోత్సవ మహాసభలను మరియు రెండు మండలాల నూతన కౌన్సిల్ సమావేశములు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశమునకు అధ్యక్షులుగా ఎం.వి.ఎస్.ఎస్.బెనర్జీ వ్యవహరించారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలవాల సుందరయ్య సహ అధ్యక్షులు మన్నేపల్లి కృష్ణయ్య ,ఆంధ్రప్రదేశ్ యూటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి కే.సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సౌకర్యాలు అన్నీ కూడా మన నాయకులు వారి జీవితాలను ఉపాధ్యాయ సంక్షేమం కోసం అనేక పోరాటం లు చేసి సాధించినవి మాత్రమే కాని ఎవరి దయాదాక్షన్యాలతో వచ్చినవి కాదు అని అందుకు ఉదాహరణ ఉద్యోగలకి రీ గ్రూపింగ్ స్కేల్ త్రిపుల్‌బెనిఫిట్ స్కీం అప్రెంటిస్ విధానం రద్దు వంటి ఎన్నో అంశాలను మన నాయకులు సాధించి పెట్టారని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈనాటి ఉపాధ్యాయులపై ఉంది అనిచెప్పారు. ఎప్పుడు కూడా విద్యారంగా ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల పక్షాన ఉంటుందని ఈ నెల 24న విజయవాడలో జరగబోవు ఎన్టీఆర్ జిల్ల స్వర్ణోత్సవ మహాసభలను మరియు కాకినాడలో జరగబోవు యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను ఉపాధ్యాయుల విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కొన్ని తీర్మానాలు చేసి ఆమోదించడమైనది. ఉద్యోగులకు వేతన సంఘం కమిటీని వేసి అప్పటిలోపు ఐ.ఆర్‌ను ప్రకటించాలని ఉద్యోగులకు పిఎఫ్ ఏపీజేఎల్ ఫైనల్ పేమెంట్లను వెంటనే మంజూరు చేయాలని పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యారంగానికి చేటు చేస్తున్న 117 జీవోను రద్దు చేస్తున్నట్టు జీవోను విడుదల చేయాలని ఉపాధ్యాయులకు నెలవారి ప్రమోషన్లు ఇవ్వాలని 2025 మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లికన పరీక్షలను విద్యార్థులు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో రాసుకునే అవకాశం కల్పించాలని తదితర తీర్మానాలను ఆమోదించమైనది అనంతరం నందిగామ మరియు చందర్లపాడు మండలం నూనత కమిటీలను ఏకగ్రీవంగతా ఎన్నుకోవడం అయినది ఎన్నికలఅధికారిగా జిల్లా సహధ్యక్షులు మన్నేపల్లి కృష్ణయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌సి కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. కార్యక్రమంలో మహేశ్వరరావు జంగాలగంగ రాజు బొద్దుకోలు వెంకటరమణ మేదరమెట్ల కోటేశ్వరరావు అల్లిక నరసింహారావు పాల్గొన్నారు.

## చెరువులో పడి గేదెల కాపరి మృతి...

**కంచికచర్ల నవంబర్ 10 ప్రభాతవార్త:**



వీరులపాడు మండల పరిధిలోని నరసరావుపాలెం గ్రామం నందు గుబ్బలచెరువులో పడి గేదెల కాపరి మృతతి చెందిన ఘటన వీరులపాడు మండల పరిధిలోని నరసింహారావు పాలెంగ్రామంలో ఆదివారం సేకరించిన సమాచారం మేరకు కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామానికిచెందిన దమ్మలపాటి సత్యనారాయణ తమ గేదెలను తోలటానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు వారి బంధువులు తెలియజేశారు.

## జుజ్జూరుగ్రామ అభివృద్ధికి సహకరించండి...

**వీరులపాడు నవంబర్ 10 ప్రభాతవార్త:**



వీరులపాడు మండలానికిచెందిన జుజ్జూరుగ్రామ తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధి కోసం ఆదివారం గురునానక్ కాలనీలో గలవిజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. జుజ్జూరు గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలపై ఎంపీకి నాయకులు ఏ కరువు పెట్టారు. ఈ సందర్భంగా జుజ్జూరు గ్రామంలోని హిందూ సన్మానవాటిక, డొంక రోడ్డు, అబివృద్ధి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ ను జుజ్జూరు గ్రామతెదేపా నాయకులు కోరడం జరిగినది. గ్రామస్థులు సమస్యలపై ఎంపీ కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను త్వరలోనే పూర్తిచేస్తామనని తెదేపా నాయకులకు ఎంపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అద్యక్షులు మాదాల కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు పసుపులేటి సాయిబాబు టిడిపి సీనియర్ నాయకులు ఎస్.కె.జానీ కోడెల కుటుంబరావు కాపా రాంబాబు బిసినాయకులు తమ్మిశెట్టి ఏడుకొండలు జనసేనపార్టీ గ్రామనాయకులు పసుపులేటి వరకుమార్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దేవరకొండ శ్రీనివాసరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనతో పాటే ఏపీలో కుల గణన చేపట్టాలి

### ---బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

**తెనాలి, నవంబరు 10 (ప్రభాతవార్త) :**

జాతీయ స్థాయిలో జనగణనకు ప్రాధాన్యత కల్పిస్తున్న క్రమంలో రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం శంకరరావు మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో 139 బీసీ కులాలు ఉన్నాయని, జాతీయ స్థాయిలో నిర్వహించే జనగణనతో పాటు ఆయా కులాలజనాభా లెక్కలను సేకరించాలన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక డెడికేషన్ కమిషన్ నియామకం జరిపి, రాష్ట్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీ ద్వారా సచివాలయంలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్లతో కులగణన చేయాలన్నారు. సంక్షేమ ఫలాలు సక్రమంగా అమలు చేసేందుకు కులగణన అవసరమని అన్నారు. సమగ్ర కుల గణన జరిగితేనే ప్రజలందరికీ సమాజ జీవన స్థితిగతులు తెలుస్తాయి అన్నారు. సామాజిక న్యాయం కోసం జనగణనతో పాటు కులగణన శంకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వరుసగా నాల్గవ సారి ఆంధ్రప్రదేశ్ మాష్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ సాధించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్

### - పోటీల్లో 22 మంది డ్రీమర్స్ స్విమ్మర్స్ విజయదుంధుభి
### - మొత్తం 82 పతకాలు, స్వర్ణం 56, రజితం 16, కాంశ్యం 10

**జగ్గయ్యపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :**




రాజమహేంద్రవరం (రాజమండ్రి)లో ఆదివారం జరిగిన ఏడవ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాష్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ 22 మంది విజయదుంధుభి మోగిస్తూ మొత్తం 82 పతకాలు కొల్లగొట్టి వరుసగా నాల్గవసారి స్టేట్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకున్నారు. మాష్టర్స్ ఆక్వాటెక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈపోటీల్లో పాల్గొన్న 22 మందిలో 11 మంది మహిళా స్విమ్మర్లు విశేషంగా పతకాల పంట పండించారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, మహిళా విభాగం కోచ్ పొట్టాబత్తిన లక్ష్మి, యువ కోచ్ పి సందీప్‌ల శిక్షణ పొందిన స్విమ్మర్లు జగ్గయ్యపేట కీర్తిని మరోసారి పతాకస్థాయిలో ఆవిష్కరించారు. స్వర్ణం 56, రజితం 16, కాంశ్యం 10 వంతున మొత్తం 82 పతకాలు సాధించారు. విజేతలకు రాష్ట్ర పర్యాటక సంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి సిటీ ఎంఎల్ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈపోటీలను ప్రారంభించారు. విజేతల వివరాలిలా ఉన్నాయి. 70+ ఏండ్ల వయో కేటగిరిలో గంజి మోహన్‌బాబు 3 స్వర్ణం, 1 రజితం, 60+లో కస్తాల ఏసుమణి 4 స్వర్ణం, 55+లో పొట్టాబత్తిన లక్ష్మి (కోచ్) 4 స్వర్ణం, 55+లో యన్నాకుల రాంబాబు 1 స్వర్ణం, 1 రజితం, 1 కాంశ్యం, 50+లో యన్నాకుల ఉషారాణి 3 స్వర్ణం, 1 రజితం, 50+లో ఏనుగుల సీతరావమ్మ 4 స్వర్ణం, 50+లో యలగందుల భవాని 1 స్వర్ణం, 2 రజితం, 1 కాంశ్యం, 45+లో పరిణం రమాదేవి 2 స్వర్ణం, 2 రజితం, 40+లో కూరపాటి సరిత 4 స్వర్ణం, 40+లో తుమ్మడపు నాగమణి 4 స్వర్ణం, 40+లో కటికల జయపావని 2 స్వర్ణం, 35+లో అడ్డగొట్టు సౌజన్య 2 స్వర్ణం, 30+లో రాయపూడి నీహారిక 4 స్వర్ణం, 60+లో ఎస్‌కెబిఎస్ వర్మ 3 స్వర్ణం, 1 కాంశ్యం, 55+లో ఎన్ఎస్ వర్మ 1 స్వర్ణం, 1 రజితం, 2 కాంశ్యం, 45+లో కొండూరు యలమందరావు 1 స్వర్ణం, 1 రజితం, 2 కాంశ్యం, 40+లో కూచిపూడి శ్రీనివాసరావు 1 స్వర్ణం, 2 కాంశ్యం, 40+లో అడ్డగొట్టం రమేష్‌బాబు 2 స్వర్ణం, 2 రజితం, 35+లో యండ్రాతి రామారావు 2 స్వర్ణం, 2 కాంశ్యం, 35+లో గోపనబోయిన శ్రీనివాసరావు 3 స్వర్ణం, 1 రజితం, 55+లో పొట్టాబత్తిన పాండురంగారావు 2 స్వర్ణం సాధించారు. జట్టుకు కోచ్ దంపతులు పాండురంగారావు-లక్ష్మి, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్ నాయకత్వం వహించారు. ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, బటర్ ఫ్లై విభాగాల్లో 400, 200, 100, 50 మీటర్ల వయసుల వారీ కేటగిరుల్లో వీరు తలపడినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మండడపు శ్రీనివాసరావు, కలాలి నరేష్ తెలిపారు. విజేతలను కృష్ణా స్విమ్మర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కో-కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అధ్యక్షులు కొమ్మవరపు కరుణాకర్, కార్యదర్శి భాస్కర్, సీనియర్ స్విమ్మర్లు రాటకొండ శ్రీనివాసరావు, గోగుశెట్టి వెంకటమహేష్, చెరుకూరి రమేష్, కొల్లి మార్షల్‌స్టాలిన్, అల్లి శ్రీనివాస్, మధిర స్విమ్మర్స్ అధ్యక్షులు జంగం నర్సిరెడ్డి, వైరా స్విమ్మర్స్ అధ్యక్షులు చింతనిప్పు వెంకటయ్య తదితరులు అభినందించారు.

## అర్ధరాత్రి అధికారపార్టీ నేతల అక్రమ ఇసుక దందా

### - వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్
### - విజయవాడ ఎంపి, జగ్గయ్యపేట ఎంఎల్ఏల ప్రమేయం ఉందన్న ఆరోపణలు

**జగ్గయ్యపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :**



జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో అధికారపార్టీ నేతల అక్రమ ఇసుక దందా కొనసాగుతోందని, ప్రతి రాత్రి పది లక్షల రూపాయలు విజయవాడ ఎంపి, జగ్గయ్యపేట ఎంఎల్ఏల జేబుల్లోకి వెళ్తున్నాయని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ ఆరోపించారు. శనివారం రాత్రి వత్సవాయి మండలం ఆళ్ళూరుపాడు మునేటి ఇసుక క్వారీ నుండి పెద్దఎత్తున ఇసుక లారీల్లో అక్రమంగా రవాణా అవుతోందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం రాత్రి స్వయంగా ఇసుక క్వారీ వద్దకు వెళ్ళిన తనకు అక్రమ ఇసుక రవాణా లారీలు కన్పించాయన్నారు. టిడిపి, జనసేన జిల్లా పార్టీల అధ్యక్షులు నెట్టెం రఘురామ్, సామినేని ఉదయభాను ఇద్దరి సొంత నియోజకవర్గాల్లో ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే వారు ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. పెద్ద నేతల ప్రమేయం లేకుండా గ్రామస్థాయి, మండలస్థాయి నేతలు ఏవిధంగా ఈ అక్రమ దందా నడిపిస్తారన్నారు. అక్రమ ఇసుక వ్యాపారాల్లో ఎవరెవరి వాటా ఎంతో, ఏఏ నిష్పత్తుల్లో పంచుకుంటున్నారో తెలియాలన్నారు.

## శ్రీచౌడేశ్వరి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

**కొల్లిపర, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



మండల కేంద్రం కొల్లిపరలో శ్రీచౌడేశ్వరి అమ్మవారి దేవాలయం నిర్మాణానికి ఎన్నారైకి చెందిన భీమవరపు నాగిరెడ్డి అందజేసిన రూ.1లక్ష విరాళాన్ని వారి తల్లిదండ్రులు భీమవరపు ప్రసాద్‌రెడ్డి, కాంతమ్మ, సోదరుడు భీమరవపు లంకా కోటిరెడ్డి, సునీత దంపతులు ఆదివారం దేవాలయం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీచౌడేశ్వరి దేవాలయం కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీచౌడేశ్వరి అమ్మవారి దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లో రాజేంద్రప్రసాద్‌పై దాడి

**కొల్లిపర, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



మండల పరిధిలోని బొమ్మువానిపాలెం ఇసుక రీచ్‌లో ఆదివారం తూమాటి రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తిపై కొందరు వ్యక్తులు దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం టిడిపి కార్యకర్త తూమాటి రాజేంద్రప్రసాద్ అదే గ్రామ పరిధిలోని ఇసుక రీచ్‌లో టోకెన్లు వ్రాసి వస్తుండగా కొందరు వ్యక్తులు ట్రాక్టర్‌పై వచ్చి అతన్ని ఢీ కొట్టారు. దీంతో అతను క్రింద పడిపోగా అతనిని తీవ్రంగా దాడి చేశారు. వెంటనే స్థానికులు రాజేంద్రప్రసాద్‌ను స్థానిక వైద్యశాలకు తరలించగా వారు ప్రథమచికిత్స చేసి తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యులు రాజేంద్రప్రసాద్‌పై జరిగిన దాడి విషయాన్ని కొల్లిపర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైశ్య విద్యానిధి హాస్టల్లో 500మందికి నేత్ర వైద్య సేవలు

### ---ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పెండేల సుబ్బారావు

**తెనాలి, నవంబరు 10 (ప్రభాతవార్త) :**



శుక్లములతో కంటి చూపు లోపించి ఇబ్బందులు పడుతున్న పేద వర్గాలకు నేత్ర వైద్య సేవలు అందించే తమ కార్యాచరణకు పెదకాకాని శంకరనేత్ర వైద్యశాల వైద్యుల సహకారంతో ఐదు వందల మందికి నేత్ర వైద్య సేవలు చేరు చేశామని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేల సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని వైశ్య విద్యానిది హాస్టల్ ప్రాంగణంలో ఆదివారం శ్రీ వాసవి సేవా సమితి పట్టణ ఆర్యవైశ్య సంఘం గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పెదకాకాని శంకర నేత్ర వైద్యశాల వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించారు. మందులు కూడా పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి శంకర నేత్ర వైద్యశాలకు తీసుకువెళ్ళి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వరద వెంకట శేషగిరిరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేల సుబ్బారావు, వైశ్య విద్యానిధి కార్యదర్శి పెండ్యాల వెంకట్రావు, తులిశెట్టి సుధాకర్, తాళ్ళూరి సూర్యనారాయణ, నిడమానూరు వెంకటరత్నం, యక్కల శ్రీమన్నారాయణ, గుర్రం సుధీర్‌బాబు తదిరతులు పాల్గొన్నారు.

## నలుగురు జూదర్లు అరెస్టు

### ---రూ.44వేలు స్వాధీనం

**కొల్లిపర, నవంబరు 10 (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని శివలూరు, చక్రాయపాలెం డొంకరోడ్డులో జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.44వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని తూములూరు నుండి అనంతవరం డొంకరోడ్డులో కోడి పందాలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్దనున్న రూ.4వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

11-11Pg5.qxd:11-11Pg5.qxd 01/01/01 6:28 AM Page 1



# ట్రంప్ గెలిచాక కెనడా సరిహద్దుల్లో వలసల కట్టడి

**టొరంటో, నవంబరు 10:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి గెలవడంతో వలసలపై ఆంక్షలు పెరుగుతాయన్న భయంతో ఇప్పటికే అనేక మంది పొరుగుననే ఉన్న కెనడాకు వలసలుపోతున్నారు. ఇందుకోసం ఇప్పటినుంచే కెనడాకు పోతున్నారు. అందువల్లనే ఎన్ని ఫలితాల రోజునుంచే సరిహద్దుల్లోభద్రత పటిష్టంచేసామని వివరించారు. బోర్డర్‌లో సైనికులు, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉన్నారని వివరించారు. కెనడా అమెరికా సరిహద్దును నిశితంగాపరిశీలిస్తున్నామని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్‌ప్రతినిధి సార్జెంట్ ఛార్లెస్ పోయియర్ తెలిపారు. ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనూ అమెరికా నుంచి కెనడాలోకి భారీగా వలసలు చోటుచేసుకున్నాయని కెనడా అధికారులు చెప్పారు. తాజాగా ట్రంప్ మరోసారి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టనుండటంతో మరోసారి వలసలు పెరగనున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. గూగుల్‌లో కెనడా ఇమ్మిగ్రేషన్ కెనడాలోకి ఎలా వెళ్లాలి అనధికారికంగా వెళ్లడానికి మంచి లొకేషన్ ఏది అంటూ ఆయా వివరాలకు సంబంధించి శోధిస్తున్న వారి సంఖ్యదాదాపు పదిరెట్లు పెరిగిందని అన్నారు. అయితే బోర్డర్ దాటి తమ దేశంలోకి అడుగుపెట్టడం అంత సులువేమీ కాదని ధీమా వ్యక్తం చేసారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అధికారులు సిబ్బంది మొత్తం సరిహద్దుపైనే ఫోకస్ పెంచారని సరిహద్దుల్లో కెమేరాలు,సెన్సార్లు, డ్రోన్లను మోహరించామని చెప్పారు. చొరబాట్లను అడ్డుకోవడంతో పాటు దేశంలోని వలసదారుల సంఖ్యనుకూడా తగ్గించాలని ట్రూడో సర్కారు నిర్ణయించింది. 2024లో 4.85 లక్షలమందిని కెనడా శాశ్వత నివాసులుగా గుర్తించింది. వచ్చే ఏడాది ఈ సంఖ్యను 3.80 లక్షలకు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 నాటికి దేశంలోకి 3.65 లక్షలమంది వలసదారులను మాత్రమే అనుమతించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలుతెలిపాయి. కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నామని, కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకువస్తున్నామని, నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదో వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ట్రంప్ మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే అక్రమంగా వలస వచ్చినవారిని వెనక్కి పంపుతానని స్పష్టంచేసారు. మొత్తం వలస విధానాన్నే మారుస్తానని ప్రపంచంలోనే అత్యంతభారీ డిపోర్టేషన్ చేపడతానని అన్నారు. శరణార్థివిధానాలు సమీక్షిస్తానన్నారు. దీనితో ఇతర దేశాలనుంచి అమెరికాకు అక్రమంగా వచ్చినవారిలో తీవ్ర ఆందోళన నెలకొంది.

**సరిహద్దుల్లో భద్రత మరింత పటిష్టం**






# పాంపియో, నిక్కీహేలీకి చోటు లేదు..

## అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్; నవంబరు 10:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన క్రమంలో తన కేబినెట్‌లో నిక్కీహేలి, మైక్ పాంపియోలకు స్థానం లేదని ట్రంప్ వెల్లడించారు. ట్రూత్‌సోషల్ వేదికగా ఒక పోసు ్టపెడుతూ ఐక్యరాజ్యసమితి మాజీ రాయబారి నిక్కీహేలి, మాజీ విదేశాంగ కార్యదర్శిమైక్ పాంపియోను నూతన కార్యవర్గంలోకి ఆహ్వానించడంలేదని, ఇంతకుముందు వారితో కలిసి పనిచేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చిందని, దేశానికి చేసిన సేవకు వారికి ధన్యవాదాలని ట్రంప్ పోస్టుచేసారు. మరోవైపు ట్రంప్ ప్రకటనపై నిక్కీహేలి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో అమెరికాను సమర్థించే అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసిపనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉందని, రాబోయే నాలుగేళ్లలో అమెరికాను మరింత బలంగా సురక్షితంగా ముందుకు తీసుకెళ్లడంలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్‌లో పోస్టుచేసారు. నిక్కీ హేలి భారత సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు. సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన ఆమె ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే ట్రంప్‌కు పోటీగా బరిలోకి వచ్చారు. ఆ తర్వాత ఆయనకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

మైక్ పాంపియో ట్రంప్ అత్యంత సన్నిహితుల్లో ఒకరు. అధ్యక్షుడి కేబినెట్‌లో వీరిద్దరికీ అవకాశం ఉంటుందని కథనాలు వచ్చినా అందుకు భిన్నంగా ట్రంప్ తన నిర్ణయాన్ని ప్రకటించడం విడ్డూరంగా ఉంది.

# ప్రముఖ తమిళనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత



**చెన్నై, నవంబరు 10:** ప్రముఖ చలనచిత్రనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూసారు. వృద్ధాప్యం కారణంగా కొన్నాళ్లుగా ఆయన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈక్రమంలోనే చెన్నైలోని ఆయన నివాసంలో శనివారం రాత్రి పొద్దుపోయాక తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. తమిళనటుడు అయిన ఢిల్లీ గణేశ్ తెలుగు సినిమాల్లో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించారు. తెగులు హిందీ, తమిళ్ షమా వివిధ భాషల్లో 400కు పైగా సినిమాల్లో నటించారు. పలు సీరియళ్లు వెబ్ సిరీస్‌లలోనూ ఆయననటించారు. చివరిసారిగా కమల్‌హాసన్ సినిమా భారతీయుడు-2 లో కూడా నటించారు. ఢిల్లీ గణేశ్ మృతిపై తమిళసినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆదివారం చెన్నైలో గణేశ్ అంత్యక్రియలు పూర్తిచేసారు. సినిమాల్లో నటించాలనే ఆసక్తితో ఢిల్లీ గణేశ్ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండస్ట్రీలోకి వచ్చారు. సుమారు పదేళ్లు భారత వైమానిక దళంలో ఆయన సేవలందించారు. తొలుత బాలచందర్ దర్శకత్వంలో నిర్మించిన తమిళ సినిమా పట్టిన ప్రవేశంలో నటించారు. 1977లో విడుదలయిన ఈ సినిమా ఆయనకు మంచి పేరుతెచ్చింది. తర్వాత తెలుగులోనూ పలుచిత్రాల్లో నటించారు. జైత్రయాత్ర, నాయుడమ్మ, పున్నమినాగు తదితర సినిమాల్లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. 1994లో తమిళనాడుప్రభుత్వం ఢిల్లీ గణేశ్‌ను కలైమామణి అవార్డుతో సత్కరించింది. తెలుగు తమిళభాషల్లో ఆయన 400కిపైగా చిత్రాల్లో నటించారు. 80 ఏళ్ల వయసున్న ఢిల్లీగణేశ్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. మృదంగం ప్లేయర్ గురుమూర్తిగా సింధుభైరవిలో ఆయన చేసిన నటనకు ఎంతోపేరు తెచ్చింది. అలాగే నాయగన్‌లో అయ్యర్; పాల్ఘాట్ మణిలో కుక్‌గాను, మైఖేల్ మదన కామరాజులో ఐయ్యర్‌గాను, అవ్వై షన్ముగిలో సేతురామ అయ్యర్‌గాను, థెనాలిలో సైకియాట్రిస్టుగాను, అపూర్వ సగోతరగళ్ సినిమాలో విలన్ ఫ్రాన్సిస్ అంబరసుగాను నటించి ప్రేక్షకులను మెప్పించారు.

# కమలాహారిస్ అపజయానికి బైడెన్ వ్యవహారశైలే కారణం

## డెమోక్రాట్ మద్దతుదారుల్లో అంతర్మథనం



**వాషింగ్టన్, నవంబరు 10:** బైడెన్ ఎన్నికల రైసులో కొనసాగి ఉంటే.. ట్రంప్ తేలిగ్గా 400 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకునేవారని శ్వేత సౌధం అంతర్గత సర్వేల్లో తేలిందట. ఈ విషయాన్ని మాజీ అధ్యక్షుడు ఒబామాకు గతంలో స్పీచ్ రైటర్‌గా పనిచేసిన జాన్‌ఫ్రావూ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన సేవ్ అమెరికా అనే పాడ్ కాస్ట్ ను నిర్వహిస్తున్నారు. బైడెన్ అమెరికా ఎన్నికల రేసులో నిలబడి అతిపెద్ద తప్పు చేశారని అభిప్రాయపడ్డారు. 'బైడెన్ రేసు నుంచి వైదొలగి ఎన్నికల పగ్గాలు కమలాహారిస్ చేతికి అందించినప్పుడు మాకో విషయం తెలిసింది. అధ్యక్షుడి అంతర్గత సర్వే నివేదికల ప్రకారం ట్రంప్ 400ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకోనున్నట్లు ఆ నివేదికలు వెల్లడించాయి. అసలు బైడెన్ రేసులో ఉండటం అత్యంత ఘోరమైన నిర్ణయం. ఆయన డెమోక్రట్లకు పూర్తిగా పూర్తిగా నష్టం జరిగే వరకూ ఈ విషయాన్ని అంగీక రించలేదు. పైగా నా పాలన చరిత్రాత్మకం, అమెరికా ఆర్థికవ్యవస్థ ఎన్నడూలేనంత బలంగా ఉందని చెప్పారు. అంతేకాదు అధ్యక్షుడిబృందం కమల హారిస్‌కు వెన్నుపోటు పొడిచింది. ఆమె గెలవలేదని విలేకర్లకు లీకులు ఇచ్చింది' అని జాన్‌ఫ్రావూ పేర్కొన్నారు.

**బైడెన్‌ను తప్పుపట్టిన నాన్సీ పెలోసీ:** అమెరికా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బైడెన్ ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. డెమొక్రటిక్ పార్టీ సీనియర్ నేత నాన్సీ పెలోసీ కూడా జోబైడెన్‌ను తప్పుపట్టారు. ఆమె న్యూయార్క్ టైమ్స్‌తో మాట్లాడుతూ 'అధ్యక్షుడు తొందరగా వైదొలగి ఉండాల్సింది. అప్పటికే రేసుల్లో ఇతర అభ్యర్థులు ఉండేవారు అప్పుడు ఓపెన్ ప్రైమరీలు జరిగేవి. హారిస్ పేరును బైడెన్ నామినేట్ చేసే సమయానికి ఇక ప్రైమరీలు నిర్వహించడానికి సమయంలేదు. కొంచెం ముందుగా జరిగి ఉంటే పరిస్థితులు వేరేగా ఉండేవి. హారిస్ పోరాటం ఎంతో మందిలో ఆశలను పెంచాయి' అని పేర్కొన్నారు. ట్రంప్ తాజాగా ఆరిజోనా, నెవడాలో విజయం సాధించడంతో ఆయన మెజార్టీ 312కు చేరింది. స్వింగ్ స్టేట్స్ మొత్తం ఆయనకు పట్టం కట్టాయి.



# భారత్ పర్యటనకు వస్తున్న రష్యా మొదటి ఉపప్రధాని

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ భారత్‌లో పర్యటిస్తారని ఆదేశ దౌత్యకార్యాలయం ప్రకటించింది. నవంబరు 11న ముంబయిలోజరిగే రష్యన్ ఇండియన్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ సెషన్‌లో ఆయన పాల్గొంటున్నట్లు రష్యా దౌత్యకార్యాలయం ప్రకటించింది. ఇరుదేశాలపారిశ్రామికవేత్తల మధ్య సహకారం రవాణా లాజిస్టిక్స్, ఫైనాన్స్ డిజిటల్ టెక్నాలజీల సంబంధాలను విస్తరించడమే ఈకార్యక్రమ లక్ష్యమని వెల్లడించింది. బిజినెస్ కౌన్సిల్‌ఫర్ కోఆపరేషన్ విత్ ఇండియా ఫెడరేసన్ ఆఫ్ ఛాంబర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తున్నట్లు రాయబార కార్యాలయం వెల్లడించింది. సమావేశాలతో రెండుదేశాలమధ్య సంబంధాలు మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈనెల 12న అంతర్‌ప్రభుత్వ రష్యా ఇండియన్ కమిషన్ నిర్వహించే కీలక సమావేశంలో డెనిస్ మంటురోవ్ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమవుతారు. వాణిజ్య,ఆర్థిక,శాస్త్రీయ,సాంకేతికసాంస్కృతిక సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరుగుతాయని రష్యా హైకమిషనర్ కార్యాలయం ప్రకటించింది. భారత పర్యటనలో రష్యా ఉపప్రధాని ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోను పాల్గొంటారని రాయబార కార్యాలయం వివరించింది.

# ఇజ్రాయెల్ ప్రధాని ఆఫీస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌పై లైంగిక ఆరోపణలు



**టెల్ అవీవ్, నవంబరు 10:** ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాచి బ్రేవర్మన్‌పై తీవ్ర ఆరోపణలు ఎగిసిపడ్డాయి. సైన్యంలో ఉన్నతస్థాయి అధికారిని కొన్ని వీడియోలు చూపించి బెదిరించి యుద్ధసమయంలో కీలక సమావేశాల మినిట్స్ మార్చేసినట్లు ఒక పత్రిక ఆరోపించింది. ఇందుకోసం బ్రేవర్మన్ సదరు ఐడిఎఫ్ అధికారికి సంబంధించిన సున్నితమైన దృశ్యాలను ప్రధాని కార్యాలయ సిసిటివినుంచి సంపాదించారని తేలింది. ఒక ఐడిఎఫ్ అధికారికి ప్రధాని కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగినితో సంబంధం ఉంది. ఇందుకు సంబంధించిన వీడియోలు బ్రేవర్మన్ సంపాదించి ఆ అధికారిపై దర్యాప్తుచేయాలని ఐడిఎఫ్ చీఫ్ హలావీని కోరారు. దీనిపై సైన్యం దర్యాప్తు నిర్వహించి వారి సంబంధంలో అధికార దుర్వినియోగం ఏమీ లేదని తేల్చింది. అయితే ప్రధాని కార్యాలయ సిబ్బంది సదరు వమిళా ఉద్యోగినిపై అనుమానం ఉందని చెప్పి ఆమె ఫోన్ తీసుకుని ఐడిఎఫ్ ఆఫీసర్‌తో సంభాషణలు వెలికితీసింది. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులు నెతన్యాహు ఆఫీస్ సిబ్బందిని కూడా ప్రశ్నించారు. వారం క్రితమే ప్రధాని ఆఫీసు నుంచి అత్యంత సున్నితమైన సమాచారం లీకయిందన్న ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో బ్రేవర్మన్ సిసిటివి దృశ్యాలను యాక్సెస్ చేసినట్లు తాజా విమర్శలు వచ్చాయి. గతవారం ఆర్మీ ఇంటెలిజెన్స్‌కు చెందిన కీలక పత్రాల్లోని సమాచారం విదేశీ పత్రికలకు లీక్ చేసిన ఆరోపణలపై నలుగురు ఐడిఎఫ్‌సిబ్బంది, నెతన్యాహు ప్రతినిధిని అరెస్టు చేసారు. ఈ లీక్ కారణంగానే హమాస్‌తో బందీల విడుదల ఒప్పందం కుదరలేదన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.



# తల్లిపాలను విరాళమిచ్చి గిన్నిస్ రికార్డు సాధించిన అమెరికా మహిళ

**న్యూయార్క్, నవంబరు 10:** తన రొమ్ముపాలను సుమారు 3.5లక్షలమంది పసికందుల ఆకలి తీర్చిన అమెరికా మహిళా గిన్నెస్ రికార్డును సాధించింది. అమెరికాలోని బ్రెస్ట్‌మిల్క్‌బ్యాంకుకు ఆతల్లి ఆలిస్సా ఒగ్లెట్రీ 2600 లీటర్ల పాలను బ్రెస్ట్‌మిల్క్ బ్యాంక్‌కు డొనేట్‌చేసింది. మిల్క్ బ్యాంకుకు పంపడంతోపాటు తన స్నేహితులు, తెలిసినవాళ్లు చుట్టుపకనకలవాళ్ల పిల్లలకు కూడా తన పాలన ఇచ్చినట్లు అమెరికాలోని ఈ టెక్సాస్ నివాసి ఆలిస్సా ఒగ్లెట్రీ వెల్లడించింది. 2010లో కొడుకు పుట్టిన తర్వాత తనకు పాలు తక్కువగా వచ్చాయని, పిల్లాడు తాగిన తర్వాత పా లను పిండి మిల్క్‌బ్యాంక్‌కు ఇవ్వడం ప్రారం భించానని చెప్పింది. ఒక నర్సు సాయంతో తానీ విరాళం ప్రారంభించానన్నారు. తల్లిపాలు సరిపోకపోవడం, కవలలు జన్మించిన సందర్భాల్లో పుట్టిన వెంటనే తల్లిని కోల్పోయిన పిల్లలనను బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకులు ఆదుకుంటా యని ఆమె తెలిపింది. ఆ బ్యాంకులకు డొనేట్ చేయడం ద్వారా అవసరంలో ఉన్న చిన్నారుల ఆకలి తీర్చవచ్చని ఆలిస్సా వెల్లడించింది. ప్రైస్తుతం ఆమె వయసు 36 ఏళ్లు. 2010 నుంచి ఆమె బ్రెస్ట్ మిల్క్ డొనేట్ చేస్తున్నారు. నాలుగేళ్లలో 1569 లీటర్ల బ్రెస్ట్ మిల్క్‌డొనేట్ చేసి 2014లో ఆలిస్సా గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. టెక్సాస్‌లోని బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకుకు ఆమె డొనేషన్‌ప్రస్తుతం 2645 లీటర్లకు చేరింది. ఒక్క లీటర్ తల్లిపాలతో 11 మంది పసికందుల ఆకలి తీర్చవచ్చని మిల్క్‌బ్యాంక్ సిబ్బంది చెప్పారు. ఈ లెక్కన ఆలిస్సా ఇప్పటివరకూ డొనేట్ చేసిన పాలతో ఏకంగా 3.50లక్షలమంది చిన్నారుల ఆకలి తీర్చామని వివరించారు.

# బాలాసాహెబ్‌ను అవమానించిన కాంగ్రెస్‌తో ఉద్ధవ్‌థాకరే

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్‌షా ధ్వజం**



**ముంబయి, నవంబరు 10:** శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ థాకరేను అవమానించిన వారితోనే ఉద్ధవ్‌థాకరే అంటకాగుతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధ్వజమెత్తారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలాసాహెబ్, సావర్కర్‌లను అవమానించిన వారిపక్షాన్నే ఇప్పటికీ కొనసాగుతున్నారన్నారు. బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసిన అమిత్‌షా మాట్లాడుతూ ఎంవిఎలో భాగమైన శివసేన థాకరే, కాంగ్రెస్; ఎన్సీపీలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రతిపక్షాలు బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదని బాలాసాహెబ్ సావర్కర్లను అవమానించిన కాంగ్రెస్ పక్షంలోనే ఉద్ధవ్‌థాకరే నిలిచారని విమర్శల దాడిచేసారు. సావర్కర్‌గురించి రెండుమాటలు మాట్లాడాలని రాహుల్ గాంధీని ఉద్ధవ్‌థాక్రే కోరగలరా అని ప్రశ్నించారు.అ యోధ్య రామమందిరం, పౌరసత్వ చట్టసవరణ, ఉమ్మడి శిక్షా స్మృతి ఇలా ఎన్నో అంశాల్లో కాంగ్రెస్‌నుంచి వ్యతిరేకత వచ్చిందని, అలాంటి వారితోనే ప్రస్తుతం శివసేన అధినేత ఉన్నారన్నారు. కల్లబొల్లి వాగ్దానాలతో లాభంలేదనే అంశాన్ని ఎన్సీపీ ఎస్పీ అధినేత శరద్ పవార్‌కు తెలియచేయాలనుకుంటున్నామని అమిత్‌షా విమర్శలతో దండెత్తారు. యుపిఎ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన మహారాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం ఏంచేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ఉనికిలో ఉన్నంతకాలం మతపరమైన రిజర్వేషన్లు ఉండవని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేసారు. ఒబిసిలు, దళితులు, గిరిజనుల రిజర్వేషన్‌పరిమితిని తగ్గించి ముస్లింలకు రిజర్వేషనున్న కల్పించాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో ఎక్కడా మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించే నిబంధనలు లేవన్నారు. కాంగ్రెస్‌ను ఒబిసి వ్యతిరేక పార్టీ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకోసం ఆయన జార్ఖండ్‌లోని పలామూ, తూర్పు సింగ్భుం పొట్కాలోని ఎన్నికల సభల్లో పాల్గొని ప్రసంగించారు. జార్ఖండ్‌లోని జెఎంఎం కూటమి అత్యంత అవినీతికూటమి అని బంగ్లాదేశ్ చొర బాటుదారులకు సోరెన్‌ప్రభుత్వం రెడ్‌కార్పెట్ వేస్తోందని, వారిని ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారని విమర్శించారు. అవినీతి కాంగ్రెస్ జెఎంఎం నేతలను జైలు ఊచలు లెక్కపెట్టిస్తామని హెచ్చరించారు. లూటీకి గురయిన ప్రతి పైసాను తిరిగి వసూలు చేస్తామని అమిత్‌షా స్పష్టం చేసారు.




# సీనియర్ కాంగ్రెస్ నేత ఆప్‌లో చేరిక

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఐదుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన పార్టీ సీనియర్ నాయకుడు మతీన్ అహ్మద్ పార్టీకి రాజీనామాచేసి ఆమ్ ఆద్మీపార్టీలోచేరారు. ఆప్ జాతీయకన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆయన పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయిజ. అందుకు ముందుగానే ఈసీనియర్ కాంగ్రెస్ నాయ కుడు 1993 నుంచి 2013వరకూ ఢిల్లీలోని సీలంపూర్ స్థానంనుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్‌స్థానంనుంచే ఆయన ఆప్ తరపున పోటీచేస్తారని ఆప్‌నేతలే చెపుతున్నారు. మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలశ్యం అయినా ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు. మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరిజరబేర్ అహ్మద్, ఆయన భార్య కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుప్తాచౌదరి అక్టోబరులోనే కేజ్రీవాల్ సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. దీనితో ఢిల్లీలోని సీలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దషాక్ తగిలినట్లయింది.

# లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఓకే: ఇజ్రాయెల్



**టెల్‌అవీవ్, నవంబరు 10:** ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉత్తర సరిహద్దులోని లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా సంస్థల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిమిత కాల్పుల విరమణకు సంబంధించిన ఒప్పందం వివరాలు తెలియరాలేదు. గాజాలో ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలని లేకుంటే టెల్‌అవీవ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి పలు ఆంక్షలు విధించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ఉత్తర లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఆలోచిస్తున్నట్లు ఆ కథనాల సారాంశం. ఇప్పటివరకు లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 3,136 మంది మృతి చెందగా, 13,978 మంది గాయపడినట్లు అక్కడి మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీరిలో 619 మంది మహిళలు, 194 మంది చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది.

**గాజాపై ఇజ్రాయెల్ దాడులు:** మరోవైపు ఉత్తర గాజా స్ట్రిప్‌లో జబాలియాలోని ఓ ఇంటిపై ఇజ్రాయెల్ ఆదివారం తెల్లవారుజామున దాడులు చేసింది. ఈ దాడుల్లో సుమారు 32 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి.



# 23 మంది మత్స్యకారులను అరెస్టు చేసిన శ్రీలంక నేవీ

## పడవలు కూడా స్వాధీనం

**చెన్నై, నవంబరు 11:** తమ సముద్రజలాల్లోకి ప్రవేశించి అక్రమంగా చేపలవేట కొనసాగిస్తున్నారన్న అభియోగాలపై శ్రీలంక నావికాదళం అధికారులు 23మంది తమిళనాడు మత్స్యకారులను అరెస్టుచేసి వారి పడవలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ సముద్రజలాల సరిహద్దును కూడా దాటుకుని వారు వచ్చారని నేవీ చెప్పింది. నెడుంతీవు ద్వీపం వద్ద శ్రీలంక నేవీ పెట్రోలింగ్ పడవ వారిని చుట్టుముట్టింది.వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారిని అక్కడినుంచి కంకేశన్ తురై నేవల్ క్యాంప్‌కు తరలించింది. ఆతర్వాత జాఫ్నా మత్స్యశాఖఅ ధికారులకు అప్పగిస్తామని నేవీ అధికారులు తెలిపారు. ఇదే తరహాలో గత అక్టోబరులో కూడా 16 మంది మత్స్యకారులను రామేశ్వరంలో అరెస్టుచేసారు. అంతర్జాతీయ జలవనరుల సరిహద్దును దాటివచ్చారని వారిని అరెస్టుచేసి వారి పడవలను కూడా స్వాధీనం చేసుకున్నారు. దీనితో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖరాసి వారిని దౌత్యపరమైన సంప్రదింపులతో విడుదల చేయించాలని కోరారు. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నేవీ అరెస్టుచేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ఈసంఘటన వారి కుటుంబాల్లో కూడా అలజడి రేపుతున్నాదని, తక్షణమే దౌత్యపరమైన చర్చలు జరిపి వారిని విడుదల చేయించాలని కోరారు.

# నిజ్జర్ సన్నిహితుడు డల్లా కెనడాలో అరెస్టు



**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత్‌కు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాది అర్షదీప్ సింగ్ అలియాస్ ఆర్షదల్లా పోలీసులకు చికానకడు. కెనడా పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు తేలింది. గతనెల కెనడాలోని ఒక పట్టణంలో ఉగ్రవాదులు కాల్పులుజరిపిన సంఘటనలో దల్లాప్రమేయం ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌కు అర్షదీప్‌సింగ్ సన్నిహితుడు. గతనెల 27,28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో ఉగ్రవాదులు కాల్పులుజరపిన ఘటనలో ఆతడిప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు జంటగాఈ దర్యాప్తుచేసారు. తాజాగా ఆతడిని అరెస్టుచేసినట్లు అక్కడి అధికారవర్గాలు ధృవీకరించారు. ప్రస్తుతం ఆతడు భార్యతో కలిసి కెనడాలో నివసిస్తున్నాడు. అక్కడినుంచే పంజాబ్‌లో నేరకార్యకలాపాలకు పాల్పడినట్లు తేలింది. కాంగ్రెస్‌నేత బల్జీందర్‌సింగ్ బల్లి హత్యకు కారణం అయ్యాడు. తన తల్లి పోలీసుల కస్టడీలో ఉండటానికి కాంగ్రెస్ నాయకుడే కారణమని అందుకే హత్యచేసినట్లు పోస్టుకూడా చేసారు. మరిన్ని నేరాలకు పాల్పడుతుండటంతో భారత్ హోంశాఖ ఆతడిని 2023లోనే నిషేధిత ఉగ్రవాదిగా వాంటెడ్ లిస్టులో చేర్చింది.



# నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా జస్టిస్ గవాయి

**న్యూఢిల్లీ, నవంబరు 10:**జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా) కార్యనిర్వా హక ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు న్యాయమూర్తిజస్టిస్ బిఆర్ గవాయి నియమితులయ్యారు. ఈనెల 11నుంచి ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు కేంద్ర న్యా యశాఖ ప్రకటించింది. ఈఅథారిటీ సమాజంలోని బలహీనవర్గాలకు ఉచితంగా న్యాయసేవలను అందిస్తుంది. అథారిటీకి ప్యాట్రన్ ఇన్ ఛీఫ్‌గా చీఫ్ జస్టిస్ వ్యవహరిస్తారు. సిజెఐ తర్వాత సీనియర్మోస్ట్ జడ్జి ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా ఉంటారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా సిజెఐ కావడంతో ఇపుడు జస్టిస్‌గవాయి సిజెఐ తర్వాత అత్యంత సీనియర్ జడ్జిగా ఉన్నారు. అందుకే న్యాయశాఖ ఆయన్ను నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమించింది.

# మాస్కోపై ఉక్రెయిన్ 17 డ్రోన్ దాడులు: రష్యా



**మాస్కో, నవంబరు 10:** రష్యా-ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ యుద్ధం కొనసాగుతోంది. రష్యా రాజధాని మాస్కోను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు పేర్కొన్నారు. రామెన్‌స్కోయ్, కొలోమెన్‌స్కీ జిల్లాలతో పాటు మాస్కోకు నైరుతి దిశలో ఉన్న డొమోడెడోవో నగరంలో 12 డ్రోన్లను ధ్వంసం చేశామని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కాగా కొద్ది రోజులుగా రష్యా ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. క్షిపణులు, డ్రోన్లు, బాంబులతో రష్యా దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురుదాడులకు పాల్పడుతోంది.



బొలేరో వ్యాన్ బోల్తా

# ఒకరి మృతి, 15 మందికి గాయాలు

**శృంగవరపుకోట (విజయనగరం జిల్లా) నవంబరు 10 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఎస్ఆర్ పురం ప్రాంతంలో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టివాని పాలెం గ్రామానికి చెందిన సుమారు 40 మంది రెండు బొలేరో వాహనాల్లో ఎస్ఆర్ పురం సమీపంలో ఎగువ కొండపైన ఉన్న వైకుంఠగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ఆదివారం ఉదయం వెళ్లారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవాలయం నుంచి తిరిగి వస్తుండగా ఒక వ్యాన్ ముందుగా వెళుతూ ఒక మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద బండరాయిని ఢీ కొని బోల్తా పడింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 20 మందిలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో సూరెడ్డి కిరణ్ (25) అనే యువకుడు తలకు తీవ్రమైన గాయం తగలడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా ఈ వాహనం వెనుక వస్తున్న మరో వాహనంలో ఉన్న వారు తమ ముందు వాహనం బోల్తా పడడాన్ని గమనించి గాయపడిన వారిని వెంటనే ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మరో నలుగురు వ్యక్తులు కూడా తలకు తీవ్ర గాయాలు వ్వడం, పరిస్థితి విషమించడంతో వైద్యులు వారికి ప్రథమ చికిత్స చేసి అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన మరో పది మందికి కూడా ప్రాథమిక చికిత్స చేసి అనంతరం వారిని కూడా మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీట మునిగిన అయ్యప్ప భక్తుడు

## కాపాడే ప్రయత్నంలో మరో యువకుడు మృతి

**చిల్లకూరు, నవంబరు 10, ప్రభాతవార్త :** స్నానానికి వెళ్ళి అయ్యప్ప భక్తుడు నీట మునగడంతో మరో యువకుడు కాపాడే ప్రయత్నంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం అన్నంబాక దళితవాడలో ఆదివారం చోటు చేసుకుంది. చిల్లకూరు మండల పరిధిలోని అన్నంబాక దళితవాడకి చెందిన నెల్లూరు శ్రీకాంత్ (16), అయ్యప్ప మాల ధరించి ఉన్నాడు. కాకి ఆనందబాబు (17) మరో యువకుడుతో కలిసి ఆదివారం మధ్యాహ్నం మర్రిగుంట చెరువులో స్థానం చేస్తుండగా అయ్యప్ప మాల ధరించి ఉన్న శ్రీకాంత్ అదుపుతప్పి నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన ఆనందబాబు స్వామిని కాపాడే ప్రయత్నంలో అతను కూడా నీటిలో మునిగిపోయాడు. మూడో వ్యక్తి జరిగిన విషయాన్ని గ్రామంలో తెలపగా వెంటనే గ్రామస్తులు వచ్చి చెరువు మొత్తం వెతకగా ఇద్దరి యువకుల మృతదేహాలను బయ టకు తీశారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం గుడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా తల్లిదండ్రులు బోరుమని విలపించారు. ఆ గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సామాన్యభక్తులకు దర్శనం ప్రశ్నార్థకం

**శ్రీకాళహస్తి,నవంబరు 10 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 30 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి. అయితే దళారులు అడ్డదారుల్లో తీసుకెళ్ళి వారికి ఇబ్బందికరంగా మారింది. అంతేకాక స్థానికంగా పాలన మారింది. ఇక్కడ గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు సుదర్శనం అవకాశం కల్పించాలని మళ్ళీ మళ్ళీ రావాలనే



భావన కలగాలని ఎందుకొచ్చామబ్బా అనే నిరాశ ఉండరాదని సూచనలు చేసారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2724 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1092, రూ.1500ల టిక్కెట్లుతో 319మంది., రూ.2500ల టిక్కెట్లు 260, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 69 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 108 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 54. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షించారు.

# పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత ముఖ్యం

## ఇష్టాగోష్టి కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్త:** పాత్రికేయ రంగంలో యాజమాన్యం విధానాలు ఎంత ముఖ్యమో, పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత అంత ముఖ్యమని సీనియర్ పాత్రకేయుడు సాహితీవేత్త కె.శ్రీనివాస్ ఉద్ఘాటించారు. విజయవాడ ప్రెస్ క్లబ్లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పాత్రికేయ ప్రస్థానం విజయవాడలో సబ్ ఎడిటర్‌గా మొదలైందన్నారు. వృత్తి పరంగానే కాక, సాహిత్యపరంగా, పుస్తక ప్రదర్శన కోసం విజయవాడకు వస్తూ ఎంతోమంది మిత్రులను సంపాదించుకున్నానని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ వాసిగా ఆ ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరిస్తానని కొందరు అనుమానం వ్యక్తం చేశారని, పాత్రికేయులు కుల,మత, ప్రాంతాలకు అతీతంగా సమాజంకోసం బాధ్యతతో మెలగాలని, అందుకే తన రాతల పట్ల అనుమానం వ్యక్తం చేసిన వారు సైతం తర్వాత అభిమానించారని పేర్కొన్నారు. పాత్రికేయులు ఏ స్థాయిలో ఉన్నా నిత్యం నేర్చుకుంటూ ఉండాలని సూచించారు. మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంలోని కవితలు విశాఖపట్నంలో ఏయే ప్రాంతాల్లో కూర్చుని రాశారనే కథనం ప్రచురించడం తన పాత్రికేయ జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందని వివరించారు. ప్రస్తుత సమాజంలో పరిశోధనాత్మక జర్నలిజం లేకుండా పోయిందని, ప్రభుత్వాల్లో అవినీతి జరుగుతోందని ప్రజలకూ తెలుసని అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ చేసినా పాత్రికేయ రంగంతో అనుసంధానాన్ని కొనసాగిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీనివాస్ సతీమణి సుధ మాట్లాడుతూ వ్యక్తిగతంగా సున్నిత మనస్కులైన ఆయన ఒక గొప్ప తండ్రిగా పిల్లలను పెంచారన్నారు. శ్రీనివాస్ అరెస్టైనప్పుడు పాత్రికేయులంతా తమతో ఉన్నారు కాబట్టే ఇంత సాధించగలిగారని వివరించారు. సభాధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో అభిమానులను సంపాదించుకున్న శ్రీనివాస్ మీడియా, జర్నలిస్టుల మీద ఎక్కడ దాడులు జరిగినా వ్యతిరేకించి పోరాడటంలో ముందుం దేవారని వివరించారు. ఐజేయు కౌన్సిల్ సభ్యులు షేక్‌బాబు, విజయవాడ అర్బన్ అధ్య క్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, చిన్న పత్రికల సంఘం సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు చిగురుపాటి సతీష్, వడ్లమూడి పద్మావతి, వీరపనేని కృశ్చేవ్ మాట్లాడారు. సభకు యూనియన్ విజయవాడ అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు స్వాగతం పలు కగా సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ దంప తులకు శాలువాలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీ కృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, కోశాధికారి సయ్యద్ అహ్మద్ హుస్సేన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు సాంబశివరావు, సుబ్బారావు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. ?నగరంలోని వివిధ సామాజిక సాంస్కృతి సంస్థలు పాత్రికేయుడు, సాహితీవేత్త కె.శ్రీనివాస్‌ను సన్మానించారు.

# నేటి నుండి భవానీ మండల దీక్షలు

## దుర్గమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యులు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 10, ప్రభాతవార్త :** నేటి నుండి భవానీ దీక్షాధరుల మండల మాల ధారణలు ప్రారంభవుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్ధమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 న సత్యనారాయణపురం లోని శ్రీ శృంగేరీ శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6.30 గంటలకు కలశ జ్యోతి మహోత్సవం నగరోత్సవంగా ప్రారంభమై శ్రీ అమ్మవారి దేవస్థానంకు చేరుతుందన్నారు. అలాగే డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న అగ్ని ప్రతిష్టాపన, శతచండీయాగము, గిరి ప్రదక్షణ, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**ఆదిత్యునికి ప్రత్యేక పూజలు:** గ్రహమండలాధిపతి ఆదిత్యునికి దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆదిత్యుని పేరిట ప్రారంభమయ్యే ఆదివారం నాడు లోక కళ్యాణార్థం నిర్వంచించిన ఈ సూర్యోపాసన సేవలో ద్వాదశాదిత్యులను మంత్ర పఠనాలతో పూజించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**భక్తులరద్దీపై ఇఓ చర్యలు:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా పెద్దఎత్తున తరలివచ్చిన భక్తుల రద్దీపై ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. వన్‌టౌన్ సిఐ గురుప్రసాద్ రెడ్డితో చరి ంచారు.

**దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, శ్రీ అమ్మ వారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యులు:** ఆదివారం దుర్గమ్మవారిని టిటిడి నూతన పాలక వర్గం సభ్యులు ఆర్ఎస్ దర్శన్, తమ్మిశెట్టి జనకీ దేవి దంపతులు, అనుగోలు రంగశ్రీ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు ఆదివారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు.5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**నిత్యాన్నదానానికి రు.లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన సట్టూరి కావ్య, రాఘవేంద్ర లు ఆదివారం ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.







అన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు అనుగోలు రంగశ్రీ దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్‌రామారావు



ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సత్సంగం బృందాన్ని సత్కరిస్తున్న ఇఓ

**దుర్గమ్మవారికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సత్సంగోత్సవాంజలి:** దుర్గమ్మ ఆలయంలో మహాసత్సంగం పేరున ఆర్ట్‌ఆఫ్ లివింగ్ నేతృత్వంలో వన్‌టౌన్ వీధుల నుండి బ్రాహ్మణ వీధిమీదుగా కనకదుర్గానగర్ అక్కడినుండి కళావేదికకు పాదయాత్రగా భక్తిసంగీతం ఆలపిస్తూ బృందాలు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన ఈ అపురూప భక్తిసంగీతం, భజనల కార్యక్రమంలో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ద్వితీయ గురువులు రిషి దేవప్రీత్, సాధిక అమృత భారతి, గాయకులు ప్రత్యూష, ధీరజ్, రఘువీర, శ్రావణి, ఇందిర, రామకృష్ణల గానామృతానికి చిట్టిబాబు తబలాతో, యఙ్నేశ్ గిటార్‌తో సహకరించారు. కార్యక్రమం అనంతరం ఇఓ కెఎస్ రామారావు వారిని సత్కరించి దుర్గమ్మవారి ప్రసాదాలు, మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుర్గమ్మ భక్తులు జేజేలతో శివ నామస్మరణ, దుర్గమ్మ నామస్మరణలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు.

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

## ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కూనపరెడ్డి కన్నబాబు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పలువు రు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కూనపరెడ్డి కన్నబాబు పూర్తి అదనపు బాధ్యతలు, స్వచ్ఛంధాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, కార్మిక ,ఫ్యాక్టరీలు, బాయిలర్లు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అదరపు కార్యదర్శిగా గంధం చంద్రుడు, వ్యవసాయ, సహకార శాఖ డిప్యూటీ కార్యదర్శిగా డి,హరిత నియమితులయ్యారు.

# అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ స్కీం జీవోను అమలు చేయాలి

## ఎపిడబ్ల్యూయుజె డిమాండ్

**విజయవాడ, నవంబరు 10:** జర్నలిస్టుల హౌసింగ్ స్కీం విషయంలో గతంలో అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ పేరిట ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలని ఏపీయుడబ్ల్యూజే విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. ఏపీయుడబ్ల్యూజె విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గ సమావేశం ఆదివారం అర్బన్ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు పాల్గొని కొత్త అక్రెడిటేషన్లు, జర్నలిస్టుల హౌసింగ్ స్కీం తదితర అంశాలపై రాష్ట్ర నాయకత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా హౌసింగ్ స్కీం విషయంలో గత తెలుగు దేశం ప్రభుత్వ హయంలో జారీ చేసిన ఉత్తర్వులపై చర్చించారు. గతంలో రాజధాని ప్రాంతంలో 30 ఎకరాలు అమరావతి సొసైటీకి కేటాయిస్తూ సీఆర్డియే హ్యాపీనెస్ట్ 3కింద నాలుగు కేటగిరీల్లో అపార్ట్మెంట్‌లను నిర్మాణం చేసి ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి జర్నలిస్టుల వాటా కింద చెల్లించాల్సిన నగదుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం భరించే రాయితీని కూడా ఖరారు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. తిరిగి ఆ ఉత్తర్వులను పునరుద్ధరించడం ద్వారా జర్నలిస్టుల ఇంటి కల నిజం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు నిబంధనల పేరిట కొర్రీలు వేయకుండా అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని తీర్మానించారు. రాష్ట్ర స్థాయి ఎన్నికల నిర్వహణకు యూనియన్ అర్బన్ తరుపున మోదుమూడి మురళీ కృష్ణ ను ఎన్నికల అధికారిగా నియమిస్తూ మరో తీర్మానం చేశారు. సంయుక్త కార్యవర్గ సమావేశంలో యూనియన్ కార్యదర్శి దారం వేంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఐజెయు కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, ఏపీ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్, రెండు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఇక ఇళ్ళ స్థలాల కేటాయింపు అంశంలో గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఏ విధానాన్ని అను సరించిందో అదే విధానం, సంబంధిత జీవోను అమలు చేయాలని ఏపీ మేధావుల సంఘం అధ్యక్షుడు విజయ కుమార్ ఘంటా సీఎం చంద్రబాబుకు పంపిన ప్రత్యేక మెయిల్‌లో డిమాండ్ చేసారు.

# సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరో ఘనత

## తెలంగాణలో ఆరు నెలల వ్యవధిలో కరుడుగట్టిన 165 మంది సైబర్ నేరగాళ్ల పట్టివేత

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరో ఘనతను అందుకుంది. గత ఏప్రిల్ నుంచి ఆరు నెలల వ్యవధిలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 165 మంది కరుడుగట్టిన సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. రాష్ట్రంలో గత ఏప్రిల్ నెలలో కొత్తగా ఆరు సైబర్‌క్రైం పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసిన తరువాత ఆయా ప్రాంతాల్లో నమోదవుతున్న సైబర్ నేరాలను హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్వయంగా విచారించసాగారు. ఈ ఆరు పోలీసుస్టేషన్లకు అధికారులున్నా అజమాయిషీ అంతా హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారు లదే కావడం గమనార్హం. ఈ పోలీసు స్టేషన్లు ఏర్పాటైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులకు సంబంధించి సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వేగంగా విచారణ చేబట్టి దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో వున్న నేరగాళ్లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపు తుండడంతో మెరుగైన ఫలితాలు రాసాగాయి. ఈ క్రమంలోనే తక్కువ వ్యవధిలో 165 మంది నేరగాళ్లు పట్టుబడ్డారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో నమోదైన 76 కేసుల్లో వీరు నిందితులుగా తేలగా మొత్తం మీద తెలంగాణవ్యాప్తంగా వున్న 795 కేసులు, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న 3357 కేసుల్లో వీరు నిందితులుగా తేలింది. పట్టుబడ్డ నేరగాళ్లలో తెలంగాణతోపాటు ఎపి, అసోం, ఢిల్లీ, ఒడిశా, గుజరాత్, రాజస్తాన్, జార్ఖండ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, బెంగాల్‌కు చెందిన వారుగా తేలింది. కాగా అరెస్టయిన నేరగాళ్లలో 45 శాతం మంది డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారు కాగా 34 మంది పదవ తరగతి అంతకన్నా తక్కువ చదివిన వారు వున్నారు. 21 శాతం మంది సొంతంగా ఉపాధిపొందిన వారు కాగా తొమ్మిది శాతం మంది విద్యా ర్థులు ఉన్నారు. మూడు శాతం నేరగాళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు, 14 శాతం నిరుద్యోగులు ఉన్నారు. ఇక నేరగాళ్ల వయో పరిమితి వరకు వస్తే 49 శాతం మంది 21 నుంచి 30 యేళ్లలోపు వుంటే 28 శాతం మంది 31 నుంచి 40 యేళ్ల మధ్య వున్నారు. 10 శాతం మంది 41 నుంచి 50 యేళ్ల వయస్సు కలిగిన వారు వున్నారు. సైబర్ నేరాల వివరాలను పరిశీలిస్తే ఎక్కువగా పార్ట్‌టైం ఉద్యోగాలు, పెట్టుబడుల స్కాం వున్నాయి. దీంతోపాటు డిజిటల్ అరెస్టు, లోన్ ఫ్రాడ్, వ్యాపారం మోసాలు, సైబర్‌స్లావెరి, హ్యాకింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్ ఫ్రాడ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్, డేటింగ్ యాప్‌కు సంబంధించిన నేరాలు కూడా ఉన్నాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించడంతోపాటు అన్నివర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ల విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్లు ఏ రకంగా అయినా మోసాలకు పాల్పడే వీలుండడంతో అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.

# బిసి కులగణనకు బిజెపి అనుకూలం

## తెలంగాణ బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగణన చేయడం బిజెపి అందరి కంటే అనుకూలం అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిసి గణనకు బిజెపి అనుకూలమా? ప్రతికూలమా? అని, ఎంపి డా.లక్ష్మణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. బిసిల పట్ల వ్యతిరేకంగా నెహ్రూ నుంచి మొదలై ఇందిరా, రాజీవ్, మన్మోహన్‌సింగ్ వరకు కేంద్రంలో మీ ప్రభుత్వ విధానాలు ఉన్నారయ న్నారు. 1955లో నెహ్రూ ప్రభుత్వం వెనుబ డిన తరగతుల కోటాను సిఫార్సు ను కాకా కలేకర్ కమిషన్ నివేదికను తిరస్కరించింది మీ నెహ్రూ ప్రభుత్వం కాదా అంటూ ప్రశ్నించారు. కులగణనపై ఏయే విషయాలు బిసి, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేయాలి అని అనుకుంటున్నారో స్పష్టం చేయాలన్నారు. వ్యక్తిగత విషయాలను తెలుసుకుని దాని ద్వారా ప్రభుత్వం ఏమి చేయాలి అనుకుంటున్నారో బహిరంగంగా చెప్పాలన్నారు. మీరు పేద ప్రజలకు మేలు చేయాలి, అంటే మీకు సొంత ఇళ్లు ఉందా లేదా? రేషన్‌కార్డు ఉందా లేదా అన్న విషయాలు ఎందుకన్నారు. మంత్రి బిసి సంక్షేమానికి పాటుపడి మీ ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెచ్చి మేలుచేయాలని, అంతేగానీ, లక్ష్మణ్ మీద, కిషన్‌రెడ్డి మీ ప్రకటనలు మానుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రభుత్వం ద్వారా ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కార్యాలయ ఇంచార్జ్ ప్యారసాని వెంకటేష్, కోశాధికారి ఆకారం రమేష్‌లు పాల్గొన్నారు.



# హసీనా కోసం ఇంటర్‌పోల్ సాయం

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం వెల్లడి

**ఢాకా, నవంబరు 10:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమెను స్వదేశానికి తీసుకు వచ్చేందుకు ఇంటర్‌పోల్ సాయం కోరతామని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. నేరారోపణలకు సంబంధించి ఆమెతోపాటు దేశం వీడి వెళ్లిన అనేకమంది స్వదేశంలో విచారణ ఎదుర్కోనాల్సిందేనని ప్రకటించింది. ఇంటర్‌పోల్ ద్వారా త్వరలోనే రెడ్ కార్నర్‌నోటీసులు జారీచేస్తామని పారి పోయినవారు ప్రపంచంలో



ఎక్కడ దాక్కున్నా తిరిగి స్వదేశానికి తీసుకువచ్చి కోర్టులో నిలెబడతామని బంగ్లాదేశ్ ప్రభుత్వ న్యాయవ్యవహారాల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరిగిన విద్యార్థుల ఉద్యమంపై షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం అణచివేత ధోరణి తీవ్ర హింసకు దారితీసింది. ఈ క్రమంలో వందలాది మంది మృతిచెందారు. అధికార గణాంకాలప్రకారం 753 మంది చనిపోగా వేలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. అందుకు సంబంధించి హసీనాతోపాటు ఆమెపార్టీ నేతలపైనా అనేక కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. హసీనా ప్రస్తుతంభారత్ ప్రభుత్వ శరణార్థిగా ఆశ్రయం పొందుతున్నారు.

# తెలంగాణ విజయ డెయిరీ బకాయిల్లో రూ.50 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పాడి రైతులకు పాల బకాయిలు చెల్లించనుంది. ఈ మేరకు ఒక నెల పెడింగ్ బిల్లుల చెల్లింపు కోసం 5 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ పెండింగ్ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరో నెల బకాయిలను కూడా త్వరలోనే చెల్లించనున్నట్లు వెల్లడించారు. కాగా పాడి రైతుల నుండి 4.4 లక్షల లీటర్లను విజయ డయిరీ కొనుగోలు చేస్తోంది.

అయితే ఇటీవల కాలంలో నిధుల సమస్య ఏర్పడింది. దీంతో పాల బిల్లు పెండింగ్‌లో పడ్డాయి. తాజాగా వాటిని ఒక్కొక్కటిగా అధికారులు విడుదల చేస్తున్నారు.

# కర్ణాటకకు తెలంగాణ ఫిషరీస్ బృందం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** చేపల పెంపకం, విక్రయం, మార్కెట్లకు సంబంధించి అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మత్స్య శాఖ అధికారుల బృందం కర్నాటకలో పర్యటిస్తోంది. ఆదివారం ప్రారంభమైన పర్యటన ఈ నెల 13వ తేదీ వరకూ కొనసాగనుంది.

11-11P□g7exHMNWJQE.qxd:11-11P□g7exHMNWJQE.qxd 01/01/01 7:35 AM Page 1



# రాష్ట్రస్థాయి క్రీడలన్నీ హుస్నాబాద్‌లోనే నిర్వహిస్తాం




విజేతలను బహుమతులు అందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## క్రీడల్లో హుస్నాబాద్ రాష్ట్రంలోనే నం-1 కావాలి
## ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి
## రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త:** భవిష్యత్తులో రాష్ట్రస్థాయి క్రీడలన్ని హుస్నాబాద్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో 68వ అండర్ 14 బాయ్స్, గర్ల్స్ ఎస్‌జిఎఫ్ స్టేట్ లెవల్ హాండ్‌బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. గెలుపొందిన ఆదిలాబాద్, వరంగల్ బాలి కలు, కరీంనగర్, వరంగల్ బాలురకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్‌లో మొదటిసారి రాష్ట్రస్థాయి పోటీలు జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హుస్నాబాద్‌లోని స్టేడియం విస్తీర్ణం పెంచుకుని రాబోయే కాలంలో అన్ని క్రీడలకు హుస్నా బాద్ వేదికగా మార్చుతామన్నారు. క్రీడలకు మంచి ప్రోత్సహకాలు అందించే విధంగా ప్రభుత్వం నుండి అని రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల పియోల్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన తర్వాత స్ఫూర్తి పొంది యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరిం చారు. రాబోయో యూనివర్సిటీలో హుస్నాబాద్ నుండి అధిక సంఖ్యలో అడ్మిషన్లు పొందాలన్నారు. ఈ ప్రాంతంలో క్రీడలను పెంచేందుకు ప్రత్యేక శిక్షకుడిని నియమించామని వివిధ క్రీడల్లో వారు శిక్షణ ఇస్తున్నట్లు తెలి పారు.

**ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఉదయం సర్వే నిర్వహిస్తున్న ఇన్యూమరేటర్స్‌తో కలిసి స్వయంగా వివరాలు నమోదు చేయించుకున్నారు. ప్రజలు ఈ సర్వే పట్ల ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి అందరి వివరాలు నమోదు చేయించాలన్నారు.

**బంజారా భవన్‌కు రోడ్డు వేయండి**

హుస్నాబాద్ కేంద్రంలో ఎన్నోయేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బంజారా భవన్‌కి రోడ్డు వేసేందుకు స్థలపరిశీలన చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుకు ఆదేశించారు. గుట్టపై ఉన్న బంజారా భవన్‌వరకు ఇప్పటివరకు రోడ్డు వేయలేదని, రోడ్డు వేసేందుకు కావాల్సిన నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద అనిమేని మండపం నిర్మాణాన్ని పరిశీలించారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం
# భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్
## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), నవంబరు 10, ప్రభాతవార్త:** విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి, సర్వతోముఖాభివృద్ధి చెందిన వారుగా తయారవ్వాలంటే అది భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంతోనే సాధ్యమవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ స్పష్టం చేశారు. ఆదివారం దోమలగూడలోని భారత్‌స్కాట్స్ అండ్ గైడ్స్ 75 వార్షికోత్సవ డైమండ్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ స్కాట్స్ కూడా వసుదైక కుటుంబంలో మంచి పాత్రధారులను తయారుచేసే సంస్థగా ఉందని, ఇక్కడ నుండి వెళ్లిన విద్యార్థులు మామూలు డాక్టర్లుగా, ఇంజి నీర్లుగా కాకుండా మంచిడాక్టర్లుగా, నైపుణ్యత కలిగిన ఇంజనీర్లుగా తయార వుతారని అన్నారు. భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్‌లో 75 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ సిటిజన్స్‌ను ఆయన సత్కరించారు. అనంతరం భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ చేసిన కార్యక్రమాలపై రూపొందించిన పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఛీఫ్ కమిషనర్ బుర్ర వెంకటేశం, భవాని శంకర్, రాజ్‌గోపాల్, సి.జె.అరుణ్‌కుమార్, జి.పరమేశ్వర్, జాన్ శామ్యూల్, స్కాట్ మాస్టర్‌లు, గైడ్ కెప్టెన్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కవ్వాలలో ఖనిజ నిక్షేపాలు
## విదేశీ బృందం పరిశోధన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల అభయారణ్యంలోని ఖనిజాలు, శిలల పరిశోధన కోసం స్లొవెకియా విద్యార్థుల బృందం ఆదివారం పర్యటించింది. కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ప్రముఖ భూగోళ ఖనిజ, శిలల శాస్త్రవేత్త, డైరెక్టరు మంజుషా మహాజన్ ఆధ్వర్యంలో ఆ దేశ బృందం ఉదయం సఫారీ వాహనాల్లో అభయారణ్యంలోని గొందుగూడ, బైసన్‌కుంట, మల్యాలలోని వాచ్ టవరు పరిసర ప్రాంతాలకు వెళ్లింది. ఆయా ప్రాంతాల్లోని చెట్లు, గుట్ట లను, స్థానిక ప్రదేశాల్లోని ఖనిజాలు, శిలలను పరిశీలించారు. ఓ పెద్ద చెట్టు అందాలను చూసి ఆ బృందం సభ్యులు ఎంతో మురిసిపోయారు. ఈ సంద ర్భంగా అడవుల అందాలనుచూసి వారందరూ సంతోషం వ్యక్తం చేశారు. వారి వెంట స్థానిక ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నహీదపర్వీన్, ఎస్.శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులున్నారు.

# మనిషిని అంతర్ బహిర్గతంగా వికసింపజేసేదే నిజమైన విద్య
## అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** మనిషిని బహిర్గతంగా, అంతర్గతంగా వికసింపజేసేదే నిజమైన విద్య అని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ దేశ విద్యారంగ బలోపేతానికి ఆయన అందించిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. చదువు బానిసత్వం నుంచి ఆత్మన్యూనత నుంచి మనిషిని విముక్తుడిని చేసి నిజమైన స్వేచ్ఛను ప్రసాదిస్తుందని అన్నారు. విద్య జీవనోపాధిని కలిగించేది మాత్రమే కాదనీ, జీవిత పరమార్థాన్ని వెలికితీసేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు తొలిరోజే యూనిఫాం, పుస్తకాల అంద జేత, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు, రెసి డెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు తెలంగాణ దర్శిని వంటి ఎన్నో కార్య క్రమాలను అమలు చేస్తూ విద్యారంగం ప్రగతి పట్ల నిబద్ధతతో పనిచే స్తున్నదని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# 12న తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 10 ప్రభాతవార్త :** సురవరం తెలుగు విశ్వ విద్యాలయం ప్రతీయేడాది తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు అందజేసే సాహితీ పురస్కారాలను 2022 సంవత్సరానికిగాను ప్రదానం చేయడం జరుగుతుందని ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వై.రెడ్డి శ్యామల తెలిపారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ నెల 12వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.30గంటల నుండి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగే పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథిగా విశ్వ విద్యాలయ మాజీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తదితరులతో కలిసి ఆయా ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలు శ్రీవరదాభ్యుదము పద్యకవితకు పెండ్యాల కిషన్‌శర్మకు; కాలం వాలిపోతున్నవైపు వచన కవితకు మెర్సీ మార్గరేట్; ఆటాపాటా బాలసాహిత్యంకు ఎన్నవెల్లి రాజమౌళి; నూనెసుక్క కథ/కథానికకు కొట్టం రామకృష్ణారెడ్డి; కెరటం నవలకు డా. తాళ్ళపల్లి యాకమ్మ; అనుభూతి అన్వేషణ సాహిత్య విమర్శకు ఆచార్య వెలుదండ నిత్యానందరావు; స్వాతంత్రోద్యమ వీరుల నాటకత్రయం నాటకంకు పి.ఎ.దేవి; వీరయ్య అనువాదంకు గురుమూర్తి గుబిలి; ఆజాద్‌హింద్‌ఫౌజ్ ముస్లిం పోరాటయోధులు వచనరచనకు సయ్యద్ నశీర్ అహమ్మద్; రంగంటే ఇష్టం ఉత్తమగ్రంథానికి డా. చాగంటి తులసి లను ఘనంగా సత్కరించి సాహితీ పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 20,116 రూపాయల నగదు అందజేస్తారని శ్యామల తెలిపారు.

సాధారణ పాఠకులతోపాటు కవులు, రచయితలు, విమర్శకులు, నాటకకర్తల నుండి సూచనలను స్వీకరించి 2019, 2020, 2021 సంవత్సరాల్లో ప్రచురించబడిన పుస్తకాలను సేకరించి న్యాయనిర్ణేతలతో వివిధ దశల్లో ఎంపిక కాబడిన ఉత్తమ సాహితీమూర్తులకు ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వివరించారు.

# లండన్‌లో హైదరాబాద్ యువతికి రోడ్డు ప్రమాదం.. తీవ్రగాయాలు
## ప్రాణాపాయస్థితిలో ఉన్న బాధితురాలికి ఆస్పత్రిలో చికిత్స

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), నవంబరు 10, ప్రభాతవార్త:** యుకెలోని లండన్‌లో హిమబిందు అనే హైదరాబాద్ యువతి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా పడింది. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్యం విషమంగానే ఉంది. వివరాల్లోకి వెళితే.. అయిదు నెలల క్రితం లండన్ లోని ప్రెస్టన్ నగరానికివెళ్లిన నగరంలోని చైతన్యపురికి చెందిన హిమబిందు లండన్‌లోని బ్రోక్ హెవెన్ అనే ఆస్పత్రిలో కేర్‌టేకర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. కాగా హిమ బిందు గత నెల 24న రోడ్డు దాటుతుండగా అతివేగంగా దూసుకు వచ్చిన కారు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లారు. ఆస్ప త్రికి తరలించినట్లు లండన్ పోలీ సులు తెలిపారు. ప్రమాద కారకుడైన ట్రక్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని డ్రగ్ మత్తులో అతివేగంగా డ్రైవింగ్ చేశాడని పోలీసులు నిర్ధారణ చేశారు. ఈ విషయాన్ని హైదరాబాద్ చైతన్యపురిలో ఉంటున్న యువతి తల్లికి లండన్‌లోని బంధువులు సమాచారం అందించారు. 16 రోజులుగా ఆం దోళన చెందుతున్న తల్లి వెంకటరమణమ్మ తమ ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ప్రభుత్వం తమ కూతురు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా లండన్ వెళ్లేందుకు సాయం అందించాలని బాధితురాలి తల్లి వెంకట రమణమ్మ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.



హిమబిందు (ఫైల్)

# కుల గణనలో వ్యక్తిగత వివరాల గోప్యత అవసరం
## అనవసర అంశాలను ప్రశ్నావళి నుంచి తొలగించాలి
## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేపడుతున్న కుల గణనలో వ్యక్తిగత వివరాల గోప్యత అవసరమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అనవసరమైన అంశాలను ప్రశ్నావళి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా సేకరిస్తున్న సమాచారంతో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలన్నారు. కుల గణన సర్వే మంచిదే అయినప్పటికీ కేవలం అందుకు సంబంధించిన అంశాలకే పరిమితమవ్వాలని సూచించారు. ఇటీవల సైబర్ నేరాలు హెచ్చుమీరి కోట్ల రూపాయలను సైబర్ నేరస్థులు గల్లంతు చేస్తున్నారని... ఈ నేపథ్యంలో కులగణన సందర్భంగా సేకరిస్తున్న సెల్ నెంబర్లు, బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డు తదితర వివరాలు సైబర్ నేరగాళ్ళ చేతికి చిక్కితే ఇబ్బంది అవుతుందని.. అలా జరగకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని కూనంనేని డిమాండ్ చేశారు. అవసరంలేని వివరాలను ఈ సర్వేలో సేకరిస్తున్నారని, కొన్ని చోట్ల ఏ పార్టీ అని కూడా అడుగుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. వ్యక్తిగత గోప్యత పాటించాలని, వాటిని బహిర్గత పర్చాల్సిన అవసరం లేదని కోర్టులు చెప్పిన విషయాన్ని కూనంనేని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కుల గణనలో సేకరిస్తున్న ప్రశ్నల్లో కొన్ని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నదని, అవసరం లేని వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి స్పష్టతనివ్వాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# న్యూజీలాండ్‌లో మీట్ అండ్ గ్రీట్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆక్లాండ్ లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేచర్ సెక్రటరీ డా.వి నరసింహా చార్యులు పాల్గొన్నారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని న్యూజిలాండ్ తెలం గాణ సెంట్రల్ అసోసియేషన్ నిర్వహించింది. స్పీకర్, చైర్మన్, డిప్యూటీ చైర్మన్, అసెంబ్లీ కార్యదర్శిని శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాలతో తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (దిశితి) కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం స్టడీటూర్‌లో భాగంగా తెలంగాణ శాసనసభా బృందం న్యూజిలాండ్ చేరుకుంది.




# గ్రూప్-3 హాల్‌టికెట్లు విడుదల
## పరీక్షలు జరిగే రోజు ఉదయం వరకు డౌన్‌లోడ్‌కు అవకాశం
## 17, 18 తేదీల్లో పరీక్షలు
## ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఆ రాష్ట్రంలో ఈ నెల 17, 18 తేదిల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలకి సంబంధించిన హాల్ టికెట్లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. గ్రూప్-3 హాల్ టికెట్లను ఈ నెల 10 నుంచి విడుదల చేస్తామని అక్టోబర్ 30న ప్రకటించిన టీజీపీఎస్సీ.. అన్నట్టుగా ఆదివారం(నవంబర్ 10) నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులకి అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ ప్రకటించింది. తెలంగాణ గ్రూప్3 పరీక్షలు నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. రోజుకు రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 17న.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్1.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్2 నిర్వహించనున్నారు. ఈ నెల 18న పేపర్3 పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 1380 గ్రూప్3 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 29/2022ను డిసెంబర్ 30, 2022న జారీ చేసింది. గ్రూప్-3 పోస్టుల కోసం రాష్ట్రంలో 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. పేపర్1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ అంశాల నుంచి ప్రశ్నలు ఉంటాయి. పేపర్2లో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. ఇక పేపర్3లో ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ వంటి అంశాల నుంచి ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో పేపరుకు 150 మార్కుల చొప్పున మొత్తం 450 మార్కులకు పరీక్షలు నిర్వహించనున్నారు.

# భాషా పండితులందరికీ పదోన్నతులు కల్పించాలి
## ఉపాధ్యాయుల ప్రమోషన్లతో పాఠశాలలు శక్తివంతం
## ఆర్‌యుపిపిటికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి
## రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిగిలిపోయిన భాషా పండితులందరికీ పదోన్న తులు కల్పించాలని రాష్ట్రీయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యుపిపిటి) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తికి చేసింది. ఉపాధ్యాయుల ప్రమోషన్లతో రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు శక్తివంతమయ్యాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతికృష్ణ తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు సంఘం నేతలు తెలిపారు. భాషా పండితులందరికీ పాఠశాల సహాయకులుగా ప్రమోషన్లు కల్పించడం వలన ఉన్నత పాఠశాలలు శక్తివంతం అయ్యాయని.. పిల్లలకు ఉపయోగపడే ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

లాంగ్వేజెస్‌ల్లో రాణిస్తే విద్యార్థులు జీవితంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. విద్యార్థులలో ఈ శక్తిని పెంచడానికి ప్రతి ప్రాథమిక పాఠశాలలోనూ భాషను బోధించే ప్రత్యేక ఉపాధ్యాయున్ని నియమించాలని కోరారు. రాష్ట్రంలో మిగిలి పోయిన భాషా పండితులందరికీ తెలుగు, హిందీ, ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక తెలుగు, ఒక హిందీ ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని... 1/2005 చట్టాన్ని రద్దుచేసి పండితులకు నోషనల్‌గా సీనియార్టీ అర్హత కల్పించాలి. తెలు గు, హిందీ, ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ల పక్షాన నిజాయితీగా, నిర్భీతిగా సంఘం పోరాడుతోందని తెలిపారు. 1927 లో ఏర్పడిన ఆర్‌యుపిపిటికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని కోరారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ ఫ్రెండ్స్ విత్ బెనిఫిట్స్
## తెలంగాణ బిజెపి ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఫ్రెండ్స్ విత్ బెనిఫిట్స్ అన్నట్లుగా సపోర్టు చేసుకుంటున్నాయని తెలంగాణ బిజెపి ట్వీట్ చేసింది. కెసిఆర్ గొర్రెల స్కామ్‌పై ట్విట్టర్ వేదికగా స్పందించారు. ట్రిప్పుకు 126 గొర్రెలను గుటుక్కుమన్న గొప్పోల్లు అని విమర్శలు చేసింది. దీనిపై లాలూ యాదవ్‌కు చెందిన అప్రసిద్ధ దాణా స్కామ్‌ను మరిచేలా చేయ గలిగింది ఎవరైనా ఉన్నారంటే, అది కల్వకుంట్ల గొర్రెల కుంభకోణమేనని ఆరోపించారు. ఈ లాజిస్టికల్ అద్భుతాన్ని వెలికి తీసినందుకు కాగ్‌కి ధన్య వాదాలు అని ప్రత్యేకంగా ట్విట్టర్‌లో పేర్కొంది. ఇక లాజిక్ మరియు ఫిజిక్స్ రెండింటినీ ధిక్కరించి, సింగిల్‌ట్రిప్ ఇన్ వాయిస్‌లు సృష్టించవచ్చనే నమ్మ శక్యం కాని రవాణా సామర్థ్యాలను బహి ర్గతం చేయగలరని ఎవరు ఊహి స్తారని చెప్పింది. ఈ స్కాంలో అంబులెన్స్ 84 గొర్రెలను, ద్విచక్ర వాహనం 126 గొర్రెలను ధైర్యంగా లాగుతున్నదన్నంటూ ట్వీట్ చేశారు. అదేవిధంగా క్యాబ్ 168 గొర్రెలకు వసతి కల్పిస్తున్నదని, అదేవిధంగా ఆటోలో 126 గొర్రెలను ఎక్కించుకుని వెళ్తున్నదని బయటపడిందని ఎద్దేవా చేసింది. ఇంతలో ఫ్రెండ్స్ విత్ బెన్‌ఫిట్స్‌లా కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచం ఏర్పాటుచేసి, బయటపడేందుకు మార్గం చూపుతోందని తెలంగాణ బిజెపి తన ట్వీట్‌లో పేర్కొంది.

# కెసిఆర్ చేసిన సర్వే ఏమైంది?
## సమగ్ర సర్వేపై బిజెపి వ్యతిరేకం కాదు..
## సర్కారు చిత్తశుద్ధిపై జనానికి నమ్మకం లేదు
## కేంద్రమంత్రి బండి సంజయ్



**భీమదేవరపల్లి నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ చేసిన సర్వే ఏమైందని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ప్రశ్నిం చారు. ఆదివారం రోజున భీమదేవరపల్లి మండలం రంగయ్య పల్లె గ్రామంలోని బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం పిడుగుపాటుకు ఇల్లు దగ్ధమైన ఎర్ర బోసు రాధిక పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలోనే కెసిఆర్ చేసిన సమగ్ర సర్వే ప్రభుత్వానికి అందించాలని సర్వేకు ఖర్చయిన మొత్తాన్ని కేసీఆర్ దగ్గర ముక్కుపిండి వసూలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర సర్వేకు బిజెపి వ్యతిరేకం కాదని తెలంగాణ ప్రభుత్వం పైనే ప్రజలకు చిత్తశుద్ధి నమ్మకం లేదని అన్నారు. సమగ్ర కుల గణన సర్వే కోసం వెళ్తే ప్రజలు 6 గ్యారెంటీలపై వృద్ధులు పెన్షన్‌పై కళ్యాణ లక్ష్మీపై ప్రభుత్వం ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. వరి పంటపై ఇచ్చే బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోలు కేంద్రాలని ఆలస్యంగా ప్రారంభిస్తున్నారని అన్నారు.

## నేడు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ కేంద్రంలో
# బిజెపి ఎంపి లక్ష్మణ్ పర్యటన

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు సోమవారం ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీతో పాటు జైకేసారం గ్రామాలలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్. కె.లక్ష్మణ్ పర్యటిం చనున్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియ జేసేందుకు ఈ పర్యటన చేస్తున్నట్లు తెలిపారు.

# హైడ్రా అమలులో అడ్డంకులు సర్వసాధారణం.. వ్యవస్థను తప్పబట్టడం సరికాదు
## హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** హైడ్రా వ్యవస్థ ద్వారా భూకబ్జాలు, చెరువుల కబ్జాలు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రక్షాళన చేస్తున్న సమ యంలో ఎన్నో ఆటుపాట్లు ఎదురవవడం సర్వసాధా రణమని, కానీ ఈ వ్యవస్థనే తప్పుబట్టడం మంచి కాదని ఆ శాఖ కమీషనర్ ఎ.వి.రంగనాథ్ అన్నారు. ఆదివారం నగరంలోని అశోక్‌నగర్‌లోని సిఎస్‌బి ఐఏఎస్ అకాడమిలో అకాడమి, టైలరో సంయుక్త ఆధ్వర్యంలో ప్రాజెక్టు కల్పతరు-3 పేరుతో ప్రతిభ కనబర్చిన 10 మందికి ఉచిత శిక్షణ, టాప్-200లో వచ్చిన వారికి సివిల్స్ మెటీరియల్స్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎ.వి.రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ధైర్యంతో హైడ్రాను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవల తాను బెంగుళూరుకు వెళ్లిన సందర్భంలో అక్కడి ప్రముఖులు ఈ అంశాన్ని ప్రస్తావించారని, ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగు తోందని, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో హైడ్రా ఏర్పాటు చేసి తనపై ఎంతో బాధ్యతను పెట్టారని అన్నారు. ప్రధానంగా హైడ్రా ద్వారా కబ్జాలలో ప్రభుత్వ భూములను ఇతర వాటిని స్వాధీనం పరిచే కార్యక్రమాన్ని పకడ్భంధీగా అమలు చేస్తున్నా మన్నారు. హైడ్రా ద్వారా మార్పు దిశగా తీసుకెళ్తున్నా మన్నారు. 20 సంవత్సరాల కింద అశోక్‌నగర్ రోడ్లపై తిరుగుతూ సివిల్‌సర్వీసెస్ కోసం కోచింగ్ తీసుకున్న వారిలో తాను ఒకడినని, వివిధ సబ్జెక్స్‌లపై మాట్లాడుకునే వాళ్లమని, చదువుకునే వాళ్లమని, అశోక్‌నగర్ ప్రాంతం కోచింగ్‌కు ఎంతో ప్రసిద్ది అని అన్నారు. సిబిఎస్ అకాడమి అధినేత్రి బాలలత తనకున్న వైకల్యాన్ని అధిగమించి ఎంతో మందిని ఐఎఎస్, ఐపిఎస్‌లుగా తీర్చిదిద్ది దేశానికి గొప్ప అధికారులను అందించారన్నారు. అంగవైకల్యం శరీరానికి కాదని, దానిని అధిగమించి లక్ష్యం వైపు ముందుకు సాగడం స్ఫూర్తిదాయకంగా నిలు స్తుందన్నారు. ఆమె ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాకుండా ముందుకు సాగుతోందన్నారు. బాలలత మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతను ప్రోత్స హించడమే లక్ష్యమన్నారు. కల్పతరు స్కాలర్ షిప్ పరీక్షకు పదివేల మందికిపైగా యువతీ యువకులు దరఖాస్తు చేయగా సుమారు నాలుగువేల మందికిపైగా హాజరవడం ఇందులో పది మందికి తమ అకాడమి ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు వివ రించారు. కార్యక్రమంలో టైలరో సిఇఒ జె.ఐశ్వర్య, సెట్విన్ ఎండి కె.వేణు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.




ప్రాజెక్టు కల్పతరు-3 పేరుతో బహుమతులు అందిస్తున్న హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, చిత్రంలో సిఎస్‌బి అకాడమి అధినేత్రి బాలలత, సెట్విన్ ఎండి కె.వేణుగోపాలరావు, టైలరో సిఇఒ జె.ఐశ్వర్య.

11-11pg10exHK.qxd:11-11pg10exHK.qxd 01/01/01 6:31 AM Page 1



# వన్డే సిరీస్ పాకిస్థాన్ కైవసం




## 2-1 తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో పాక్ చాలా రోజుల తర్వాత తమ స్థాయి మేర రాణించింది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై మట్టి కరిపించి వన్డే సరీస్‌ను కైవసం చేసుకోవడం విశేషం. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను పాకిస్తాన్ 2-1 తేడాతో ఆధిక్యం సంపాదించింది.ఆదివారం జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 31.5 ఓవర్లలో 140 పరుగులకే కుప్ప కూలింది. పాక్ పేసర్లు షాహీన్ అఫ్రిది 3/32, నసీం షా 3/54, హారీస్ రౌఫ్ 2ఝ24, మోహ్మద్ హస్నైన్ 1/24తో ఆస్ట్రేలియా పతనాన్ని శాశించారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో సీన్ అబాట్ 30 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, మాథ్యూ షార్ట్22 పరుగులు, అరోన్ హార్డీ 12 పరుగులు, ఆడమ్ జంపా 13 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 12 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోరు చేశారు. జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ 7 పరుగులు, కెప్టెన్ జోస్ ఇంగ్లీస్ 7 పరుగులు, కూపర్ కన్నోలీ 7 పరుగులు, మార్కస్ స్టోయినిస్ 8 పరుగులు చేయగా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, లాన్స్ మోరిస్ ఒక్క పరుగు కూడా దారుణంగా విఫలమయ్యారు. అనంతరం 141 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్ 26.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింఇ. పాక్ ఇన్నింగ్స్‌లో సైమ్ అయూబ్ 42 పరుగులు, అబ్దుల్లా షఫీక్ 37 పరుగులతో రాణించగా, బాబర్ అజమ్ 28 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 30 పరుగలు చేసి అజేయంగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో లాన్స్ మోరిస్‌కు 2 వికెట్లు దక్కాయి. కాగా, ఈ సిరీస్‌లో తొలి వన్డేలో ఆస్ట్రేలియా గెలుపొందగా, పాకిస్థాన్ వరుసగా రెండు, మూడు వన్డేల్లో జయకేతనం ఎగురవేసింది.

# ప్రపంచ ఛాంపియన్ పంకజ్



## 28వ సారి టైటిల్ సాధించిన భారత్ స్టార్

**హైదరాబాద్:** భారత్ దిగ్గజ క్యూయిస్టు, స్టార్ ఆటగాడు పంకజ్ అధ్వానీ ప్రపంచ ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించాడు. తనకు సాటి మరెవరూ లేరని మరోసారి నిరూపించారు. ఒకటి కాదు, రెండు కాదు, పది కాదు, 28 సార్లు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌గా నిలిచి కొత్త చరిత్ర లిచంచాడు. దోహా వేదికగా ముగిసిన ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో పంకజ్ 4-2తో ఇంగ్లండ్‌కు చెందిన రాబర్ట్ హాల్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. ఆసక్తికరంగా సాగిన తుది పోరులో హాల్ తొలి గేమ్‌ను కైసవం చేసుకోగా, ఆ తర్వాత పంకజ్ అద్భుతంగా పుంజుకున్నాడు. రెండు, మూడు గేములు గెలిచి జోరు మీదున్న పంకజ్‌కి రాబర్ట్ హాల్ నాలుగు, ఐదు గేముల్లో చెక్ పెట్టాడు. దీంతో వీరిద్దరి మధ్య పోరు ఉత్కంఠభరితంగా మారింది. చివరి గేమ్‌లో గెలిచిన పంకజ్ టైటిల్‌ను తన ఖాతాలో మరోసారి వేసుకున్నాడు. కాగా 2016 నుండి వరుసగా ప్రపంచ టైటిళ్లు కొల్లగొడుతున్న పంకజ్‌కు ఇది వరుసగా 7వ ప్రపంచ టైటిల్ కావడం విశేషం. పంకజ్ సుదీర్ఘ ఫార్మాట్‌లో 9 సార్లు టైటిల్‌ను గెలుచుకున్నాడు. గతంలో అతడు పాయింట్ల ఫార్మాట్‌లో 10 సార్లు, లాంగ్ ఫార్మాట్‌లో 8 సార్లు, స్నూకర్‌లో 8 సార్లు, టీమ్ ఫార్మాట్‌లో ఒకసారి ప్రంచ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక 1999లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన పంకజ్ ఇంగ్లండ్‌లో జరిగిన ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నడు. 2005లో ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. గ్రాండ్ డబుల్ సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించి భారత్‌కు బంగారు పతకాన్ని అందించాడు. 2010 ఆసియా క్రీడల్లో సింగిల్స్‌లో పాల్గొని స్వర్ణాన్ని సాధించాడు. 2006 ఆసియా క్రీడల్లోనూ స్వర్ణం కైవసం చేసుకున్నాడు.

## ఐఎస్‌ఎల్ ఫుట్‌బాల్ సూపర్ లీగ్‌లో..

# 1000వ మ్యాచ్ డ్రా



**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) చరిత్రలో 1000 ఫుట్‌బాల్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్, చెన్నాయిన్ ఫుట్‌బాల్ క్లబ్ మధ్య జరిగిన పోరులో 1-1 గోల్స్‌తో డ్రా అయింది. ముంబై జట్టు తరపున నాదన్ రోడ్రిగ్స్ 53వ నిమషంలో ఒక గోల్ సాధించగా, చెన్నైయన్ జట్టు తరపున కెప్టెన్ ర్యాన్ ఎడ్వర్డ్స్ 60వ నిముషంలో ఏకైక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్లు పోరాడాయి. ఇరు జట్లు చెరో 14 షాట్లు ఆడగా, అందులో ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా నాలుగేసి సార్లు దాడులు చేశాయి. ముంబై జట్టు చిన్న చిన్న పాస్‌లతో ముందుకు సాగగా, చెన్నాయన్ జట్టు 15 ఫౌల్స్ చేసింది. ఈ ఫలితంతో 8 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 3 పరాజయాలు, 2 గ్రాలు నమోదు చేసుకున్న చెన్నాయన్ జట్టు 12 పాయింట్లతో పట్టికలో 4వ స్థానానికి చేరగా, 10 పాయింట్లు ఖాతాలో ఉన్న మంబై జటుటన 8వ స్థానంలో ఉంది. ఇక ఈస్ట్ బెంగాల్, మొహమ్మదాన్ స్పోర్ట్స్ క్లబ్ మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కూడా 0-0తో డ్రాగా ముగిసింది. ఇరు జట్లు గోల్ సాధించడంలో విఫలమయ్యాయి.







# టి20లో ఇంగ్లండ్ శుభారంభం

## 8 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. బార్బోడస్ వేదికగా జరిగిన తొలి టీ20లో వెస్టిండీస్‌పై 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. విండీస్ బ్యార్లలో నికోలన్ పూరన్ 38 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రస్సెల్ 30 పరుగులు, రొమారియో షెపర్డ్ 35 పరుగులతో రాణించారు. మిగిలిన బ్యాటర్లలో బ్రాండన్ కింగ్ 3 పరుగులు, ఈవెన్ లీవ్స్ 13 పరుగులు, రూథర్‌ఫర్డ్ 2 పరుగులు, అచల్ హుస్సేన్ 2 పరుగులుతో సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, సిమ్రాన్ హెట్‌మయర్, షామర్ జోసెఫ్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. ఇక ఇంగ్లండ్ బౌలర్లలో షకీబ్ మహ్మద్ 4 వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ 3 వికెట్లు, ఓవర్టన్, లివింగ్ స్టోన్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 183 పరుగుల భారీ లక్ష్యాన్ని 16.5 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయిన ఇంగ్లండ్ ఊదిపడేసింది. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. 54 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, జాకబ్ బెతల్ 58 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు. వెస్టిండీస్ బౌలర్లలో మోటీ, షెపర్డ్ తలా ఒక వికెట్ మాత్రమే సాధించారు.




## ఐపిఎల్ మెగా వేలంలో..

# ఈ ప్లేయర్లు టూ మచ్ కాస్ట్

## టీమిండియాలో వీరు లక్కీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి ఆటగాళ్ల మెగా వేలానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల చివరి వారంలో మెగా వేలం జరగనున్నందున ఫ్రాంచైజీలు సత్తా కలిగిన ఆటగాళ్లపై దృష్టి సారించాయి. ఈ మెగా వేలం కోసం మొత్తం 1,574 మంది ప్లేయర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 1,165 మంది భారత్‌తో పాటు, మరో 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. వీరిలో కొందరు ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఎదురుకానుంది. దీంతోఅత్యంత ఖరీదైన ఐదుగురుప్లేయర్లపై వివిధ ఫ్రాంచైజీలు దృష్టిసారించాయి. ఐపీఎల్-2016 నుండి ఢిల్లీ క్యాపిటల్స్‌లో రిషబ్ పంత్ కీలకంగా వ్యవహరించాడు. అయితే అనూహ్యంగా ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకోకుండా అతడిని విడుదల చేసింది. ఈసారి వేలంలో రిషబ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ భారీగా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది. రిషబ్ కోసంఇతర ఫ్రాంచైజీలు సైతంకొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నాయి. వేలంలో పెద్ద బిడ్‌లు వేయడానికి కూడా వెనుకాడని పరిస్థితి ఉంది. పంత్ ఎలాంటి ప్రమాదరకమైన ఆటగాడో అనేది తెలిసిన ఫ్రాంచైజీలు అతని కోసం ఎదురు చూస్తున్నాయి. అలాగే గత ఐపీఎల్ లో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ 3వ టైటిల్ గెలుచుకుంది. అయినప్పటికీ కోల్‌కతా అతనిని ఉంచుకోలేదు. పెద్ద ఫ్రాంచైజీలు ఇప్పటికే శ్రేయస్‌తో టచ్‌లోఉన్నాయి. అతనిని తమజట్టుకు కెప్టెన్సీ చేయాలని కోరుతున్నాయి. దీంతో వేలంలో ఈ భారత్ ఆటగాడిపై కోట్లు కురిపించేందుకు రెడీ అవుతున్నాయి. ఇక చాలా కాలం తర్వాత ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్ జోస్ బట్లర్ కూడా వేలంలో అమ్ముకానికి రానున్నాడు. ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టులోబట్లర్ వంటిప్రమాదకరమైన బ్యాట్స్‌మన్‌ను చేర్చుకోవాలని చూస్తున్నాయి. ఈ సారి అతడిని రిటైన్ చేయకూడదని రాజస్థాన్ రాయల్స్ నిర్ణయించుకోవడం ఆశర్యపరిచింది. బట్లర్ ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో ఆడిన 17 మ్యాచ్‌ల్లో 7 సెంచరీలు, 19 హాఫ్ సెంచరీలతో కలిపి మొత్తం 3582 పరుగులు చేశాడు. ఇతనికోసం వివిధ ఫ్రాంచైజీలు ఎంత సొమ్ము అయినా ఖర్చు చేసేందుకు వెనుకాడడం లేదు. కాగా ఐపీఎల్-2025 కోసం లక్నో సూపర్ జెయింట్స్ కేఎల్‌రాహుల్‌ను రిటైన్ చేయలేదు.ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుని రాహుల్‌ను బయటకు పంపించింది. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యహరించిన అనుభవం రాహుల్‌కు ఉంది. అతని సామర్థ్యాన్ని చూసి చాలా ఫ్రాంచైజీలు అతడిని తమ జట్టులో భాగం చేయాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. అలాగే లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ గత 6 సీజన్లలో పంజాబ్ కింగ్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. కానీ ఈ సారి ఫ్రాంచైజీ అతన్ని రిటైన్ చేయలేదు. ఇది పంజాబ్ పెద్ద తప్పిదం చేసినట్లయింది. మెగా వేలంలో అర్షదీప్ వంటి ప్రతిభావంతులైన బౌలర్‌ను కొనుగోలు చేయడం ఆ ఫ్రాంచైజీకి అంత సులభం కాదు. అతడు 65 మ్యాచ్‌ల్లో 76 వికెట్లు తీశాడు. అనేక ఇతర ఫ్రాంచైజీలు అర్షదీప్‌ను కొనుగోలు చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

# ఈక్విటీల్లోనూ క్రెడిట్ కార్డు యూసేజ్

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారతదేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగింది. ప్రస్తుతం కార్డుల వినియోగం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంటుందని నిపుణులు సైతం హెచ్చరించిన సంగతి తెలిసిందే. సాధారణంగా షాపింగ్, కిరాణా కొనుగోళ్లు, గృహోపకరణాల కొనుగోళ్లకు ప్రధానంగా క్రెడిట్ కార్డులను భారతీయులు ఉపయోగిస్తుంటారు. వీటిని ఎక్కువగా క్యాష్ బ్యాక్స్, రివార్డ్స్, ఇఎంఐ ఎంపికల కోసం ఉపయోగిస్తుండటం మనకు సాధారణంగా తెలిసిందే. క్రెడిట్‌కార్డులు సాధారణంగా 40రోజులు క్రెడిట్ సైకిల్ కలిగి ఉంటాయి. ఈ కాలంలో యూజర్లు తమకు అవసరమైన వస్తువులను ధరలు చూడకుండా కార్డు సహాయంతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేయటం మనం గమనిస్తూనే ఉన్నాం. అయితే ఈ ఆర్థిక సాధనాన్ని పెట్టుబడి



కోసం ఉపయోగించవచ్చనే విషయం మనలో చాలా మందికి అస్సలు తెలియదు. అయితే పెట్టుబడులకు దీనిని సద్వినియోగం చేసుకోవటం వల్ల కార్డు ద్వారా అదనపు ఆదాయాన్ని, సంపదను సృష్టించుకోవటానికి వెసులుబాటు ఉంటుంది. ఉదాహరణకు మార్కెట్లో ఆకర్షనీయమైన వాల్యుయేషన్ ఉన్న షేర్లను గమనించినప్పుడు దానిలో ఇన్వెస్ట్ చేయాలని చాలా మందికి అనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో తమ వద్ద లిక్విడిటీ తక్కువగా ఉండటంతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. దీనిని అధిగమించటానికి క్రెడిట్ కార్డును వినియోగించవచ్చు లేదా సదరు మొత్తాన్ని కార్డుపై రుణంగా పొందవచ్చు. అప్పు చేసి డబ్బును పెట్టుబడిగా పెట్టడం సరైనది కానప్పటికీ కొన్ని సందర్భాల్లో మాత్రం ఆచరణీయమైన ఎంపికగా అన్వేషించవచ్చు.స్వల్పకాలిక ఫైనాన్సింగ్: సమీప భవిష్యత్తులో స్టాక్ పెరుగుతుందని మీకు ఖచ్చితంగా తెలిస్తే.. దీని నుంచి మంచి రాబడిని మిస్ కాకూడదు అనుకున్నప్పుడు మీరు పెట్టుబడి ప్రయోజనం కోసం క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించవచ్చు. అయితే ఇది ప్రమాదకరమైన ఎంపిక ఎందుకంటే ఇన్వెస్టర్ అంచనాలు తప్పితే నష్టాలతో పాటు ఫైనాన్స్ క్రంచ్ లిక్విడిటీ సమస్యలను కలిగించే ప్రమాదం ఉంది. అధిక నిల్వలను నివారించడం: మీరు పెట్టుబడి కోసం క్రెడిట్‌ని ఉపయోగించాలని ఎంచుకుంటే సకాలంలో మొత్తం బిల్లు చెల్లించటానికి డబ్బు ఉండేలా చూసుకోవటం ఉత్తమం. లేకపోతే లేటు పేమెంట్ల వల్ల కట్టాల్సి వచ్చేవడ్డీలభారం స్టాక్ పెట్టుబడుల నుంచి వచ్చిన లాభాలను ఆవిరి చేస్తుంది. నగదు అడ్వాన్స్: మీరు క్రెడిట్ కార్డ్ నుండి నగదు అడ్వాన్స్ కూడా తీసుకోవచ్చు. పెట్టుబడి కోసం డబ్బును ఉపయోగించవచ్చు. ఇది సాధారణంగా అధిక రుసుములు, వడ్డీ రేట్లతో వచ్చి ఖరీదైన ఎంపికగా మారుతుంది. అందువల్ల క్రెడిట్ కార్డుపై తీసుకునే లోన్ అధిక వడ్డీతో వచ్చినప్పుడు వచ్చే నష్టాలను ఇన్వెస్టర్లు ముందుగానే గుర్తించటం మంచిది. స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం అనేది స్వాభావిక నష్టాలను కలిగి ఉంటుంది. అరువు తెచ్చుకున్న డబ్బును ఉపయోగించడం వలన ఆ నష్టాన్ని పెంచుతుందని గుర్తించాల్సిన అంశం.

# ఎఐ, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో పెరిగిన ఆఫర్లు

**ముంబై, నవంబరు 10:** ఎఐ, మెషిన్ లెర్నింగ్ (ఎఐ) వంటి నూతన టెక్నాలజీతో అక్టోబర్‌లో వైట్ కాలర్ జాబ్స్ 10శాతం పెరిగాయని నౌక్రి జాబ్‌స్పీక్ ఇండెక్స్ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ అండ్ గ్యాస్ (18%), ఫార్మా అండ్ బయోటెక్ (12%), ఎఫ్‌ఎంసిజి (8%), ఐటి (6%) ఈ నాలుగింటిలో గత ఏడు నెలల్లో ఐటీ ఉద్యోగ నియామకాల్లో గణనీయమైన వృద్ధి నమోదు చేసింది. ఎఐ, ఎంఎల్ రంగాల్లో అసాధారణంగా 39% వార్షిక, 2% నెల వారీ వృద్ధిని సాధించాయి. వైట్ కాలర్ నియామకాల్లో 28% పెరుగుదలతో ఐటి యునికార్న్లు అద్భుత పనితీరును ప్రదర్శిస్తున్నాయి. మొత్తంమీద గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు) 17% వార్షిక పెరుగుదలతో స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. ఈ జిసిసిలలో కోల్‌కతా 68.46% వృద్ధి, అహ్మదాబాద్ 47.68% వృద్ధితో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెంటర్లుగా నిలిచాయి. అంతర్జాతీయ కంపెనీలు భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయని తాజా సూచీలు నిర్ధారిస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో డేటాసెంట్రిక్ రోల్స్ నియామకాలు అక్టోబరులో వృద్ధికి దారితీశాయని ఇండెక్స్ హైలైట్‌చేసింది. 24% వార్షిక వృద్ధితో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో 16 శాతంతో తెలంగాణ, 12 శాతంతో కర్ణాటక, 9 శాతంతో ఆంధ్రప్రదేశ్, 7 శాతంతో కేరళ నిలిచాయి. హైదరాబాద్, చెన్నై రీసెర్చ్ అండ్ అనలిటిక్స్ ఇండస్ట్రీ నియామకాల్లో అగ్రగామిగా ఉన్నాయి. ఇవి వరుసగా 51, 50ఆకట్టుకునే రీతిలో వృద్ధిని కొనసాగిస్తున్నాయి. కొచ్చిన్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బిఎఫ్‌ఎస్‌ఐ) 40శాతం వార్షిక పెరుగుదలను సూచిస్తుంది. 2024లో మందగమనంలో సాగుతున్న ఫ్రెషర్స్ నియామకాలు అక్టోబర్‌లో 6% వార్షిక పెరుగుదలతో సానుకూలంగా మారింది. ఆర్కిటెక్చర్ అండ్ ఇంటీరియర్ డిజైన్‌లో 57%, కెపిఒ అండ్ అనలిటిక్స్ 39%,అగ్రికల్చర్ అండ్ డైరీ 36% రంగాలు ఫ్రెషర్స్ నియామకాల్లో పెరుగుదలకు దోహదం చేశాయని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫ్రెషర్స్ నియామకాల్లో వేగం వ్యాపార విస్తరణకు బలమైన సూచికని, రాబోయే గ్రాడ్యుయేట్‌లకు మరిన్ని అవకాశాలను అందిస్తుందని నౌక్రి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ అన్నారు.



# వాణిజ్యం

# పసిడి పెట్టుబడులతో లాభాలే!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారతదేశ ప్రజలకు బంగారంతో అవినాభావ సంబంధం ఉంది. యేళ్లుగా బంగారాన్ని కేవలం పెట్టుబడిగా కాకుండా ఆభరణాలు వాడడం పరిపాటి. భారతదేశంలో బంగారం లేని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఒక్కసారిగా పెట్టుబడిదారులంతా బంగారం బాట పట్టడంతో సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా బంగారం ధర పైపైకి ఎగబాకింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ విశ్లేషణ ప్రకారం బంగారం ప్రస్తుతం సానుకూలంగా స్థిరంగా ఉంది. పెట్టుబడిదారులకు వారి పోర్ట్‌ఫోలియోలలోని ఇతర విభాగాలలో కొనుగోలు శక్తిలో పతనాన్ని భర్తీ చేయడంలో సహాయపడుతుంది. భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు పెరుగుతున్న ఇంధన వ్యయాలు వంటి అంతరాయాల కారణంగా ద్రవ్యోల్బణ ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ కారణంగా, బంగారం చాలా సురక్షితమైన ఎంపిక అవుతుంది. బంగారం పోర్ట్‌ఫోలియో డైవర్సిఫికేషన్‌లో గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా స్టాక్స్‌లో పెట్టుబడికి వెళ్లే వారు తమ పెట్టుబడిని కొంత మేర బంగారంలోకి మళ్లిస్తే తక్కువ నష్టాలతో బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేటు విధానాలు కూడా బంగారం డిమాండ్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. ద్రవ్యోల్బణం సమయంలో ఆర్థిక వ్యవస్థను మందగించడానికి అనేక కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతాయి. అయినప్పటికీ పెరుగుతున్న వడ్డీ రేట్లు రుణ వ్యయాలను పెంచుతాయి. ఇది వినియోగదారుల వ్యయం తగ్గడానికి, అలాగే ఆర్థిక వృద్ధిని మందగించడానికి దారితీస్తుంది. దీంతో పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లుతారు. కాబట్టి బంగారం ధర పెరుగుతుంది. ముఖ్యంగా యువ పెట్టుబడిదారులు బంగారం సామర్థ్యాన్ని గుర్తించడం ఇప్పటికే ప్రారంభించారని నిపుణులు చెబుతున్నారు. క్రిప్టోకరెన్సీ వంటి అధిక అస్థిరత పెట్టుబడులకు ఇది స్థిరమైన ప్రత్యామ్నాయంగా ఉంది. బంగారం అధిక వృద్ధి స్టాక్స్‌లా వేగవంత



మైన రాబడిని అందించనప్పటికీ ఇది దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలకు, ప్రత్యేకించి మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వ్యక్తులకు విలువైనదిగా ఉంటుంది. ఇన్వెస్టర్లు ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా హెడ్జ్, అస్థిరతకు వ్యతిరేకంగా బఫర్ లేదా సంపదను సంరక్షించే మార్గాన్ని కోరుకునే వారు బంగారంలో పెట్టుబడికి ముందుకు వస్తారు. భవిష్యత్‌లో ఎక్కువరాబడి కావాలనే దృష్టితో బంగారం కొనుగోలు చేస్తే మాత్రం ఇది మంచి ఎంపిక కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఉన్న బంగారం విక్రయించాలనుకునే వారికి ఈ ధరలో విక్రయించడం మేలని సూచిస్తున్నారు.

# ఐపిఒకు 'పరమేసు బయోటెక్'

**ముంబై, నవంబరు 10:** ఐపీవో ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద దరఖాస్తు చేసుకున్న పరమేసు బయోటెక్ కంపెనీ, సెబి నుంచి ఆమోదం కోసం వెయిట్ చేస్తున్న కంపెనీ మొక్కజొన్న ఉత్పత్తుల తయారీలోఉంది. కంపెనీ తాజా ఐపీవోద్వారా దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.600కోట్లను సమీకరించాలనిచూస్తోంది. అయితే ఇందులో రూ.520కోట్లకు తాజా ఈక్విటీ ఇష్యూ ఉండగా, మిగిలిన రూ.80 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద కంపెనీ విక్రయించాలని చూస్తోంది. పాంటోమత్ కేపిటల్ అడ్వైజర్స్ ఏకైక బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్. కంపెనీ తాజాఐపీవో నుంచి సమీకరించిన సమీకరించే డబ్బుతో రూ.330 కోట్లను మధ్యప్రదేశ్‌లో కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ రోజుకు 1200 టన్నుల ఉత్పత్తి సామర్థంతో ఏర్పాటు చేయబడనుంది. అలాగే ఇదే క్రమంలో ఐపీవో ద్వారా వచ్చిన సొమ్ములో రూ.85 కోట్లను కంపెనీ తన రుణాల చెల్లింపులకు వినియోగించనుంది. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించాలని చూస్తోంది. వాస్తవానికి 2011లో స్థాపించబడిన పరమేసు బయోటెక్ దేశంలో మొక్కజొన్న ఆధారిత ప్రత్యేక ఉత్పత్తుల తయారీలో అతిపెద్ద ఆటగాడిగా కొనసాగుతోంది.కంపెనీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో దేశీ మొక్కజొన్న స్టార్చ్, మార్పులు చేసిన మొక్కజొన్న స్టార్చ్, లిక్విడ్ గ్లూకోజ్, మాల్టోడెక్స్‌ట్రిన్ పౌడర్, గ్లూటెన్ ఉన్నాయి.




# ఒరాకిల్‌లో ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, నవంబరు 10:** అమెరికాకు చెందిన ప్రముఖ టెక్ సంస్థ ఒరాకిల్ ప్రపంచ వ్యాప్తంగా కస్టమర్లతో పాటు భారతదేశంలో భారీగా ఉద్యోగులను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ఐటీ నుంచి హెల్త్ కేర్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న టెక్ దిగ్గజం తాజాగా నవంబర్ 1 నుంచి ఉద్యోగుల కోతలకు తెర లేపింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఒరాకిల్ కార్పోరేషన్ దాని ఒరాకిల్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారవిభాగంలో ఉద్యోగుల కోతలు ప్రకటించింది. కొన్ని నివేదికల ప్రకారం ఒరాకిల్ తన వ్యాపారం అంతటా వివిధ విభాగాల్లో భారీగా ఉద్యోగుల కోతలు ఉంటాయని సూచించాయి. అయితే ఈ లేఆఫ్స్ ప్రభావం వందల మందిపై ఉండనున్నట్లు సమాచారం. కొంతమంది అధిక పనితీరు ఉన్నవారితో సహా 15 మంది ఉద్యోగులను లేఆఫ్ చేసినట్లు వెల్లడైంది. తాజా లేఆఫ్స్ వల్ల 15,000 మంది ప్రభావితం అవుతారని తెలుస్తోంది. వందలాది మందికి లేఆఫ్స్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రసిద్ధి చెందిన ఒరాకిల్ గతంలోనూ కొన్ని తొలగింపులను ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్లాక్‌లో చాలా మంది ఉద్యోగులు పోవటం చూస్తుంటే వారాంతం నాటికి మరింత మంది ఉద్యోగుల లేఆఫ్ ఉండొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వేతనం ఎక్కువ స్థాయిలో ఉన్న టెక్కీలను తొలగించి వారి స్థానాల్లో ఫ్రెషర్లను తీసుకునే ఉద్దేశ్యంలో కంపెనీ ఉన్నట్లు ఒకరు వ్యాఖ్యానించారు. ప్రస్తుత లేఆఫ్స్ అమెరికా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభావితం చేసినట్లు వెల్లడైంది. ఒరాకిల్ ఇతర ఉద్యోగ కోతలను ప్రకటించిన నెల తర్వాత ఈ తాజా రౌండ్ తొలగింపులు వచ్చాయి. ఇందులో అమెరికా, యూరప్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లోని ఉద్యోగులు ఉన్నారు. అతిపెద్ద కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఒరాకిల్ ప్రతి నెల ఉద్యోగుల తొలగింపులను చేస్తూనే ఉంటుందని ఒకరు పేర్కొన్నారు. కంపెనీ ఈ ఉద్యోగ స్థానాలను భారత్ వంటి మార్కెట్లలో తక్కువ ఖర్చుకు దొరికే ఉద్యోగులతో భర్తీ చేయవచ్చని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14